# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

*[Part II—Proceedings other than Questions and Answers]*

## OFFICIAL REPORT

---

*Seventeenth Day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Friday, the 15th November, 1957*

The House met at Half Past Eight of the Clock

[MR SPEAKER IN THE CHAIR]

## QUESTIONS AND ANSWERS

(SEE PART I)

## LOSS CAUSED BY FLOODS IN SULURPET

మిష్టర్ స్పీకర్ . సూళ్లూరుపేటలో వరద భీభత్సంవల్ల ఆస్థికి ప్రాణానికి కూడా చాలా నష్టము కలిగినదని, కొంచం హెచ్చుతగ్గుగా భద్రాచలం పడవ ట్రాజడీ అంత ఘోరవిపత్తు సంభవించినదని చెబుతూ శ్రీ ఎలమందా రెడ్డిగారు ఒక ఎడ్జరన్ మెంటు మోషన్ తీసుకొనివచ్చారు సాధారణంగా ఎడ్జరన్ మెంటు మోషన్ అంటే గవర్నమెంటువారు లోపము చేసిఉంటే దానికి సంబంధించిన విషయాలను చర్చించడానికి తేవలసిన మోషన్ అయిఉంటుంది ఇందులో ప్రభుత్వంవారిలోపం ఏంలేదుకనుక దీనికి ఎడ్జరన్ మెంటు మోషన్ తేవలసిన అగత్యం లేదు అయితే యీ పరిస్థితులలో ప్రభుత్వంవారు ఎట్టిచర్యలు తీసుకుంటున్నారు. వరదబాధితుల సహాయార్థం, ఏమిచేస్తున్నారు అనే విషయాలు తెలుసుకోవచ్చు

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డిగారు 74 వ నిబంధనక్రింద ఒక నోటీసు ఇచ్చారు, అది సరిగా ఉన్నది కనుక దానిని ఎడ్మిట్ చేస్తున్నాను

"Under Rule 74, I wish to call the attention of the Minister concerned to a matter of urgent public importance viz, the enormous loss of life and property by the recent floods at Sulurpet"

దీని విషయమై శ్రీ ఎ సి సుబ్బారెడ్డిగారు, ౩, ౪ నిముషములు మాట్లాడితే ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారు

* శ్రీ ఎ సి సుబ్బారెడ్డి (నెల్లూరు) అధ్యక్షా, ఈ మధ్య వచ్చిన వరదలవల్ల సూళూర్‌పేట తాలూకాలో చాలా గ్రామాలు గూడూర్ తాలూకాలో 14 గ్రామాలు చాలా నష్టాలకు గురిఅయినవి గవర్నమెంటు రిపోర్ట్సు ప్రకారము 67 మంది చనిపోయినట్లు, 800 పశువులు కూడా పోయినట్లు, గొర్రెలు మొదలయిన సన్నజీవాలు లెక్కలేనన్ని పోయినట్లు ఒక్కటి కూడా బ్రతికిఉండలేదని అన్నారు యీ ఇన్‌ఫర్‌మేషన్ సుమారు 20 గ్రామాలకు మాత్రమే సంబంధించినది సూళూర్‌పేట తాలూకాలో నష్టపోయిన 44 గ్రామాలలో 25 గ్రామాలకు యీనాటివరకు ఎవరు పోవడానికి వీలులేకుండా ఉన్నది వాటిగురించి ఎట్టి ఇన్‌ఫర్‌మేషన్ లేదు ఈ వరదలవల్ల సూళూర్‌పేటలో 185 చెరువులు, వెంకటగిరి తాలూకాలో 35 చెరువులు, గూడూరు తాలూకాలో 26 చెరువులు, తెగిపోయినవి 40 వేల ఎకరములలో ఉన్న వరిపైరు దెబ్బతిన్నది ఏదో కొంతనీరు ఆ భూములలో నిలువ ఉన్నందువలన ఆ పంట పాడైపోతుంది. తత్ఫలితముగా ఆహార పరిస్థితి క్లిష్టమౌతుంది యీ ప్రాంతములోని లక్ష జనాభాలో 40 వేలమందికి ఒంటిమీద గుడ్డగాని, ఉండడానికి ఇల్లుగాని లేకుండా చెట్లక్రింద నివసిస్తున్నారనేది మంత్రులు శ్రీ గోపాలరెడ్డిగారు, శ్రీ తిమ్మారెడ్డిగారు చూచివచ్చిన విషయము ఈ విధముగా బాధలు పడుతున్న వారి సహాయార్థం గవర్నమెంటు వారు చేయగలిగినదంతా చేస్తున్నారని చెప్పవలసి వున్నది మా జిల్లా కలెక్టరుగారు, అసిస్టెంటు కలెక్టరుగారు, డిప్యూటీ సూపరింటెండెంట్‌గారు వెంటనే ఆ ప్రాంతములకు పోయి ఆ ప్రజలకు సహాయం చేస్తున్నారు. ఆ ప్రజలకు మెడికల్ ఎయిడ్ వెంటనే పంపవలసి ఉన్నది ప్రతి ఒక్కరు జలుబు, జ్వరముతో చెట్లక్రింద చాలా అవస్థలు పడుతున్నారు. వారికి వెంటనే మెడికల్ ఎయిడ్ పంపవలసివున్నది. ఇంతేకాకుండా వరదలవల్ల అనేక భూములలో ఇసుక మేటవేసుకొని ఉన్నది ఇసుక దిబ్బలను స్క్రావర్సు సహాయంతో తీసివేయవలసి ఉన్నది. బుల్‌డోజర్సువల్ల యీ పని సాధ్యపడదు వాటిని ఉపయోగిస్తే ఒకరి పొలములోని కయ్య ఇంకొకరి పొలములోనికి పోవచ్చు. కాబట్టి అక్కడకు స్క్రావర్సును పంపవలెను. ఇక్కడ మా హాస్టల్‌కు పోయే త్రోవలో కొత్త స్క్రావర్సును రోజు చూస్తూ ఉన్నాము. వాటిని

వెంటనే అక్కడకు పంపించి ఇసుకమేటలను తీసివేసిన తరువాత తిరిగి ఇక్కడకు తీసుకొనిరావచ్చును

నాదెళ్ళవారి అగ్రహారం అనే గ్రామంలో ఒక్క ఇల్లుకూడా లేదు ఒక మనిషికూడా లేడు చనిపోయిన మనుష్యులను, పశువులను ఎత్తివేయడానికి గాను మా మునిసిపాలటీనుంచి హెల్తు ఆఫీసర్సును, శానిటరీ ఇన్‌స్పెక్టర్సును 40 మందిని పంపించివచ్చాను పరిస్థితులు యీవిధంగా ఉంటే, కలరావచ్చి బ్రతికివున్నవారు కూడా వ్యాధులకు గురి అవుతారు కృష్ణా, గోదావరీ నదుల వరదలకంటేకూడా యీ వరదలు చాలా పెద్దవని నా అభిప్రాయము అలా చెబితే శ్రీ కళా వెంకటరావుగారు దీనిని అంగీకరించరు అందువల్ల ఆ వరద అంత గొప్పవి ఇవి అనిమాత్రమే మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు రేపు అక్కడకు వెళ్ళుతున్నారని తెలుస్తున్నది వరదలవల్ల నష్టపడిన వారందరికి వెంటనే రిలీఫ్ ఇప్పించవలసినదని మనవిచేస్తున్నాను రూ 10 శిస్తు చెల్లించే వారికి రిలీఫ్ ఇవ్వనక్కరలేదని ఒక నిబంధన ఉన్నది ప్రస్తుతం ఆ నిబంధనను సస్‌పెండ్‌చేసి పేదవారి కందరికి సహాయం చేసే ఏర్పాటు చేయించవలసిందని వారిని కోరుతున్నాను చాలామంది ఇండ్లు పడిపోయినవి స్త్రీలు, బిడ్డలు, గడ్డివాముల్లమీద, చేమలమీద ఉండవలసి వచ్చినది ఒక స్త్రీ ఆమెబిడ్డ ఆ విధంగా కొట్టుకొనిపోయి ఒకచెట్టును పట్టుకొని సురక్షితముగా ఉన్నట్లుకూడావిన్నాము ఇటువంటి దారుణమయినటువంటి పరిస్థితులు అక్కడ ఉన్నాయి. రెవిన్యూ రూల్సు చాలా కట్టుదిట్టంగా ఉంటాయి ప్రస్తుతం వాటిని **abeyance** లో పెట్టి వరదలవల్ల నష్టపోయిన పేదవారందరికీ తగు సహాయం చేయించవలసినదని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను

* *The Chief Minister (Sri N Sanjiva Reddi)* · The Government have been in close contact with the situation created in some of the taluks of Nellore and Chittoor Districts by the recent floods and the progress of relief operations The Collectors of these two Districts have kept the Government informed of the details of destruction wrought by the floods and the relief measures they have already initiated. Due to heavy rains during the first week of this fortnight the Swarnamukhi and Kalingi overran their banks and following breaches in many irrigation sources many a large area was flooded around Gudur and Sulurpet. I would like to add here that heavy rain in the Chittoor District contributed to the heavy floods in Sulurpet and Gudur areas. Due to severe erosion of the railway track between Dorawarichatram and Sulurpet, railway communications were disrupted and the Grand Trunk road was breached and went out of use.

Thousands of travellers between Madras and Nellore were also stranded

So far as information is available the following are the details of damage caused by the floods -

Over 100 villages in Gudur and Sulurpet Taluks in Nellore District were affected 63 persons are reported to have been washed away, but only 9 bodies have so far been recovered 1908 cattle and 2,000 sheep are reported to have been lost, 75 major irrigation sources, 201 minor irrigation sources, 7 tanks and 3 kalvas were breached, 8122 houses were damaged and 400 bags of rice and other grains worth Rs 1,25,000 lost 105 villages are reported to have been affected by deposit of sand Many families have lost their principal earning members Some have lost all their belongings In the Chittoor District, 3 persons are feared to have been lost and two bodies have been recovered 96 tanks have breached and 95 houses are reported to have collapsed or been damaged, grain worth Rs 5,400 was lost The total damage suffered by the State is about Rs 40 lakhs and by the people about an equal amount

As soon as the gravity of the damage was known, the Government sanctioned Rs. 2 lakhs to the Collector, Nellore, for going ahead with relief operations. Also both the Collectors of Chittoor and Nellore were authorised to incur all expenditure which could not wait in anticipation of sanction The amount of Rs 2 lakhs was only a token amount, but a much bigger amount has been spent by Government Both the Collectors have started repairs to the breached sources and more than half the breached tanks have already been ring-bunded Relief camps have been opened in Sulurpet and Kotapolur and are sheltering about 6,000 refugees Cost of feeding arrangements exceeded Rs. 12,000 so far About 5,000 people are being looked after with Government assistance and local philanthrophic support in Gudur Taluk Rice worth Rs 5,000 was distributed among the other needy villagers in Nellore District. The Nellore Collector has sanctioned to the needy, material for construction or repairing of houses and disbursements of cash grants have also been made to a tune of Rs 25,000 so far in Nellore District. Cholera inoculations on a large scale have been undertaken Wells have been chlorinated and bodies of dead animals collected and buried. Co-operative societies have imported rice into the area to check any advantage being taken of scarcity conditions by anti-social elements

On receipt of the news of this disaster, the Ministers for Agriculture and Finance visited the area personally to assess the damage

and extent of relief operations necessary The Government have had an account of the measures taken already and yet to be taken from these two Ministers Yesterday the Cabinet considered these measures and orders have already been issued last night I myself am going to Nellore tomorrow to satisfy myself that relief operations are adequate

The Governor has sent a sum of Rs 5,000 from the Godavari Flood Relief Fund to the Nellore Collector for affording relief to the flood victims Appeals were issued by the Nellore Collector to organisations like the Ramakrishna Mission, the Red Cross Society, etc to provide succour to the flood victims A request has also been made by the State Government for relief from the Prime Minister's funds I might at this juncture say that all our local Officers rose to the occasion and have behaved as public servants should behave at such a moment of trial I shall not mention names since they have only done their duty But we shall be failing in our duty if we do not recognise the promptness with which they acted Many of the senior Officers waded through floods, went by cycle and walked long distances to render relief to the victims of the calamity We should be really proud of having such Officers working in the area

The Government have taken or will immediately take the following measures to ameliorate distress —

1 Relief in the shape of food, cloth and shelter will be given to the destitute till conditions return to normal Special staff of a Tahsildar and four Revenue Inspectors has been sanctioned for the purpose We have appointed this Special Staff so that relief may reach the victims immediately

2 The Public Health Department will continue the measures to protect public health I propose taking Senior Officers also with me tomorrow and orders have already been issued to divert additional staff for this purpose also

3 Repairs to roads and minor irrigation tanks will be speedily undertaken Two Asst Engineers and the necessary overseers are being deputed for the purpose This was another point which we considered yesterday and it was decided that additional staff was necessary Therefore, not only are we extending the life of the division there, but we are posting extra staff also.

4 Seed will be given free to poor cultivators needing it.

5. Taccavi loans will be granted to all in need of money to buy bulls or to reclaim land. The possibility of making bulldozers

available at concessional rates to clear deposits of sand is being considered

6 Collection of land revenue will be suspended in the affected areas and remitted in suitable cases

7 A monetary grant of Rs 100 will be made to destitute families which have lost their bread-winners.

8 Free gifts of clothes have been requested from the Mill Owners' Associations and one such gift from the Azamjahi Mills will be delivered to me today and I shall take it with me

9. Efforts are being made to secure housing materials from adjoining forest areas by lorries

All of us in this State have very great sympathy for the bereaved and the distressed. I would assure them simply but sincerly that the Government will afford as much relief as possible to mitigate their plight and to enable them to rehabilitate themselves Sir, the Government will leave no stone unturned and every one of us is taking personal interest and suggestions from any quarters in the matter will be accepted No amount of expenditure will come in the way

అధ్యక్షా, అక్కడ చాలా ప్రమాదమైన పరిస్థితులు ఏర్పడినవని శ్రీ సుబ్బారెడ్డిగారు చెప్పినారు దానితో నేను ఏకీభవిస్తున్నాను 100 గ్రామాలకు బాగా నష్టము కలిగినది కాళహస్తి తాలూకాలో తెగిన చెరువులనీరు, కళింగ, స్వర్ణముఖి నదులద్వారా ప్రవహించి, అక్కడ రోడ్డు బ్రిడ్జిపైన 10, 15 అడుగుల వరకు ప్రవాహం వచ్చిందని శ్రీ గోపాలరెడ్డిగారు చెప్పినారు చాలా ఆశ్చర్యముగా ఉన్నది. ముఖ్యంగా అక్కడ హరిజనవాడలు, యానాదుల వీధులు సర్వస్వము గుడిసెలతో సహా కొట్టుకుపోయినవి కొంతమంది పిల్లలనుకూడా పోగొట్టుకొన్నారు చాలా దుర్భరమైన పరిస్థితులు ఏర్పడినవి. వెంటనే శ్రీ గోపాలరెడ్డిగారు, తిమ్మారెడ్డిగారు అక్కడకు వెళ్ళి అన్నీ పరిశీలనచేసి, తగు ఏర్పాట్లు చేయుటకు అధికారులకు ఉత్తరువులు యిచ్చి వచ్చినారు అంతకుముందు కూడ, ప్రభుత్వ ఉత్తర్వులకు నిరీక్షించకుండా, ఎన్ని లక్షలయినా సరే, అక్కడ వారికి కావలసిన సహాయం చేయుటకు చర్యలు తీసుకొనమని సర్వాధికారాలు యిస్తూ, కలెక్టర్సుకు ఉత్తర్వులు పంపినాము చెరువుల repairs కుఎస్టిమేట్సుకొరకు ఆలస్యం కాకుండా, అక్కడ పైరులను రక్షించుకోవాలి కాబట్టి వెంటనే ఖర్చుపెట్టి రింగ్‌బండ్స్ వేయటం, గండ్లను పూడ్చడం యిలాంటి చర్యలు తీసుకొనవలసినదని ఉత్తర్వులు

పంపినాము దాదాపు 100 గ్రామాలు దెబ్బతిన్నవని తెలిసింది 63 గ్గురు చనిపోయారని, 9 శవాలు దొరికాయని తెలిసింది, మిగిలిన శవాలు ప్రవాహంలో కొట్టుకుపోయి సముద్రం చేరినవో, మరిఎక్కడ ఉన్నవో యింతవరకు తెలియలేదు 2 వేల వరకు పశువులు, గొఱ్ఱెలు మొదలైనవి పోయినవని, 8 వేల ఇండ్లు కొట్టుకుపోయినవని దాదాపు 400 బియ్యపు బస్తాలు కొట్టుకు పోయినవని రిపోర్ట్సు వచ్చినవి ఇలాంటి కష్టపరిస్థితులలో మన ఉద్యోగస్థులు చేసిన సేవ చాలా ప్రశంసనీయమైనదని అక్కడ చూచివచ్చిన గోపాలరెడ్డిగారు, యితరులు చెప్పగా విన్నాను కలెక్టర్సు మొదలైన పెద్ద ఆఫీసర్లుకూడ, జీప్సు వెళ్ళుటకుకూడ వీలులేనిచోట్ల సైకిల్సుమీద వెళ్ళి, బురదలో నడుచుకుంటూ, నీటిలో ఈదుకుంటూ, వాగులు దాటి ప్రమాదం జరిగిన ప్రదేశములకు ఎంతో శ్రమపడిపోయి సహాయచర్యలు తీసుకొన్నారు కలెక్టరు, సబ్-కలెక్టరు, D S P, Dy S P మొదలైన వారంతా ఆ రకంగా పోయి తమసానుభూతి తెలుపుటయే కాకుండా వెంటనే relief అందజేయ టానికిగాను చేసిన కృషిని నేను ప్రశంసిస్తున్నాను మీరందరు కూడా అందుకు సంతోషిస్తారని నా విశ్వాసం

సూళ్ళూర్ పేట, కొట్నూర్, కోట పోలూరులాంటి పట్టణాలలో చిన్న చిన్న స్కూల్సులో వేలమంది రెఫ్యూజీలను పెట్టి, వారికి తగిన వసతి ఏర్పాటు చేసినారు. కలరా మొదలగు వ్యాధులు రాకుండా ఉండటానికి డాక్టర్లను పంపించి తగు జాగ్రత్తలు తీసుకొంటున్నాము ఎడిషనల్ ఇంజనీర్స్‌ను పంపించి చెరువులు వగైరాలకు మరమ్మతు చేయించటానికి చర్యలు తీసుకొంటున్నాము గోపాలరెడ్డిగారు, తిమ్మారెడ్డిగారు చెప్పిన తర్వాత, ఎడిషనల్ స్టాఫ్‌నుకూడ అక్కడకు పంపుతున్నాము తిండికి గుడ్డకు ఇచ్చే రిలీఫ్ పేదవారికి వెంటనే చేరాలనే ఉద్దేశంతో రెవిన్యూ ఇన్స్‌పెక్టర్స్‌ను, తహశీల్‌దార్లను అక్కడ ఎడిషనల్‌గా పోస్టు చేస్తున్నాము అక్కడి వారి కష్టాలను తప్పించటానికి వీలైన చర్యలన్నీ తీసుకొంటున్నామని మనవి చేస్తున్నాను అప్పులు తోసి వేయటం, రెవిన్యూకలెక్షన్స్ మానివేయటం, - ఇవన్నీ స్వల్పమైన విషయాలు, ఇలాంటి ప్రమాదమైన పరిస్థితులు జరిగినపుడు, ఆ చర్యలు తీసుకోవటం అంత బ్రహ్మాండమైన విషయాలు కావు ఆ చర్యలు అప్పుడే పుచ్చుకోబడినాయి. "10 రు శిస్తు ఇచ్చే రైతుకు యీ కష్ట సమయంలో రిలీఫ్ ఇవ్వటానికి ఒక చట్టం వ్యతిరేకంగా ఉంది 10 రు శిస్తు కట్టేవారికి ఏమీ రిలీఫ్ ఇవ్వటానికి వీలులేదు" అని సుబ్బారెడ్డిగారు చెప్పారు. అలాంటి పరిస్థితుల్లోకూడ ఆలోచించమని కలెక్టర్‌కే డిస్క్రిషన్ ఇచ్చాము 10 రు. శిస్తు ఇచ్చేరైతుకు తన బీడుపడిన భూమి మిగిలిఉంటుంది. ఇంటిలో ఉన్న ఆస్తిపాస్తులు పోయి ఉంటాయి. తినటానికి తిండిలేని పరిస్థితిలో వుంటారు. కనుక, ఇలాంటి ప్రత్యేక

పరిస్థితులలో కూడ, అలాంటి కేసెస్‌లో కూడ డిస్క్రిపన్ వాడి, తప్పకుండా సహాయం చేయమని నిన్న సాయంత్రమే మెసేజ్ పంపాము. చట్టం అడ్డం రాకుండా, వారికి రిలీఫ్ ఇవ్వటం అత్యావసరము కాబట్టి. ఆ అధికారాలు కలెక్టర్‌కు ఇవ్వబడినాయి నేను రేపు అక్కడకు వెడుతున్నాను 24 వ తేదీ వెంకటరావుగారు వెడుతున్నారు మీలో ఒకరు అక్కడ ఉండి, ఇలాంటి చట్టాలు వగైరా టెక్నికల్‌గా ఏవైనా అడ్డాలు ఉంటే, అందుకు మేము వెంటనే చర్య పుచ్చుకొని, అన్ని విధాలా సహాయం చేయటానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ ప్రభుత్వం తరపున వారికి సానుభూతి అందజేస్తూ హామీకూడ ఇస్తున్నాను

శ్రీమతి వై. సీతాకుమారి (భాన్సువాడ) అధ్యక్షా, అక్కడ రిలీఫ్ కమిటీస్ పెడితే బాగుంటుందని తెలియజేస్తున్నాను

శ్రీ యన్. వంజీవరెడ్డి అక్కడ రామకృష్ణామిషన్‌వారు రిలీఫ్ కమిటీ పెట్టారు కాంగ్రెసు కమిటీవారు అక్కడ రిలీఫ్ కమిటీ పెట్టారు అసలు జిల్లా కాంగ్రెసు ఆఫీసే ఫ్లడ్ ఏరియాకు మార్చారు ఆ విషయాలు నేను చెప్ప వలసిన అవసరం లేదని చెప్పలేదు నాన్‌అఫీషియల్ బాడీస్ కూడ అక్కడ బాగా పనిచేస్తున్నవి వారుకూడ యీ కార్యక్రమంలో పాల్గొంటున్నారు

శ్రీ బి శంకరయ్య అక్కడ తీవ్రమైన నష్టము జరిగింది ఈ విషయం గురించి తర్వాతనైనా రెండు గంటలు చర్చకు అవకాశం ఇవ్వాలని కోరు తున్నాను

రెవిన్యూ మంత్రి (శ్రీ కె. వెంకటరావు) నేను వెళ్ళివచ్చాక చూద్దాం, ప్రభుత్వము చేయలేక పోయినపుడు చర్చచేయాలిగాని, ప్రభుత్వము చేస్తున్న ప్పుడు చర్చ అనవసరము.

శ్రీ బి. శంకరయ్య : ఏ విధంగా చేయాలన్న విషయాలు చర్చించవలసి ఉన్నది.

శ్రీ కె. వెంకటరావు. ఏ విధంగా చేయాలో ప్రభుత్వానికి తెలుసు. ధర్మనిర్వహణ బాగాచేస్తుంది. సభ్యులు ఏవైనా సూచనలు చెప్పదలచుకొంటే, నేరుగా మంత్రులతో చెప్పవచ్చును, శాసనసభా రంగంలో ఉపన్యాసముల ద్వారానే చెప్పనక్కరలేదు.

శ్రీ జి యల్లమందారెడ్డి (కనిగిరి) ధర్మనిర్వహణ ప్రభుత్వం బాగానే చేస్తుంది అనుకోండి ఇతరులకుకూడ సూచనలు ఇచ్చే అవకాశం ఇస్తే బాగుంటుంది

శ్రీ యన్ సంజీవరెడ్డి సభ్యులెవరైనా సలహాలివ్వదలచుకొంటే, వారి సలహాలు తీసుకోటానికి నేను సిద్ధంగా ఉన్నాను వారు నా గదిలోకి వచ్చి సలహాలు ఇవ్వవచ్చు నా గదిలోకి ఎవరువచ్చి సలహాలిచ్చినా తీసుకోటానికి సిద్ధంగా ఉన్నాను

మిస్టర్ స్పీకర్ ముఖ్యమంత్రిగారు విశదంగా చెప్పారు ఎవరైనా సభ్యులు ఇంకా ఏమైనా సంగతులు చెప్పదలచుకొంటే, ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్ళి చెప్పవచ్చును

I do not want to allow any discussion under Rule 70 of the Assembly Rules.

రూలు 74 క్రింద శ్రీ పి నరసింగరావుగారు ఇచ్చిన ఒక మోషను ఉన్నది రూ 74 లు క్రింద రోజుకు ఒక్క మోషన్‌కంటె ఎక్కువతీసుకోటానికి వీల్లేదు ఇది emergent గనుక వచ్చిందని చెప్పి దీనిని రేపటికి వాయిదా వేస్తున్నాను రెవిన్యూ మంత్రిగారు రేపు దానికి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను

## REPORT OF THE SELECT COMMITTEE ON THE ANDHRA PRADESH LAND REVENUE (SURCHARGE) BILL, 1957

*Sri K Venkata Rao* I beg to present the Report of the Select Committee on the Andhra Pradesh Land Revenue (Surcharge) Bill 1957.

*Mr. Speaker* The Report is presented to the House.

## THE ANDHRA LAND REVENUE (ADDITIONAL WET ASSESSMENT) (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1957

**Sri K Venkata Rao* Sir, I beg to move that the Andhra Land Revenue (Additional WetAssesement) (Andhra Pradesh Amendment) Bill, 1957 as reported by the Select Committee be taken into consideration at once

నేను దీనిని గురించి ఎక్కువ ఉపన్యాసం చేయదలచుకో లేదు ఎందుకంటె, దీనిలో ఎక్కువ మార్పులు జరగలేదు క్లాజు 3 (2) క్రింద ఒకటే మార్పు జరిగింది అదివరకు

"Notwithstanding anything contained in sub-section (1) in the case of a rain-fed tank which ordinarily receives supply of water for a period of not less than eight months in a year, if the supply of water in any particular year is not sufficient to sustain a paddy crop on the lands included in the ayacut of that tank, no additional assessment shall be levied for that year"

అని పెట్టటానికి నిర్ణయం జరిగింది ఇంకా, ఎక్స్ప్లనేషన్‌లో కూడా

The expression "Government source of irrigation" does not include (i) a well, (ii) a spring channel, or (iii) a rain-fed tank which ordinarily receives supply of Water for a period of less than eight months in a year.

అని పెట్టారు అదివరకు బిల్లులో ఉన్నటువంటి కొన్ని వ్యాఖ్యానాలు చేయటానికి వీలైన అనుమానాలను తొలగించటానికి యీ విధంగా చేయటం జరిగింది

రెండవ విషయం 8 నెలలు అయినా, చెరువులో నీరు లేకపోతే ఆ చెరువుక్రింద పండే పంటమీద యీ వెట్ ఎసెస్‌మెంట్ వేయటం న్యాయము కాదని అనుకొన్నాము. అందుచేత స్ప్రింగ్ ఛానల్స్, టేంక్స్, వెల్స్, (దీని క్రింద రానటువంటి వాటిమీదే పన్ను పడుతుందిగాని) వీటన్నింటిపైనా ఏవిధమైనపన్ను పడదు. ఇది క్లారిఫై చేయటంకోసం, యీక్లాజులో మార్పు చేయటం జరిగింది. ఇదివరకే యీ బిల్లుపైన నాలుగుగంటలు చర్చ జరిగింది కనుక, నేను దీనిని గురించి పునాదులలోకి వెళ్ళి మాట్లాడదలచుకోలేదు.

***Mr. Speaker*: Motion moved.**

శ్రీ కె యల్ నరసింహారావు (ఎల్లందు - జనరల్) Point of information, Sir సెలక్టు కమిటీకి పంపేముందు యీ బిల్లు నెంబరు 22 గా ఉన్నది సెలక్టు కమిటీనుంచి వచ్చిన తరువాత, 14 గా మారింది. కారణం ఏమిటో చెబుతారా ?

మిస్టర్ స్పీకర్ అది ఆఫీసుకు సంబంధించింది మొదట, వారు గెజిట్ లో పబ్లిష్ చేసేటప్పుడు గవర్నమెంటు ఒక నెంబరు వేస్తారు పబ్లిష్ చేసిన సీరియల్ నెంబరు వేస్తారు మనదగ్గరకు వచ్చాక మన నెంబరు వేసుకొన్నాము

శ్రీ కె వెంకటరావు గెజిట్ లో పబ్లిష్ చేసిన సీరియల్ నెంబరు వారు వేస్తారు ఇక్కడ ఇంట్రడక్షన్ లో వచ్చిన ప్రకారంగా లెజిస్లేటివ్ అసెంబ్లీవారు ఇక్కడి సీరియల్ నెంబరు వేస్తారు శాసనసభకు సంబంధించినంతవరకు ఇక్కడి నెంబరే బేసిస్ క్రింద తీసుకోవాలి

మిస్టర్ స్పీకర్ మన basis మనది వారు ఆ బిల్సును పబ్లిషు చేస్తారు వాటికి 1, 2, 3, 4, 10, 11 అని యీ విధముగ నెంబర్లు యిస్తూపోతారు అవి రాగానే వాటిలో 11 వ నెంబరుకు ముందు మనము నెంబరు యిచ్చు కుంటాము అనుకోండి అందువలన మనము వేసుకున్న నెంబరునుబట్టి మనము నెంబరు వేశాము కనుక మన నెంబరే కరెక్టు

శ్రీ కె. యల్ నరసింహారావు అసలు బిల్లును introduce చేయటానికి ముందుగా Speaker కు notice యివ్వడమనేది అవసరము ఉంటుందా ? లేదా? అలాగయితే ఇంతకుముందు గజెట్ లో publish చేసిన బిల్సు అన్నీ Speaker గారికి నోటీసు యివ్వకుండానే గజెట్లో పబ్లిషుచేసినట్లు ఎందుకు అనుకోకూడదు? దానికి అర్థమేమిటి ?

మిస్టర్ స్పీకర్ . ఇది అందరికీ తెలిసిన రూలే. Speaker యొక్క పర్మిషనుతోనే బిల్లులు అన్నీ గజెట్ లో పబ్లిషు చేస్తారు అవి publish చేయ డముతోటే మరల "Leave to introduce" అనే motion అక్కరలేదు ఏ బిల్సు అయినా ఎప్పుడయితే గజెట్ లో publish అయినవో, మనరూల్సు ప్రకా రము they are good as introduced అందువల్ల అవి రాగానే, introduce చేశామని, తరువాత consideration కు పెట్టారు Speaker కు noticeఇచ్చారు. Speaker అనుమతి మీదనే అది గజెట్ లో publish అవుతుంది

శ్రీ గోపిడి గంగారెడ్డి (ముధోల్) అధ్యక్షా, ఈ సెలెక్టు కమిటీ రిపోర్టు తెలుగులో యివ్వకపోవటానికి కారణమేమిటి ? ఇంగ్లీషులో ఇచ్చారుఎందుకు? తెలుగులో యివ్వటానికి అనువాదకులు లేకనా ? లేకపోతే మా కంఠమునకు బురఖా కప్పటానికా ఇది ? ఇంతకు పూర్వము హైదరాబాదు ప్రభుత్వము ఉన్నప్పుడుకూడ అప్పటి Assembly మేము తెలుగులో యివ్వమని అడిగితే ఇదిగో అదిగో అని జరుపుతూ వచ్చారు కాని చివరికి యివ్వనే లేదు అట్లాగే యిప్పుడు మనకు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాతనయినా తెలుగులో తర్జుమా చేయించి యిస్తారని ఆశించాము. కాని ఇంకను యివి ఇంగ్లీషులోనే యివ్వడమువలన మా ఆశలు అన్నీ భంగము అయినట్లు కన్పిస్తున్నది కాబట్టి యిక మీదట ఎసెంబ్లీలో జరిగేవి అన్నిగూడ తెలుగులో యిచ్చేటంతవరకు, వీనిమీద చర్చ జరిపించవద్దని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ సభ్యులు కోరినట్లు చర్చ జరిపించకుండా ఆపటానికి వీలులేదు అయినను వీటిని తెలుగులోనే యివ్వాలని నేను గూడ ప్రభుత్వాన్ని గట్టిగా press చేస్తున్నానుగనుక యీ విషయము సభవారి కందరికీ చెబుతున్నాను

శ్రీ జి. సూర్యనారాయణ(గజపతినగరం-రిజర్వుడు) అధ్యక్షా, నీటితీరువ రూపములో ప్రభుత్వము పన్ను విధించటానికి ఇప్పుడు చర్చ జరుగుతున్నది అయితే రైతులకు ప్రభుత్వము ఏ నీటి సౌకర్యాలు కలుగ జేస్తున్నదని, నీటితీరువ పన్ను విధించి, దానిద్వారా ప్రభుత్వానికి ఆదాయము వస్తుందని ఆలోచన చేస్తున్నది ? నీటి సౌకర్యాలు లేకుండా రాష్ట్రములో చాలా జిల్లాలు ఉన్నవని ప్రభుత్వానికి తెలుసుననుకుంటాను. అందులో ముఖ్యంగా మా శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలు నీటి సౌకర్యాలు లేక చాలా వెనుకబడి ఉన్నవి ఈ విషయమును గురించి మా జిల్లాలనుంచి వచ్చిన సభ్యులుకూడ చెప్పారు ఈనాటి పరిస్థితులనుబట్టి, ఆ రెండు జిల్లాలలోను నీటి సౌకర్యాలు లేనందువల్ల పంటలు పోయినవి. అక్కడ కఱువు తాండవమాడుతున్నది. ఈ సంవత్సరము వర్షములు చాలా తక్కువ. అందువల్ల పంటలు దెబ్బతిన్నవి రైతులు నష్టపడిపోయినారు. దెబ్బతిన్నది ఒక్క వరిపంటేకాదు అది ప్రథమపంట అయినను, యితర పంటలుకూడ పండలేదు. నీరు లేకపోవడమువల్ల పంటలు ఎండిపోయినవి మా రెండు జిల్లాలలోను ఊదా, గంటి వగైరా పంటలు మొదటి పంటలుగా ఉన్నవి. ఈ సంవత్సరము బొత్తుగా వర్షాలు లేవు. దానికితోడు నీటి

సౌకర్యాలు లేవు ఉభాలు అయిన తరువాత మామూలుగా పొట్ట పోసుకునే సమయము వచ్చినప్పుడు, వర్షాలు పడలేదు పైర్లు ఎండిపోయినవి పంటలు పండలేదు రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారు ఇలాంటి పరిస్థితు లున్నప్పుడు ప్రభుత్వము నీటి వసరులు కల్పించకపోగా నీటి తీరువ అని పన్ను వేయటము విచారకరమైన విషయము ఈ విషయము ప్రభుత్వము పూర్తిగా గుర్తించాలి ఇలాంటి ప్రదేశములలో పన్ను ఏవిధముగ వేయాలి, ఎంతవరకు వేయాలి అని ప్రభుత్వము గమనించినట్లు లేదు మామూలుగ వర్షములు కురిసి, అన్ని నీటి వసతులు చేసిన జిల్లాలతోబాటు యీ జిల్లాలనుకూడ పోల్చడానికి వీలులేదు. పంటలు బాగా పండేచోట నీటి తీరువ వేయడమంటే అర్థము ఉన్నది అలా చేయకుండా యీ బిల్లును చూస్తే, నీటి తీరువ అన్ని జిల్లాలలోను, అన్నిచోట్లలోను ఒకేవిధముగ విధించేటట్లుగా ఉన్నది ఎక్కడెక్కడ ఎంతెంత పంటలు పండినవి అనేది తెలియటానికి ప్రభుత్వము ఒక సర్క్యులర్ అయినా జారీ చేయలేదు డెల్టాప్రాంతాలతోబాటు మాకుగూడ నీటి వసరులు కల్పించి, పంటలు పండటానికి వసతులు కల్పిస్తే, యీ నీటితీరువ పన్ను ఎంత వేసినను మా కేమి అభ్యంతరము ఉండదు

విశాఖపట్టణం జిల్లాలో ఎస్టేటు గ్రామాలుగా వున్నచోట్లలో అనేక చెరువులు ఉన్నవి ఇవి అన్నీ యిప్పుడు ప్రభుత్వము స్వాధీనము అయినవి ఆ చెరువులు ఎన్నడో జమీందార్ల హయాములో ఎప్పుడో ఒకసారి బాగుచేస్తూ ఉండేవారు జమీందారీలు రద్దు అయిపోతాయని ఆనాటి జమీందార్లు minor irrigation schemes ను తలపెట్టినవి గూడ వెనకకు నెట్టివేశారు. పోనీ జమీందారీలు abolish అయిపోయి, ప్రభుత్వాధీనములోనికి వచ్చినవిగదా, యికనైనా యీ చెరువులు, Minor Irrigation Schemes ప్రభుత్వం అయినా take up చేస్తారు అని ఆశపడితే, యింతవరకు ఏదీ జరగలేదు. ప్రభుత్వానికి డబ్బులేదని అంటే, పంటలు పండినవారిమీద పన్ను వేయడము న్యాయముగాని, పంటలు లేనివారిమీద వేయడము ఏమిన్యాయమని అడుగుతున్నాను అయితే ప్రభుత్వానికి డబ్బులేనప్పుడల్లా, బడ్జెటులోటు పడినప్పుడల్లా, డబ్బు కావాలంటే, ముందు ఎదురుగ రైతులు కనబడుతున్నారు గనుక, రైతుల మీదనే పన్నులపైన పన్ను వేయడము జరుగుతున్నది రైతు అంటే ప్రభుత్వ దృష్టిలో ఎన్నిఎకరములు, ఎంతపంట వచ్చేవాడిని రైతు అంటారో చెప్పండి? సామాన్యముగ అయిదు ఎకరాలు, పది ఎకరాలు గలవాడు, అందులో వచ్చే పంట తనకుటుంబ పోషణకు చాలీచాలకుండా వచ్చేవాడు రైతుక్రిందకు

రాదని గుర్తించాలి అలాంటి పేదరైతుమీద పన్నులభారము మోపితే ఏవిధంగా భరించగలడు ? తన కుటుంబపోషణకు సరిపోయి, ఇంకను ఏమైనా ఆదాయము మిగిలి ఉంటే, దీనిమీద పన్ను వేయవచ్చు దానికి ఎవరు కాదనరు అందరు హర్షిస్తారు

సాధారణముగ ఏ రైతుకైనా నూరు ఎకరాలు, రెండువందల ఎకరాలు యీ మాదిరి ఎక్కువగా భూమి కలవారికి ఒక చెరువు ఉంటుంది ఉంటే, ఆ చెరువుకు నీరురావాలంటే, ఏర్లమైనా ఉండాలి, లేకపోతే ప్రభుత్వం కాలవ లైనా త్రవ్వించి ఆధారము కల్పించాలి ఇవి రెండుకూడ లేకపోతే పంటలను ఏవిధముగ పండించగలరు ? పంటలు పండితేగదా, ప్రభుత్వానికి రైతు పన్ను కట్టగలడు ? ఇప్పుడు బిల్లు జలాధారాలు ఉన్నానరే, లేకపోయినానరే, అన్నిచోట్లకు వర్తించేటట్లుగా వున్నది ఇది న్యాయముకాదు జలాధారాలు లేనిచోట్లను యిందులోనుంచి మినహాయింపు చేయవలసి ఉంటుంది ఆవిధముగ యీ బిల్లును తయారుచేయనందున దీనిని మేము వ్యతిరేకిస్తున్నాము

వాణిజ్య పంటలమీద పన్ను వేయటానికి ప్రభుత్వము ముందుగానే ఆలోచిస్తున్నది పంపుపెట్టుకుని పంటలు పండించుకుంటూంటే దానిపైన పన్ను వేస్తామని అంటున్నారు ఏదోవిధముగ కష్టపడి పంటలు, బ్రతకటానికి చాలినంత అయినా, పండించు కుంటూంటే, దానిమీద పన్ను వేస్తా మంటారు దీనినిబట్టి చూస్తే పంటపంటకు ప్రభుత్వమునకు డబ్బులేదని పన్నులపైన పన్ను వేసి, రైతుల నుంచి డబ్బుగుంజటానికి ఆలోచిస్తూంటే, ఇదిదేశాభ్యుదయానికి తోడ్పడదని అనుకుంటాను ఒకవైపున సోషలిస్టు సమాజస్థాపన అని చెబుతూ, దానివల్ల అందరికీ సమానస్థాయి దొరుకుతుందని చెబుతూ, కొద్దోగొప్పో ఉన్న పేదరైతుల వద్ద నుంచి ఉన్నది కాస్తా పన్నులద్వారా కాజేయటానికి ప్రభుత్వము తయారైతే, దీనివల్ల ఆర్థిక సమానత్వము ఎట్లాచేకూర్చగలరు పేదవాళ్ళ దగ్గరనుంచి డబ్బు తీసుకోకుండాఉంటే, ఉన్నవాళ్ళదగ్గరనుంచి వసూలుచేస్తే, సమానత్వము ఏర్పడ టానికి అవకాశము లుండగలవు. కాని ప్రస్తుతము ప్రభుత్వము అవలంబిస్తున్న విధానమువల్ల సోషలిస్టుసమాజము ఏర్పడదు దానికి విధానంకాదు ఇది ఇంత వరకు విధిస్తున్నపన్నుకే రైతులకు భారమైపోయి ప్రభుత్వానికి కట్టలేకుండా బాధపడుతున్నారు ఇప్పుడు మరల పన్ను ఇంకొకరూపంలో విధిస్తామనడంలో అర్థములేదు. ప్రభుత్వము రైతులకు నీటివసరులు సౌకర్యాలు గలుగజేస్తేనే, పన్ను వేయవచ్చు కాని అవిలేనిచోట్లలో పన్ను వేయడము న్యాయముకాదు

ఏ చెరువులోనో చారెడునీళ్ళు ఉంటే, దానితో కొంచెముగా ఉదరపోషణకు చాలినంత పంట పండించుకుంటూంటే, దానిమీద పన్ను వేస్తామని అంటే న్యాయములేదు ఈ విధముగ పన్నుపైన పన్ను వేస్తూంటే రైతులు దిన దినానికి యిబ్బందుల పాలౌతున్నారు విశాఖపట్టణము జిల్లాలో పెద్దపంట దెబ్బతిన్నది నెల్లూరుజిల్లాలో యిటీవల జరిగిన వరదనష్టమువల్ల అక్కడ ప్రజలు ఏ విధంగా బాధపడుతున్నారో, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలవాళ్ళు అంతకంటే ఎక్కువగా బాధపడుతున్నారు అనేకమంది మా రెండు జిల్లాల వాళ్ళు వాళ్ళయొక్క కష్టాలనుగురించి ప్రభుత్వానికి తెలియజేయమని మాకు విజ్ఞప్తులు పంపుతున్నారు కనీసము పంటలు దెబ్బతిన్నకారణముచేత నష్ట పడిన రైతులకైనా ప్రభుత్వము కొంత సహాయముచేస్తే, వాళ్ళయొక్క పరిస్థితి చక్కబడడానికి వీలుంటుంది ఈ విధముగ ప్రభుత్వము సహాయము చేసేటట్లయితే, దేశాన్ని ముందుకు తీసుకుని పోవటానికి, అందరిని ఒక త్రాడు పైన నిలబెట్టటానికి వీలుగా ప్రభుత్వము పూనుకోవాలి మంత్రులు పర్యటనకు పోయినప్పుడు ప్రజలకు సౌకర్యం కలుగజేస్తున్నాము, అది చేస్తున్నాము, ఇది చేస్తున్నాము, అది చేయబోతాము, యిది చేయబోతాము అని సానుభూతి కబుర్లు చెప్పివచ్చేకంటే, అది క్రియరూపములో చూపిస్తే, నిజముగ ప్రభుత్వము పేదప్రజలకు మేలు చేస్తున్నది అని చెప్పుకోవచ్చు ప్రభుత్వము మేలుచేసే బదులు పన్నులు వేయడమే కన్పిస్తున్నది. డెల్టా ప్రాంతాలుగా ఉన్న కృష్ణా గోదావరి జిల్లాలలో వేసేపన్ను మా జిల్లాలలోకూడ వ్యత్యాసము లేకుండా వేస్తున్నారు పంటలలో వ్యత్యాసము ఉన్నప్పుడు, పన్నులలోగూడ ఆ వ్యత్యాసమును చూపించాల్సి ఉంటుంది జిల్లానుబట్టి, భూమియొక్క సారమును బట్టి, పన్నులు విధించాలిగాని, ఏ ప్రాంతమైనను ఒకేరేటు పన్ను విధించడము న్యాయముకాదు పన్నులు వేయాలని భావించినప్పుడు, నీటివసర్లు కల్పించాలి. రైతులమీద పన్నులు కట్టేబాధ్యత పెట్టినప్పుడు, ప్రభుత్వమునకు నీటి సౌకర్యాలు కలుగజేసే బాధ్యతగూడ ఉంటుందని గుర్తించాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను ప్రజలు ప్రభుత్వముయొక్క పన్నుల విధానానికి పూర్తిగ వ్యతిరేకమని గుర్తించాలి పేదరైతాంగము యొక్క ఆర్థిక పరిస్థితులను కూడ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వము పన్నులు విధించాలే గాని, ప్రభుత్వానికి డబ్బు లేనప్పుడల్లా పన్ను, పన్ను అని రైతులమీదనే దృష్టి పడేటట్లైతే, పేదరైతులయొక్క ఆర్థికస్థితి మరింత క్లిష్టపరిస్థితిలోనికి ప్రభుత్వమే తెచ్చినవారవుతారు. కాబట్టి యీ పన్నుల విధానములో మార్పు చేయకపోతే పేదరైతాంగము చాలా యిబ్బందులకు గురిఅవుతారని అంటున్నాను. కొన్ని

కొన్ని కుటుంబాలవారు తిండికి గింజలులేక వాళ్ళ భార్యల మెడలలోనున్న మంగళసూత్రములను కూడ అమ్ముకుని తిండిగింజలు కొనుక్కొని జీవించే పరిస్థితులు అప్పుడప్పుడు ఉంటున్నవి కాబట్టి ప్రభుత్వము వెంటనే రైతులకు నీటిసౌకర్యాలు కలుగజేయటానికి Minor Irrigation Schemes ను మా రెండు జిల్లాలలో ముందుగ take up చేసి, నీటివసర్లు కల్పించినతరువాత, ఈ పన్నులు వేస్తే మంచిదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఆ విధముగ చేయకుండా యిప్పుడు యీ బిల్లు అన్నిప్రాంతాలకు వర్తిస్తుంది గనుక, ముఖ్యంగా మా విశాఖ, శ్రీకాకుళంజిల్లాలలో పేదరైతులను మరింత క్లిష్టపరిస్థితులలోనికి తెస్తుంది గనుక, ఈ బిల్లును ప్రస్తుతానికి ఆపనన్నా ఆపాలి, లేకపోతే, ఈ పన్ను వేసేది కొంత జాగ్రత్తగా పండేపంటలనుబట్టి, నీటివసతులను బట్టి భూసారమును బట్టి ఆలోచించి వేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను నేను యీ నీటితీరువ పన్నును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను ఎక్కడయితే ప్రభుత్వంవారు డబ్బు ఖర్చుపెట్టి నీటిసరఫరా చేస్తున్నారో అక్కడే పన్నులు వేయాలిగాని, వర్షాధారం వల్ల పండే మెట్టప్రాంతాలకు యీ నీటితీరువ వర్తించకూడదనీ ఆ విధంగా ఆలోచించి సక్రమమైన పద్ధతిలోనే పన్నులను వేయడానికి సాహసిస్తారనే ఆశిస్తూ, ఆ విధంగా చేయాలని విజ్ఞప్తిచేస్తూ శలవు తీసుకుంటున్నాను

*శ్రీ జి ఎలమందారెడ్డి అధ్యక్షా, ఇది సెలెక్టు కమిటీనుండి వచ్చిన బిల్లు సెలెక్టు కమిటీలో ప్రభుత్వం ప్రతిపక్షం యొక్క సూచనలను ఏమాత్రం తీసుకోని వైఖరిని అవలంబించినదని మనవిచేయడానికి విచారిస్తున్నాను ఇందులో ఒక చిన్న విషయం తప్ప సామాన్యంగా ప్రతిపక్షం నిర్మాణాత్మకమైన సూచనలు చేసినప్పటికీ ప్రభుత్వంవారు అంగీకరించరాదని అనుకున్నారు కాబట్టి ఆ రకం గానే యీ బిల్లును పోనివ్వాలనే పద్ధతిలో ఆలోచించారు ఈ రోజు ప్రభుత్వం విధించే పన్నులన్నిటినీ కేవలం వ్యతిరేకించాలనే దృష్టితో కాకుండా, ప్రతిపక్షం సృజనాత్మకంగా - అనేక ప్రణాళికా కార్యక్రమాలలో యీ డబ్బు ఖర్చుపెట్టే విధానంలో కొన్ని భేదాభిప్రాయాలు వున్నప్పటికీ— ప్రభుత్వానికి కొంత డబ్బు నిచ్చే విషయంలో సహకారం చేయాలనే ఉద్దేశంతోనేవుంది. ఈరోజు ప్రభుత్వం విధించే అదనపు wet assessment తోపాటు surcharge, commercial crops మైన పన్ను, ఈ మూడు పన్నులు భూమిమీద పడేవి కాబట్టి సమన్వయ దృష్టితో ఆలోచించి, మోయగలిగిన వారిమీదే ఎక్కువ భారాన్ని మోపి, మోయలేని వారిమీద వారు మోయగలిగినంత తక్కువ పన్నులు విధించే విధంగా పన్నుల విధానం వుండాలని ప్రతిపక్షం వాదించింది. ప్రతిపక్షం తెచ్చిన సవరణలవల్ల

ప్రభుత్వాదాయం తగ్గదు, పైగా కొంత పెరుగుతుంది ఆ దృక్పథంతోనే ప్రతిపక్షం కొన్ని సవరణలను తెచ్చింది వాటిని ప్రభుత్వం యేమాత్రమూ అంగీకరించలేదు నేడు మన ఆంధ్రప్రదేశ్‌లోని భూమిశిస్తు వ్యవహారం చాలా ఎగుడుదిగుడుగా, అసమంజసముగా ఒక రకమైన అన్యాయమైన పద్ధతిలోనే సాగుతూ వుందని ప్రతిపక్షం చెప్పడమే కాకుండా ప్రభుత్వపక్షం కూడా యీ విషయంలో వున్న నిజాన్ని అంగీకరించింది అటు ఆంధ్రప్రాంతం మొదలుకుని యిటు తెలంగాణా వరకూ రకరకాలయిన పన్నులున్నాయి, నీటి తీరువ ఒక రకంగా ఉంటుంది భూమిశిస్తు యింకో రకంగా వుంటుంది సెస్సులు ఒక చోటవుంటే యింకోచోట వుండవు నీటి తీరువతోసహా భూమి శిస్తు విధానం ఒక సూత్రంమీద, ఒక శాస్త్రీయుక్తమైన పద్ధతిలో లేదని అందరికీ తెలిసినదే ఈ సందర్భంలో మంత్రిగారు సమాధానం చెబుతూ, "త్వరలో వీటిని సమన్వయం చేయడానికి ప్రయత్నం చేస్తాం ఒక సంవత్సరంలోగా ఒక కమిటీని వేస్తున్నాం. పన్నులవిధానం ఒకేరకంగా సంస్కరించబడుతుంది" అన్నారు మంచిదే కాని ఎప్పుడో పన్నుల విధానం సంస్కరించబడే లోపల ప్రస్తుతం వున్న విధానాన్ని యింకా worsen అయ్యేటట్లు యింకా కొన్ని పన్నులను విధించడంవల్ల ప్రయోజనం వుండదనీ, ఆ రకంగా సంస్కరింపబడడానికి పునాదిలో ఒక న్యాయసూత్రాన్ననుసరించి uniform method ను ప్రవేశపెట్టడానికి ప్రయత్నించాలని ప్రతిపక్షం యొక్క అభిప్రాయం. ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలోని రేట్లు యీ విధంగా వున్నాయి. అనేక ప్రాంతాలలో మెట్టకు 2 రూపాయలు మొదలుకొని 8 రూపాయలవరకు రేట్లు ఉన్నాయి కొన్ని ప్రాంతాలలో 0-2-0 మొదలుకొని 0-8-0 వరకు తరాలున్నాయి అదేరకంగా మెట్టకు నీళ్ళు పెట్టుకున్నప్పుడు 2 రూపాయల నుంచి 4 రూపాయలవరకు రేటుంది మాగాణికి 6 రూపాయలవరకు రేట్లు వున్నాయి తరువాత డెల్టా ప్రాంతంలో 6 రూపాయలు మొదలుకొని 7½ వరకు వున్నాయి గోదావరి డెల్టాలో రు 14-4-0 వరకూ వుంది కృష్ణాలో రు 11-8-0 వరకూ వుంది. గుంటూరులో రు. 12-8-0 వరకూ ఈ విధముగా రాష్ట్రవ్యాప్తంగా యీ నీటితీరువలోనూ, భూమి శిస్తులోనూ తేడాలున్నవని అందరికీ తెలుసును. అందువల్ల యీరోజు ప్రభుత్వం పెట్టిన సవరణను తీసుకున్నప్పుడు దానిలో రు 13-8-0 వరకు single wet కు, రు. 22 8-0 వరకు double wet కు పెరుగకూడదని ఒక clause పెట్టినప్పటికీ సెస్సులన్నీ కలిపినప్పుడు అనేక ప్రాంతాలలో శిస్తులభారం విపరీతంగా పెరిగే పరిస్థితి యేర్పడుతుందని మనవిచేస్తున్నాను ఉదాహరణకు యీ దినం 3 రూపాయలు

భూమిశిస్తు, 4 రూపాయలు నీటితీరువ రు 2-4-0 సెస్సులుకట్టే ప్రాంతంలో మన పెంపకంద్వారా రు 11-12-0 వరకూ పెరిగే పరిస్థితులున్నాయి అదేరకంగా కొన్నిప్రాంతాలలో రు 17-8-0 వరకూ పెరిగే పరిస్థితులు వున్నాయి ఇక తెలంగాణా ప్రాంతంలో 18 నుంచి 22 రూపాయలవరకూ maximum rates, రు 10 నుంచి రు 16 వరకూ minimum rates యీ రకంగా చాలా హెచ్చురేట్లున్నాయనేది మన కందరకూ తెలిసినదే అందువల్ల భవిష్యత్తులో ఒక నిర్దుష్టమయిన విధానాన్ని రూపొందించడానికి ప్రయత్నం చేసేటప్పుడు దానికిపునాదిగా వుండేటట్లుగా కనీసం సాధ్యమైనంత uniform గా సాధ్యమయినంత శాస్త్రీయుక్తంగా, న్యాయసూత్రాన్ని అవలంబించే పద్ధతిలో మన పన్నుల విధానం ఉండాలిగాని ఎప్పుడో వారు ఒక సమన్వయపు బిల్లు తీసుకురాబోతున్నారుకాబట్టి అంతలోపల అట్లా ఉంటే ఎట్లా? ఒక uniformity లేకుండా, discrimination తోసహా యీ బిల్లు వుందని మనవి చేస్తున్నాను ఈరోజు ఎవరయితే 13 రూపాయలనుంచి 20 రూపాయలవరకు పన్ను కడుతున్నారో; లేక అంతకుపయిన కడుతున్నారో వారికి తగ్గింపులేదు కొత్తగా పెంచేది ఫలానా మొత్తంకంటె పెరుగకూడదని మాత్రం సూచింపబడింది అందువల్ల యీ బిల్లులో ఒకరకమయిన discrimination కూడా యిమిడి వున్నదనీ, ఏ మాత్రం uniformity ని maintain చేయలేదనీ మనవిచేస్తున్నాను ఇదే సందర్భంలో కేంద్ర ఇరిగేషను శాఖామంత్రి శ్రీ పాటిల్ గారుకూడా మునుపు యిరిగేషన్ డిమాండ్ల చర్చలలో సమాధానం చెబుతూ దేశవ్యాప్తంగా ఒక సమన్వయమైన పద్ధతిలో యిరిగేషన్ పద్ధతి వుండాలని సూచించారు అందువలన మనంకూడా ఆ ప్రయత్నం చేస్తున్నా, రెండోవైపున uniform గా వుండడానికి పునాదిగా ఒకరకమైన పద్ధతి వుండాలి ఈరోజు మూడు బిల్లులను వరుసన సమన్వయం చేసి, calculate చేసినట్లయితే పేదప్రజానీకంమీద మోయలేనంత బరువు పడుతుందని మనవిచేస్తున్నాను. ఈ మూడు బిల్లులలోను మోయగలిగినవారిమీద పన్ను వేస్తే రాష్ట్రానికి కావలసిన ఆదాయం వచ్చేవిధముగా మేము సెలెక్టుకమిటీలో సవరణలను ప్రవేశపెట్టాము కాని దురదృష్ట వశాత్తు ప్రభుత్వం వాటిని అర్థం చేసుకోడానికి ప్రయత్నించక arbitraryగా ప్రవర్తించి ప్రతిపక్షంవారు తెచ్చే సవరణలు ఏమాత్రం ఆమోదించడానికి సాధ్యం కాదనే ప్రభుత్వవైఖరి విచారకరంగా వుంది రాష్ట్రవ్యాప్తంగా uniform గా భూమిశిస్తు లుండాలనీ, సాధారణంగా 0-4-0 మొదలు రు. 1-0-0, 2-0-0 వరకు భూమియొక్క సారము (fertility) ను బట్టి అది రేగడినేలా, ఇసుక నేలా, ఎర్రనేలా అనే అంశాలపయిన scientific గా నిర్ణయించాలనీ, dry-land కి

నీళ్లు పెట్టుకుంటే 3 నుంచి 5 రూపాయిలవరకు మాత్రమే వసూలు చేయాలనీ, single wet అంటే— ఒకసారి వరి పండించితే 10 రూపాయలు, రెండు పంటలు పండిస్తే 15 రూపాయలవరకూ వుంటే ఒకవిధమయిన complete uniformity కాకపోయినా maximum uniformity రావడానికీ, ఒక రకంగా న్యాయంగా వుండడానికీ భవిష్యత్తులో యీ పన్నుల విధానాన్ని సంస్కరించేటప్పుడు ఒక scientific basis దీనిమీద evolve చేయడానికి పునాదిగా వుండేటట్లు మా సూచన లున్నవి దీనిని ప్రభుత్వంవారు తిరస్కరించారు

అయితే దీనివల్ల డబ్బు రాదేమో అనే సందేహముకూడా వుండనక్కర లేదు ఈ రోజు ప్రభుత్వానికి ఎంత ఆదాయము వస్తున్నదో అంతే ఆదాయము మేము చెప్పిన proposal ద్వారాకూడా రావటానికి అవకాశము వున్నది పన్ను తక్కువగా వున్న ప్రాంతాలలో కూడా uniform rate పెట్టటంవల్ల ఎక్కువ ఆదాయము రావటానికి వీలువున్నది ఆ ప్రకారముగా చూస్తే ఈ నాడు ఆంధ్రప్రదేశ్‌లో నీటి గ్యారెంటిగల ప్రాంతము సుమారు 20 లక్షల ఎకరాలు వుంది single crop క్రింద 10 రు॥ wet assessment గా వసూలు చేస్తే 2 కోట్ల రూపాయలు వస్తుంది అదేవిధంగా చెఱువులు, బావులు, కాలువలక్రింద గల భూమి మన ఆంధ్రప్రదేశ్‌లో 50 లక్షల ఎకరాలు వుంది. దానిపై uniform rate ఎకరానికి 4 రు॥ అనుకొన్నట్లయితే 2 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది రెండోపంట పండే ప్రాంతము 10 లక్షల ఎకరాలు మన రాష్ట్రములో వుంది దానికి రెండవపంటకు ఎకరానికి 5 రు॥ లెక్కవేస్తే దాదాపు 50 లక్షలు రావటానికి అవకాశంవుంది. బేసిక్‌లాండు రెవిన్యూ చూచినట్లయితే మొత్తం మనరాష్ట్రములో 5 కోట్లవరకు వస్తుంది ఇవిగాక సెస్‌ను uniform గా విభజించినపుడు 2½ కోట్ల రూపాయలు వస్తుంది. మేము చేసిన సూచనలవలన ఈ land revenue wet assessment ద్వారా ప్రభుత్వానికి మొత్తం 12 కోట్లకు తగ్గకుండా ఆదాయము వస్తుంది. దానిని పునాదిగా పెట్టుకొని ఈ సర్చార్జి బిల్లును ఆలోచించి graded tax పెట్టుకొన్నప్పుడు ప్రభుత్వానికి ఇప్పుడు వస్తున్న ఆదాయముకన్నా యింకా 3, 4 కోట్లు అదనముగా రావటానికి ఎక్కువ అవకాశము వున్నది ఇలా చేయటంవలన ఎన్నిరోజులనుంచో అవకతవకలతో ఉన్న land revenue విధానమును, నీటితీరువ విధానమును సంస్కరించటానికి వీలువుంది బీద ప్రజలపై, కష్టించి పనిచేసే రైతులపై అమితభారం పడకుండా న్యాయమైన భారం పడేటట్లు వుంటుంది. ఒకరోజు ఆలస్యమైనా దీనిని శ్రద్ధగా విచారించి, న్యాయమైన పన్నుల విధా

నాన్ని దేశంలో ప్రవేశపెట్టడానికి ప్రయత్నించవలసినదిగా నేను ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేస్తున్నాను కష్టపడి పనిచేసే పేద రైతాంగము నిరుత్సాహపడకుండా, రెండవ పంచవర్ష ప్రణాళికను జయప్రదము చేయటానికి ఒక సిద్ధాంతము వున్నది దానిని ఈ ప్రభుత్వము అంగీకరించకపోవటం అనేది చాలా శోచనీయమైన విషయమని నేను మనవి చేస్తున్నాను ఇదివరకు వున్న Agricultural Income Tax బిల్లును రద్దుచేసి, సర్చార్జి బిల్లులో అనేక మినహాయింపులు పెట్టారు అందరు పన్ను చెల్లించాలని ప్రభుత్వమువారు చెబుతున్నారు ఆ విషయములో opposition కు ఎలాటి ఆక్షేపణాలేదు 50 రు॥లు శిస్తు కట్టేవారికి, రెండు ఎకరాలు మాగాణి వున్నవారికి కొంత మినహాయింపు వుండాలనే విషయమును మనము పరిశీలించాలి కాని అలాటి దృక్పథము ఈ మూడు బిల్లులలోను ఏమాత్రము లేకపోవటం చాలా విచారకరమైన విషయమని నేను మనవి చేస్తున్నాను Dry area అనే దానికి ఇదివరకు వున్న నిర్వచనమునకు Select Committee లో కొంత add చేసి, కొంత మార్పుచేసినందుకు, దానిని ప్రభుత్వము అంగీకరించినందుకు చాలా సంతోషము కాని దానికి సంబంధించిన కొన్ని సందేహాలు సెలక్టు కమిటీ దృష్టికి తీసుకు రాబడ్డాయి కొన్ని ప్రాంతములు గవర్నమెంటువారి రికార్డులో 1st class, 2nd class irrigation sources అంటూ రికార్డు అయి వున్నవి అనేక కారణాల వల్ల నాల్గు సంవత్సరాలకు ఒక్కసారికూడా సక్రమంగా పండనిపొలాలు చాలా వున్నాయి కృష్ణా, గోదావరి, పెన్న డెల్టాల క్రింద కాకుండా, వాగులకు ఆనకట్టలు కట్టగా ఏర్పడిన చెఱువులు వున్నాయి ఉదాహరణకు నెల్లూరు జిల్లాలో మోపాడు అనే ప్రాజెక్టు వున్నది దానిక్రింద 12 వేల ఎకరాలు ఆయకట్టు వుంది అది గవర్నమెంటువారి రికార్డులో 2nd class source గా వుంది అదేరకముగా హరిపురం సప్లయి ఛానల్ క్రింద 2 వేల ఎకరాలు వుండి 2nd class irrigation source గా గవర్నమెంటువారి రికార్డులో వుంది నాల్గు సంవత్సరాలలో ఎప్పుడూ పంటలు సరిగా పండకపోవటంవల్ల మెట్టపంటలే వేసుకొంటూ ఏ ఒక్క సంవత్సరమో వరి పండించడం జరుగుతోంది అది గవర్నమెంటువారి రికార్డులో సాగుబడిఅయ్యే భూమిక్రింద నమోదు అయి వుంది. ప్రభుత్వానికి ఈ విషయము తెలుసు వారి బాధలను ఎట్లా తొలిగించాలి, అనే విషయమును సెలక్టు కమిటీలో ఆలోచనకు తీసికొన్నారు. "ఈ ప్రాజెక్టుల క్రింద 6 నెలలు నీరు సప్లయి చేసుకొని తరువాత వరిపంట వేస్తేనే additional wet assessment వసూలు చేయాలి. అలాలేని ప్రాంతాలను మినహాయించాలి "అప్పుడు సెలక్టుకమిటీలో ఒక అభిప్రాయానికి వచ్చారు. సెలక్టుకమిటీలో

చేసిన మార్పు తరువాత వచ్చిన draft ను మళ్ళీ ఇప్పుడు వచ్చిన ఈ బిల్లును చూస్తే అటువంటి మార్పులకు అవకాశములు చాలా తక్కువగా వున్నాయని నాకు అనుమానముగా వున్నది

ఇక, rain-fed tanks విషయం వున్నది River నుండి నీరు రానివాటిని rain-fed tanks అంటారు అని నిర్వచనములో వుంది River కు నిర్వచనము యేమిటో మనకు తెలియదు కృష్ణా, పెన్న, గోదావరివంటివే రివర్సా ? లేక పెద్దపెద్ద వాగులుకూడా రివర్సేనా ? అనేది తేలకుండా వున్నది River అంటే ఏదో తేలకుండా rain-fed అని పెట్టటమువలన సెలక్టుకమిటిలో అనుకొన్న అభిప్రాయాలు ఇందులోకి రావటములేదేమోననే సందేహము నాకు కల్గుతున్నది ఆ విషయమును మంత్రిగారు ఆలోచించాలని మనవిచేస్తున్నాను Rain-fed tanks అన్నప్పుడు ఆ నిర్వచనము ప్రకారము బావులకు, స్ప్రింగ్ ఛానల్స్‌కు కూడా వర్తించవచ్చు ఇవి గవర్నమెంటువారి రికార్డులో 1st class irrigation source గాను 2nd class irrigation source గాను రికార్డయియున్నవి వీటిలో నాల్గుసంవత్సరాలకు ఒకేసారి వండే ప్రాజెక్టులు వున్నాయి వాటివిషయములో సెలక్టుకమిటీలో వెల్లడించిన అభిప్రాయములు, ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఈ సవరణవల్ల కార్యరూపము దాల్చవని అభిప్రాయపడుతున్నాను సెలక్టు కమిటిలో మేము చెప్పినవిధముగా ఇలాంటి ప్రాజెక్టలన్నిటినీ తప్పనిసరిగా మినహాయించాలని మంత్రిగారికి, ప్రభుత్వమువారికి మనవిచేస్తున్నాను ఈ rain-fed tanks విషయములో కూడా మంత్రిగారు వివరంగా సరైనసమాధానం చెబుతారని ఆశిస్తున్నాను ఏ పెద్దనదికీ సంబంధం లేకుండా, కేవలము వర్షంమీద ఆధారపడిన చెఱువులనుండి 8 నెలలు-లీగల్‌గా ఆలోచిస్తే 8 నెలలుకూడా లేకపోయినా- నీరు సప్లయిచేస్తే దానిపై పన్ను వేయాలని వుంది అది ఆచరణలో సాధ్యమయ్యేదికాదు అందువల్ల "8 నెలలు పైరుకు నీరు సప్లయికావాలి, అది వరిపైరుగా వుండాలి" అని సవరణలో వుంటే ఏ విధమైన అపార్థాలకూ తావువుండదు. దానినిగూర్చి ఆలోచించాలని మంత్రిగారిని, కోరుతున్నాను. ఏదోరూపములో wet assessment వేయాలని ఈరోజు ప్రభుత్వము ఆలోచిస్తున్నది. ఈ నాడు పెద్దప్రాజెక్టులనుండి కాని, చిన్న ప్రాజెక్టులనుండి కాని, సబ్ ఛానల్స్‌నుండి గాని నీరు సరిగా సప్లయి కాకుండా, రైతులకు సక్రమంగా నీరు అందటములేదని ప్రభుత్వమునకు, P. W. D. వారికి తెలియచేయబడింది. ఈ wet assessmentను వేసేసందర్భంలో ఆ ప్రాంతములకు సక్రమంగా నీరు సప్లయిచేసే విధముగా ప్రభుత్వమువారు జాగ్రత్తగా పరిశీలించాలని మంత్రిగారికి చెబుతున్నాను

[*Sri K Vijaya Bhaskara Reddi in the Chair*]

ఆంధ్రప్రాంతంలో మైనర్ యిరిగేషన్ సిస్టమ్ రెవిన్యూ డిపార్టుమెంటు క్రింద ఉన్నది అదేవిధంగా Major Tanks P W D క్రింద ఉన్నవి ఈ రెండింటి విషయం పరిశీలిస్తే రెవిన్యూ డిపార్టుమెంటు క్రింద వున్న చెరువులు ఎక్కువ సందర్భాలలో సకాలంలో మరమ్మతులు లేకుండా వుండిపోవడం జరుగుతున్నది P W D క్రింద వుండే చెరువులగట్లు తెగిపోయినప్పుడు అవి సకాలంలో కొంతవరకైనా repairs కావడానికి అవకాశంగా ఇందులో రెండు సిస్టమ్సు ఉన్నాయి వేటికై 7½ వేల రూ॥లకు మించి sanction చేయడానికి కలెక్టరుకు అధికారాలు లేవు మైనర్ ఇరిగేషన్ టాంక్సును rapair చేయడానికి 10 లేక 12 వేల రూపాయలు కావాలంటేకలెక్టరుగారు 7½ వేలకంటే ఎక్కువ శాంక్షను చేయడానికి వీలులేదు కాబట్టి ముందుగా 7½ వేలు శాంక్షను చేస్తారు. సగంమరమ్మతు అయిన తరువాత మిగిలిన 2, 3 వేలకు శాంక్షను చేయాలి ఈలోపల చేసిన పనికాస్తా చెడిపోయే ప్రమాదం ఉన్నది ఈ విషయం నా తాలూకాలో నాకు అనుభవమైనది. ఒక చెరువు మరమ్మతు కావడానికి 7 సం॥లు తీసుకుంది అందువల్ల యీ విధంగా కాకుండా ఒక uniform methodను అవలంబించి, మన state లోని మొత్తంఇరిగేషన్ పనులు—మైనర్ యిరిగేషన్ గాని, మేజర్ యిరిగేషన్‌గాని, పెద్ద ప్రాజెక్టులుగాని—ఒక scientific basis మీద re-organiseచేయాలని నేను మీద్వారా మనవిచేస్తున్నాను ఆ రకంగా re-organise చేయకుండా నిర్లక్ష్యం చేసినట్లయితే చిన్న చిన్న చెరువుల విషయంలో చాలా అన్యాయం జరుగుతుంది ప్రగ్రామానికి వెళ్లినా గాని నీటిని P W D tanks గా మార్చడానికి ఏర్పాటు చేయవలసినదని విజ్ఞప్తులు వస్తున్నాయి 200 ఎకరాల ఆయకట్టు ఉంటేనేగాని P W D. tank గా తీసుకోడానికి మనచట్టం ఆమోదించదు ఇరిగేషన్ విషయంలో మన ప్రభుత్వం సరైన దృక్పథాన్ని అవలంబించాలని నేను మీద్వారా మనవి చేస్తున్నాను

**Major Projects, canal re-modelling,** క్రొత్తగా చిన్నకాల్వల ఏర్పాటు మొదలైన విషయాలలో తగినంతశ్రద్ధ తీసుకోవాలి. క్రొత్తప్రాజెక్టుల క్రింద కొద్ది కాలవలను మాత్రమే త్రవ్వుతున్నారు చిన్న కాలవలను సకాలంలో రైతులు త్రవ్వుకోకపోవడం మూలంగా, డిపార్టుమెంటువారు ఆయకట్టుఅంతా ముందే నిర్ధారణ చేయకపోవడం మూలంగా మనం అనుకున్న పెద్దపెద్ద ప్రాజెక్టులక్రింద ఆయకట్టు భూమిఅంతా సకాలంలో రాకుండా పోతున్నది.

దీనివల్ల ప్రభుత్వానికి రెవిన్యూ నష్టం, ప్రజలకు ఉత్పత్తి నష్టం కాబట్టి యీ విషయంలో మన ప్రభుత్వం శ్రద్ధతీసుకోవాలని కోరుతున్నాము క్రొత్త ప్రాజెక్టుల క్రింద ఎకరానికి 15 రూ లు wet assessment, land revenue, betterment tax, cesses యివన్నీ కలిసి ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టులలో ఎకరానికి 50 రు శిస్తు వస్తుంది ఇది అసాధ్యమైన విషయం కాదని మన ప్రభుత్వానికి కూడా తెలుసు ఇందులో కేంద్రప్రభుత్వం యొక్క జోక్యం ఉన్నది కాబట్టి మన ప్రభుత్వం ఏమీ చేయలేదని మంత్రిగారు చెబుతున్నారు కాబట్టి కేంద్రప్రభుత్వానికి యిబ్బంది లేకుండా, 15 రు లు wet assessment మాత్రమే వసూలు చేసి, తక్కినది మినహాయించినట్లైతే రైతులకు సహాయపడ్డట్లుగా వుంటుంది ఆవిధంగా చేయాలని చేను మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను

*శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు (తవనంపల్లి) అధ్యక్షా, water cess ను enhance చేయడానికి 1955 వ సం॥లో ఒక బిల్లు ప్రకటించారు Statement of objects and reasons లో

"In recent years owing to the rise in prices, Government have been incurring expenditure on the repairs and maintenance of irrigation and other ancillary works on a substantially increased scales. The Government therefore consider that there is justification for a corresponding increase under the water rate in the case of land irrigated from sources maintained by Government " అని వుంది

దాంట్లో మరమ్మతు ఖర్చులు ఎక్కువయినాయి కనుక water cess ను హెచ్చు చేస్తే నేతప్ప ఆలోటును పూడ్చడానికి వీలులేదని ఒక కారణం చెప్పారు. మరల ఆ బిల్లు introduce చేయలేదు. 1956 సం॥పు బిల్లులో statement of objects and reasons లో repairs and maintenance కు interest charges కూడా కలిపారు Repairs and maintenance కే కాక interest charges కు కూడా డబ్బు కావలసి వుంటుందని అన్నారు.

" As a result, the working expenses and interest charges in respect of irrigation works in this State have considerably exceeded the total revenue derived from such works. In order to reduce this deficit in State revenues from irrigation works, the Government consider it imperative that the existing water rates in the case of dry lands

and water rate portion of assessment in the case of wet land served by Government sources of irrigation should be enhanced " అని

మరల

"With a view to secure an addition to the State's revenues the Government have decided to enhance the water rate and wet assessment " అని ఉంది

మొట్టమొదట 1956 లో చేసిన శాసనంలో repairs కూ, maintenance కూ ఖర్చులు ఎక్కువయినాయి కాబట్టి, అంతేకాకుండా, interest కూడా ఎక్కువగా pay చేయవలసి వుంటుంది, కాబట్టి దానికి తగ్గట్లుగా ఇర్రిగేషన్ పనులుమీద బడ్జటులో ఏర్పడుతున్న లోటును భర్తీచేయడానికి water cess ను enhance చేస్తున్నామని చెప్పారు. Working expenses కోసం ఎంతకావలసి వుంటుందో అంతవరకూ మేము యీ water cess ను enhance చేస్తున్నామని చెప్పారు ఈ బిల్లుయొక్క statement of objects and reasons లో రాష్ట్రఆదాయాన్ని ఎక్కువ చేయడానికిగాను ప్రభుత్వం యీ water cess ను హెచ్చుచేస్తున్నదని చెప్పారు Working expenses ను 1956 వ శాసనాన్నను సరించి యిదివరకే తీసుకున్నారు ఈనాడు వేస్తున్నది working charges కు కాదు, interest కు కూడా కాదు ఈనాడు commercial basis మీద యీ శాసనాన్ని ప్రవేశపెడుతున్నారు అంటే లాభసాటిగా లాభాన్ని చూచుకొని ఈనాడు పెన్నును వేసేందుకు దానిని ప్రవేశపెడుతున్నారు. సాధారణంగా నీటినిచ్చేటప్పుడు ఆ నీటినివ్వడానికి ఎంతఖర్చు అవుతున్నదో అంతే ప్రభుత్వం తీసుకోవాలికాని, commercial basis మీద తీసుకొంటే రైతులకు చాలా నష్టం వస్తుంది. కాబట్టి యీ పద్ధతి మానేయాలని నేను కోరుతున్నాను అది మార్చకుండా రైతులమీద వేయడం చాలా అన్యాయమని నేను అనుకొంటున్నాను ఈ మధ్య శ్రీ తిమ్మారెడ్డిగారు చిత్తూరుజిల్లా వచ్చినప్పుడు చిత్తూరుజిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు బలరామరెడ్డిగారు "మరల యీ water cess ను వేయడం మంచిదికాదు. దానిని ఎలాగయినా మార్చాలి, వేయకూడదు" అని శ్రీ తిమ్మారెడ్డిగారికి నివేదించారని తెలుస్తోంది ఈనాడు రాష్ట్రం మొత్తంమీద యీ హెచ్చింపు commercial basis మీద జరుగుచున్నది. ఏదో ఒకవిధంగా రైతులునుంచి ఆదాయం రాబట్టాలనే ఉద్దేశ్యంతో జరుగుతున్నది. ఇది వేయకూడదనే అభిప్రాయం ప్రబలంగా ఉన్నదని నేను తెలియజేస్తున్నాను.

ఇక rain-fed tanks విషయంలో

"Notwithstanding anything contained in sub-section (1), in the case of a rain-fed tank which ordinarily receives supply of water for a period of not less than eight months in a year, if the supply of water in any particular year is not sufficient to sustain a paddy crop on the lands included in the ayacut of that tank, no additional assessment shall be levied for that year " అని చెప్పారు.

Rain-fed tanks కు నీరు 8 నెలలకు తక్కువగా వచ్చినట్లయితే వాట న్నింటినీకూడా exempt చేస్తున్నామని యీ బిల్లులో చెప్పారు

"Explanation – In this section—

(a) the expression 'Government source of Irrigation' does not include (i) a well, (ii) a spring channel, or (iii) a rain-fed tank which ordinarily receives supply of water for a period of less than eight months in a year.

(b) the expression 'rain-fed tank' means a tank which derives supply of water from a source other than a river."

Spring channel అన్నే దానియొక్క definition ను clarify చేసుకోవల సిన అవసరం ఏర్పడుతోంది. ఏటిలోనూ, భూమిమీద కొన్ని ఊటకాలువలు అని ఉన్నవి చిత్తూరుజిల్లాలోనూ, యింకా యితరత్రాకూడా ఊట కాలువలు మూడు రకాలుగా ఉన్నాయి.

(1) పూర్తిగా భూమిమీదనే ఉన్నది. (కలగళం కాని, కాలువగాని భూమిమీదనే ఉన్నటువంటి ఊటకాల్వలుగా ఉన్నాయి)

(2) కలగళం కాలవ భూమిలోనే వుండి కొంత కాలువ మాత్రం భూమిమీద ఉన్నది

(3) కలగళం ఏటికి అవతలగట్టులో ఉండి, కొంత కాలువ ఏటిలో ఉండి మిగతా కాలవ అంతాకూడ భూమిమీదనే ఉండేవి.

ఈవిధంగా మూడురకాల కాలువలున్నాయి మొత్తం కాలవ, కలగళం భూమిమీద ఉంటేనే ఊటకాలువ అనీ, ఏటిలో వున్నట్లయితే అది ఊట కాలువ కాదనీ చెబుతున్నారు, ఈవాడు చిత్తూరు జిల్లాలోగాని, కడప,

అనంతపురం జిల్లాలో గాని, యింకా యితర జిల్లాలలో గాని నదులు ఎక్కువగా లేవు సెలయేరులనుకూడా 'rivers' అని రెవిన్యూ అకౌంట్సులో వ్రాశారు అందువల్ల "ఊటకాలువ, river channel" అని రెవిన్యూ అకౌంటులో ఉన్నందువల్ల వాటిక్రింద enhancement జరుగుతోంది ఏటికాల్వల క్రింద నీటి శిస్తు ఉండరాదని శ్రీ తిమ్మారెడ్డిగారు చాలా ఏండ్లనుంచి ఆందోళన చేస్తున్నారు అందులకు వారి నభినందిస్తున్నాము

సాధారణంగా రైతులు ప్రతిదినం సెలపళ్ళలోకివెళ్ళి అచట ఇసుకను ఎత్తి అందులోని ఊటను తీసుకుంటారు ఇందుకు ప్రతిదినం కూడా manual labour ఎక్కువగా కావలసి ఉంటుంది రైతులు చాలా శ్రమపడి పనిచేస్తేనే కాని అదనుకు నీరురాదు వాటిని త్రవ్వడానికి కాని maintenance కు గాని ప్రభుత్వం ఒక కానీ, లేదా దమ్మిడికూడా ఖర్చుపెట్టి ఉండలేదు అలాంటి కాలువలక్రింద భూములకు ఎక్కడైతే ప్రభుత్వం దమ్మిడీకూడా ఖర్చుపెట్టి ఉండలేదో, అక్కడనుండి ఏమీరాదు కాబట్టి, వాటిక్రింద నీటిశిస్తు రద్దు చేయాలని ఎంతో ఆందోళన జరిగిఉన్నది. అందువల్లనే ఆనంతపురం జిల్లాలో ఈ నీటిశిస్తును తగ్గించారు దానిని ఆంధ్రరాష్ట్రంలో నున్నటువంటి అన్ని జిల్లాలకుకూడా అనువర్తింప చేయాలని కడప, చిత్తూరు జిల్లాలవారు ఇతర జిల్లాల వారుకూడా ఆందోళన చేస్తున్నారు ప్రభుత్వం ఆ విషయమై ఏమాత్రం గమనించలేదు పైగా వాటిక్రిందనున్న భూములకు 8 అణాల వంతున శిస్తు పెంచడమంటే ఎంత అన్యాయమో మంత్రిగారు ఆలోచించాలి, పరిశీలించాలని నేను కోరుతున్నాను శ్రీ తిమ్మారెడ్డిగారు ఇంతవరకు కోరినట్లుగా, ఆ కాలువల క్రింద శిస్తునుపూర్తిగా రద్దుచేయాలనికూడా నేనుకోరుతున్నాను చిత్తూరుజిల్లాలో రెండు భాగాలున్నాయి చిత్తూరు జిల్లాలో మదనపల్లి, వాయల్పాడు అనే తాలూకాలు రెండున్నాయి ఆ రెండు తాలూకాలు కడపజిల్లానుంచి మిగతా తాలూకాలన్నీ ఉత్తర ఆర్కాట్ జిల్లానుంచి వచ్చినాయి మదనపల్లి, వాయల్పాడు రాయలసీమలో చేరినవని లెక్క. వెనుక కరవు వచ్చినపుడు ఆ తాలూకాలలో చాలా క్లిష్టమైన పరిస్థితులు ఏర్పడినాయి కనుక రాయలసీమలో ఉన్నటువంటి 6, 7 తరగతుల జలాధారాలక్రింద సాగవుతున్న భూములమీద నీటిశిస్తు వేయకూడదనికూడా వారుచెప్పారు అందువల్లనే మదనపల్లి, వాయల్పాడు తాలూకాలలో ఈ కాలువలనుంచి, ఈ 6, 7 తరగతుల జలాధారమునుంచి నీటిని పారించుకొన్నప్పటికి కూడా శిస్తు కట్టవలసినటువంటి అవసరంలేదు. కాని, చిత్తూరు జిల్లాలో ఉన్నటువంటి ఇతర తాలూకాలలో ఈ పద్ధతిని అనువర్తింప చేయడం

లేదు చిత్తూరు జిల్లాలో వుండే మిగతా ప్రాంతాలలోకూడా ఈ నీటి శిస్తును రద్దుచేయవలసిన అవసరం ఉన్నపుడు దానిని రద్దుచేయడం లేదు ఇవి precarious sources కాబట్టి వాటికి నీటి శిస్తు రద్దుచేయవలసి ఉంటుంది అలా కాకుండా ఇపుడు వాటిమీదకూడా శిస్తు హెచ్చించే అవకాశం ఈ బిల్లులో ఉన్నదని చెబుతున్నాను దీనినికూడా మంత్రిగారు పరిశీలన చేయాలని కోరుతున్నాను The expression rain-fed tank means a tank which derives water from a source other than a river "అనిఉన్నది ఇక్కడ 'river' అంటే definition లేదు మావైపున river అని revenue accounts లో ఉన్నటువంటి వాటిలో నూటికి 90 దినాలు, లేకుంటే 95 దినాలు, లేకుంటే ఇంకా 99 దినాలు కూడా ఇసుకే ప్రవహిస్తూంటుంది కాని అవి revers అని revenue accounts లో చేర్చబడుతున్నాయి వర్షం కురవడంవల్ల tanks అన్నీ నిండడం జరుగుతుంది అయితే కొన్ని చెరువులకు సెలపళ్ళనుంచి కాలువలు ఉంటాయి Surface water ఉన్నప్పటికి దానిని రైతులందరు వచ్చి శ్రమపడి కాలువలలోనికి మళ్ళించాలి Revenue Accounts లో river అని ఉన్నంతమాత్రాన వాటిక్రింద ఉన్నటువంటి చెరువులకు కూడా వాటిక్రింద 20 ఎకరాలు కానివ్వండి, 30 ఎకరాలు కానివ్వండి ఎంత తక్కువ భూమి సాగవుతున్నా, వాటిలో ఒక నెల, లేక 2 నెలలు మాత్రమే నీరు ప్రవహిస్తున్నా ఈ బిల్లు వర్తిస్తుంది "The expression rain-fed tank means the tank which derives supply of water from a source other than a river" అనే definition ప్రకారం river అని ఉన్నది కనుక దానిని అనుసరించి ఈ చిన్న చిన్న చెరువులక్రింద నీటి తీరువను వసూలుచేసే ప్రమాదం కూడా ఉన్నది కాబట్టి ఈ విషయాన్ని మంత్రిగారు గట్టిగా పరిశీలించి వీటిని exempt చేయాలని కోరుతూ విరమిస్తున్నాను

శ్రీ ఎన్ సి శేషాద్రి (రాయదుర్గం) అధ్యక్షా, రెవిన్యూమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను 'ఈ session లోనే మనం రైతులమీద మూడువిధాలైనటువంటి taxes వేసినాము' అని కొంతమంది అన్నారు అందులో ఈ బిల్లు మొదటిదిగా ఉండి రెండవది Surcharge Bill మూడవది commercial crops పైన పన్నులు విధింపు ఈమూడు బిల్లులు ప్రవేశ పెట్టబడినాయి. ఈరోజు పన్నుల భారమంతా కూడా రైతులే వహించవలసి వస్తుందని కొందరు విమర్శలు చేస్తూ వచ్చారు. కొంతవరకు ఈ విమర్శలు సక్రమంగానే ఉండవచ్చును. కాని, మన

రాష్ట్రంలో ఉండేటటువంటి ఆర్థిక పరిస్థితులదృష్ట్యా ఎక్కువగానన్న రైతాంగంపైన పన్ను విధిస్తేనేకాని మనకు ఆర్థికస్థోమత లభించే అవకాశం లేనందువల్ల విధిలేక ఈ పన్నులు వేయడం జరిగింది ఈ సందర్భములో ఈ పన్నుల విధానాన్ని గురించి ప్రభుత్వదృష్టికి ఒక విషయం మాత్రం తీసుకు రాదలుచుకున్నాను ఈ మూడు taxes ను రైతులపై వేస్తున్న కారణంగా రైతులు మనమీద ప్రతి విషయంలో మాకు taxes విధిస్తున్నారు, అని అనుకోవడం జరుగుతోంది Assembly meet అయినపుడు ప్రజలంతా "మాపైన taxes వేస్తున్నారని" భావించడం జరుగుతోంది Actual effect తీసుకొని చూసినట్లయితే ఈమూడు Taxation Bills వల్ల దాదాపు ఒకకోటి రూపాయలు దాకా లభిస్తుంది ఈ మూడు పన్నులను వేర్వేరుగా వేసేదానికన్న consolidated form లో ఇప్పుడు ఉండేటువంటి land revenue ను increase చేసినట్లయితే, ఏదో ఒకేసారి ఒక taxation measure మనపైన పడింది, అనేది రైతులకు అర్థం అవుతుంది

ప్రభుత్వం పన్నులు వసూలు చేయదలచుకున్న procedure చాలా క్లిష్టముగావుంది, కాబట్టి ఈ procedure ను కొంత simplify చేయవలసి ఉంటుందని నేను ప్రత్యేకంగా తమద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను, ఈ బిల్లు సెలక్టు కమిటీకి పోయినప్పుడు "ఏచెరువుల క్రింద 8 నెలలునీటి సప్లయి ఉంటుందో ఆ చెరువులక్రిందనే పండేటటువంటి భూములకే ఈ wet assessment పడుతున్నది" అనేవిధంగా నిర్వచనం తీసుకువచ్చేదానికి ఒక సవరణ చేయడం జరిగింది దానికి మనంఅంతా సంతోషించవలసి వుంది చిత్తుబిల్లు ఈవిధంగా పూర్తిఅయి, 7 నెలలు నీళ్ళులేని చెరువులక్రిందకూడా పన్ను వేయబడుతుందేమోనని రైతులకు చాలా భయంగా ఉంది. ఈ సవరణను తీసుకువచ్చినందుకు మంత్రివర్గం వారిని Select Committee సభ్యులందరినీ అభినందిస్తున్నాను అయితే యీ 8 నెలలు water supply ఉండేటటువంటి tank అంటే ఏది? ఒక నెలలో ఒక వర్షంవచ్చి ఒక నెల రోజులు నీళ్ళుఉంటూ, ఆ తరువాత ఇంకొక వర్షంవచ్చి ఆ నెలంతా నీళ్ళుఉంటే, అది 8 నెలలు నీళ్ళుఉండెచెరువా? లేకుంటే ఒకేసారి వర్షంకురిసి వపుడేనిండి 8 నెలలు నీళ్ళు నిలువ ఉండేచెరువా ? అనే clarification ఉంటే బాగుంటుంది 8 నెలలు నీరుండే చెరువుక్రింద రెండు వంటలు సక్రమంగా పండేటటువంటి భూములపై ఈ tax వేస్తే ఇబ్బందిఉండదు

శ్రీ కె. వెంకటరావు · Tanks క్రింద ఖచ్చితంగా రెండు పంటలు పండే టటువంటి భూములుండవు అసలు రెండువంటలు పండేభూమి గోదావరి

డెల్టాలోనేలేదు రెండు పంటలు పండుతాయనడం యివన్ని కోరికలే. ఇదివరకే ఏ కారణంచేతనో ఏదోఒకపన్ను యిస్తున్నారు. వాటన్నిటిమీద పన్ను వేయకుండా చేసేటటువంటి యత్నానికి భిన్నంగా- అసలు basical గా పన్ను మారాలనివారి వాదన - ఉన్న రవంతకూడా లేకుండా చేయాలని ఈ వాదన రెండుపంటలు పండేవి, tank క్రింద అయితే ఏమి ? river క్రిందఅయితే ఏమి ? తేడా ఏముంది ? పంటయొక్క స్వరూపాన్నిబట్టి చూడాలి కాని, ఎలాగో అలాగ full stop లతో, కామాలతో మార్పులు చేయాలి అనుకోవడం న్యాయంకాదు

శ్రీ యన్ సి శేషాద్రి అధ్యక్షా, 8 నెలలు నీరు ఉంటే, 6 నెలలో ఒకపంట పండినట్లయితే, ఇంకా 2 నెలలువరకు నీళ్ళు ఉంటాయనుకొని రెండవపంట పెట్టుకుంటారు సరిగా నీటి సప్లయి లేక ఆ రెండవపంట పాడై పోయినా కూడా రెండవ పంటకు కట్టవలసిన శిస్తు తప్పక కట్టవలెనంటే రైతులకు బాధ కల్గుతుందని నేను మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను River-fed tanks అన్నపుడు అవి జీవనగులా ? జీవనదులు కానటువంటివా ? అని మనం యోచించవలసి యున్నది అనంతపురం జిల్లాలో పెన్నా, హగరినదు లున్నాయంటే అవి పేరుకు మాత్రమే జీవనదులు కాని, రాజగోపాల నాయుడుగారు చెప్పినట్లు వాటిలో ఇసుకే పారుతుంది, కాని నీళ్లుపారవు ఈ విధమైన పరిస్థితులలో, మనం ప్రాజెక్టులు కటుతున్నాము. Upper Pennar project కట్టినాము ఆ ప్రాజెక్టువల్ల అనంతపురం జిల్లా చెరువులకు నీటి సప్లయి జరుగుతుంది. దానిని river-fed tank అనవచ్చు River-fed tank అంటే జీవనది నుంచి నీరు supply అవుతుండే చెరువు— ఏవిధమైనటువంటి నదిద్వారా చెరువుకు నీళ్ళు వచ్చినప్పటికీ కూడా, అది river-fed tank అని Revenue Accounts లో చూడడం జరుగుతుంది కొన్ని చెరువులకు నీరు జీవనదులద్వారా రాదు ఊరికే Revenue Accounts లో river-fed tank అని ఉన్నంతమాత్రాన కాకుండా, దానికి జీవనదిద్వారా నీరు వస్తున్నదా లేదా అనే విషయం చూసుకోవలసి యున్నది ఆ తరువాత spring channels విషయం మనవి చేస్తాను

అనంతపురంజిల్లాలో రెండు మూడురకాల స్ప్రింగు ఛానల్సు ఉన్నాయి మా రాయదుర్గం, కళ్యాణదుర్గం తాలూకాలలో తలపరిగెలని అంటారు. స్ప్రింగు హెడ్సుకును, ఛానల్సుకును ఎప్పటికప్పుడు ప్రభుత్వం మరమ్మత్తులు చేయిస్తూ ఉంటుంది వీటిని ప్రికేరియస్ సోర్సెస్ క్రిందనే లెఖ వెస్తూఉంటుంది.

ఈ బిల్లులో వాటిని ఎగ్జెమ్ట్ చేసినట్లు తెలిసినది నదులలోనుంచి త్రవ్వి న కాలువలు కొన్ని ఉన్నాయి వర్షాకాలంలో వాటిలో నీరు ప్రవహిస్తుంది కాని వేసవికాలంలో ఆ గ్రామస్థులంతా వెళ్లి కాలువలు బాగుచేస్తేనే కాని నీరువచ్చే అవకాశంలేదు కాబట్టి అవి స్ప్రింగు ఛానల్సు క్రిందకు వస్తాయా లేదా అని అడుగుతున్నాను ఊటకాలువలు, ఏటికాలువలు, స్ప్రింగుఛానల్సు క్రింద వస్తాయా లేదా అన్న విషయం క్లారిఫై చేయవలెనని మంత్రిగారిని కోరుతున్నాను

మా ప్రాంతములలో దరువుశావులు కొన్ని ఉన్నాయి ఇవి వెల్సు అనే తరగతిక్రిందకు వస్తాయి కనుక వాటికి ఎక్జెప్షను ఉన్నదని అనుకొంటున్నాను ఈవిషయమైకూడా క్లారిఫికేషను ఇవ్వవలెనని కోరుతున్నాను 8 నెలల నీరుండే చెరువుల విషయంలో కూడ 2 పంటలు పండించటానికి వీలుంటుందో లేదో చూడవలసి ఉంటుంది

శ్రీ కె. వెంకటరావు కృష్ణా, గోదావరి వంటి పెద్ద నదులున్న చోటనే డెల్టాలోని అంతభూమికి రెండవ పంటకు నీరు ఇవ్వలేక పోతున్నాము ¼ ఏరియాకే రెండవ పంటకు నీరు ఇవ్వగలుగుతున్నాము రెండుపంటలుంటే రు 15 లు ఇవ్వాలి రెండుపంటలకు గ్యారంటీ ఇవ్వాలంటే అది సాధ్యంకాదు

శ్రీ యన్ సి. శేషాద్రి . రెండవ పంటపెట్టినా అది ఫెయిల్ అయితే రెమిషను ఇవ్వాలని అడుగుతున్నాను ఏటికాలువలు, ఊటకాలువలు కూడ స్ప్రింగుఛానల్సు క్రిందకు వస్తాయని మంత్రిగారు ఎస్యూరెన్సు ఇచ్చినట్లయితే చాలా సంతోషిస్తాము కాబట్టి యీ విషయం మంత్రిగారిదృష్టికి తీసుకునివచ్చి నేను ఇంతటితో శలవు తీసుకుంటున్నాను.

* శ్రీ యన్. పి చంగల్రాయనాయుడు (వేపంజేరి) . అధ్యక్షా, ఈ బిల్లు సెలక్టుకమిటీకి పోయివచ్చిన తరువాత కొన్ని క్లారిఫికేషన్సు వస్తాయని అనుకున్నాను, కాని రాలేదు. శ్రీ రాజగోపాల నాయుడుగారు చెప్పినట్లు మా ప్రాంతాలలో వంకలనుండి, చిన్న నదులనుంచి వచ్చే ఏటికాలువలద్వారా చెరువులకు నీరు లభిస్తుంది. వర్షములు కురిసి వంకలలో నీరు ఉన్నప్పుడు ఏటి కాలువలద్వారా చెరువులకు నీరు వస్తుంది. వీటికి ప్రభుత్వం మరమ్మత్తులు చేయదు, రైతులే యీ ఏటికాలువలను బాగుచేసుకొని వర్షం కురిసినప్పుడు

వంకలలోనుంచి నీరు మళ్ళించుకుంటారు వర్షం కురిసినప్పుడు రైతులు యీ కాలువలవద్దకు పోకపోతే నీరురాదు అయితే గ్రామోద్యోగులవద్ద ఉండే లెఖలలో మాత్రం ఏటికాలువ సాగు అనిమాత్రం ఉంటుంది కాబట్టి యీ బిల్లుప్రకారం పన్ను కట్టవలసి ఉంటుంది 240 రోజులు చెరువులలో నీరు ఉంటేనే వాటికి పన్నుఉంటుంది లేకపోతే లేదని అన్నారు దీని అర్థం కంటిన్యువస్‌గా 240 రోజులు నీరు ఉండాలని అనుకుంటాను తొలకరిలో వర్షాలు పడితే ఒకటి రెండు నెలలు చెరువులో నీరు ఉంటుంది తరువాత నీరు అయిపోతుంది. తరువాత వర్షాలుపడితే ఒకటి రెండునెలలు నీరు ఉంటుంది మొదటి పైరు పెట్టినప్పుడు మిషనులతో, ఏతాలతో నీరు తోడుకుంటారు వర్షాలు కురిసి చెరువులు నిండితే తరువాత ఆ నీరు వాడుకుంటారు ఆ విధంగా ఒకపైరు పండించుకుంటారు తరువాత ఇంకెప్పుడో వర్షాలుపడి చెరువులలోకి నీరువస్తే వీలైతే రెండవ పంట వేసుకున్నా మరల మెషీనులతోను, ఏతాలతోను నీరు తోడుకుంటేనేగాని పంట పండదు చెరువులలో నీరు కంటిన్యువస్‌గా ఉండదని అప్పుడప్పుడు ఏ ఒకటి రెండు నెలలో మాత్రం నీరు ఉంటుందని మనకందరకు తెలిసిన విషయమే ముఖ్యంగా రాయలసీమలో అనేక చెరువులలో కంటిన్యువస్‌గా నీరు ఉండదు తొలకరిలో వర్షాలు కురిసినతరువాత ఒకటి రెండు నెలలు, తరువాత ఇంకొకపర్యాయం ఒకటి రెండు మాసములు మాత్రమే నీరు ఉంటుంది. అయితే రెండుపంటలకు అప్పుడప్పుడు నీరు రైతులు వాడుకుంటారు కనుక ఎకరానికి రూ 15 లు చెల్లించుకోవాలని అంటున్నారు. ఇది న్యాయంకాదని మనవి చేస్తున్నాను.

ఇంతేకాకుండా గ్రామకరణాలు ఎంతో అన్యాయాలు చేస్తున్నారు వాళ్ళు వ్రాసే లెక్కలలో పారుదల అని మాత్రమే మొదట వ్రాస్తారు రు. 10 లు ఎవరుఇస్తే వారిలెక్కలలో యీ పారుదల అనే మాటకుముందు బావి అని వ్రాస్తారు ఇటువంటి అన్యాయాలవల్ల రైతులకు ఎంతోనష్టం వస్తున్నది. కనుక అటువంటివి జరుగకుండా చూడాలని మనవి చేస్తున్నాను అంతేకాకుండా చెరువులలో కంటిన్యువస్‌గా 240 రోజులు నీరు ఉన్నప్పుడే యీ అదనపుశిస్తు విధించవలెను కాని ఇప్పుడో రెండునెలలు, ఇంకోప్పుడో రెండునెలలు చెరువులోనికి నీరువస్తే శిస్తు విధించవద్దని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ యస్ శ్రీనివాసరావు (తాడేపల్లిగూడెం - రిజర్వుడు) అధ్యక్షా, ఇంతకుముందు ప్రాజెక్టులు ఉన్న ప్రాంతములలోని రైతులు యీ నీటితీరువ విధింపు విషయంలోను, మురుగునీరు పోవుటకు సౌకర్యములు కలుగచేసే విషయంలోను వందలకొలది దరఖాస్తులు ఇచ్చారు నైజాంసాగర్ ప్రాజెక్టుక్రింద 250 వేల ఎకరముల భూమి సాగుకావలసి ఉన్నదని లెఖ్కలు వ్రాసినప్పటికి యీనాడు 2 లక్షల ఎకరములుమాత్రమే సాగు అవుతున్నది 50 వేల ఎకరాలు సాగుబడి కావడం లేదు వర్షాలు లేనప్పుడు అక్కడ ఉండే రైతులు సుమారు 25 వేల ఎకరాలకు నీరులేదని మొత్తుకుంటే అధికారులు నీళ్ళు ఇవ్వడానికి ప్రయత్నం చేశారు కాని నీరు పారదని తెలిసిపోయింది ఏదో ఒకవర్షం పడినదానివలన పంటలు రక్షింపబడినాయి ఆ ప్రాంతములలో నీటివనరులు సరిగా ఉంచకుండా, మురుగు పోవటానికి సౌకర్యాలు కలుగచేయకుండా రైతులవద్ద పుచ్చుకుంటున్న శిస్తులు ఆ ప్రాంతములలో ఖర్చుచేయకుండా, రైతుల ఇబ్బందులను తీర్చకుండా శిస్తులువేయడం న్యాయమైన విషయంకాదని మనవిచేస్తున్నాను

అప్పాపురం ప్రాజెక్టు ప్రాంతంలోని రైతులు ప్రతిసంవత్సరం తమ ఇబ్బందులను ప్రభుత్వానికి తెలుపుకుంటున్నారు అక్కడ ఒక అంగుళం వర్షం కురిస్తే పొలం మునిగిపోవడం 5 రోజులు వర్షం లేకపోతే పొలాలు ఎండిపోవడము జరుగుతున్నది. ఆ ప్రాంతంలో మురుగునీటి సౌకర్యాలు కలుగచేయడం ఎంతో అవసరం వీటన్నింటిని సావధానముగ పరిశీలించవలసిందని మనవి చేస్తున్నాను నీటివనరులు ఏర్పాటు చేసేటప్పుడు ఆ ప్రాంతములలోని రైతుల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకోకుండా, వారి కష్టసుఖాలను ఆలోచించకుండా పన్నులు వేస్తే ప్రజలు ఏమనుకుంటారో ప్రభుత్వం తెలుసుకోవాలి. ప్రకాశంగారి ప్రభుత్వం ఉన్నప్పుడు రు 10 లు లోపు శిస్తును రద్దుచేద్దామని అనుకున్నారు కాని యీనాడు రు 10 ల లోపు శిస్తుకట్టే వారిపైనా కనీసం అదనపు శిస్తునుంచి మినహాయిస్తే బాగుంటుందని నేనుఅనుకుంటున్నాను గిట్టుబాటు లేకుండా ఉండే కనీసపు కమతాలుగల రైతులపై అదనపు శిస్తు విధించడము న్యాయము, సమంజసము కాదని ప్రత్యేకంగా నీటివనరులు లేని ప్రాంతాలలో చాలా డబ్బు ఖర్చుపెట్టాలని చెబుతున్నాను నిజాంసాగర్ క్రింద ఒక కోటి రూ.లు ఖర్చుపెడితేనే అక్కడి కాలువలు బాగుపడడానికి సక్రమంగా నీరు సప్లయి చేయడానికి వీలుఅవుతుందని అధికారులు అంచనాలువేశారు కాబట్టి ఇప్పుడు అదనంగా వచ్చేడబ్బును ఆ ప్రాంతములో ఖర్చుపెట్టాలని మనవి చేస్తూ నేను శలవుతీసుకుంటున్నాను.

*శ్రీ యన్ వెంకయ్య (అద్దంకి) అధ్యక్షా! నీటితీరువ పెంచినందువలన రైతులు పడేబాధ, నీటివనరులు సక్రమంగా ఉంచినప్పుడు, పడటం తటస్థించదు అనేకచోట్ల చిన్నచిన్న చెరువులు ఉండి, అవి వర్షముమీద ఆధారపడటంవలన, వర్షములు లేనప్పుడు రైతులు నష్టపడుతున్నారు అటువంటి చెరువులక్రింద మాగాణీపంటకు ఎంతో పెట్టుబడిపెట్టి తిరిగి ఆ పెట్టుబడి వస్తుందా లేదా అనే సందేహంలో పడటం, కొన్ని సంవత్సరాలు వరుసగా రైతు నష్టపడటం జరుగుతున్నది ముఖ్యంగా జమిందారీ ప్రాంతంలో ఒక చెరువుక్రింద 50 ఎకరాలు సాగుచేయటానికి అవకాశం ఉన్న పరిస్థితులలో అక్కడ రెండు మూడువందల ఎకరాలుసాగు చేయుటకు ప్రయత్నించడం, ఆ చెరువు నీరంతా ఒక మాసమునకు మాత్రం సరిపోవటం వర్షములు పడకపోతాయా అని రైతులు ఆ భూమినంతా సాగుచేయటం, వర్షములు పడకపోతే ఆ పంట అంతా వృథా కావటం జరుగుతున్నది అనేక జమీందారీలలో ఏ చెరువుక్రింద ఎంత ఆయకట్టు ఉండవలెనో, నిర్ణయమే లేదు ఈరోజున గవర్నమెంటుకూడ అటువంటి నిర్ణయం చేయుటకు పూనుకొనలేదు కనీసం నాలుగుమాసాలయినా చెరువునిండితే ఆ నీరు పారుదల కాగలిగిన విస్తీర్ణం నిర్ణయం చేయకపోతే పంటనష్టం తప్పనిసరి అవుతుంది అలాంటి నిర్ణయం తీసుకొనకుండా పన్ను వేస్తే రైతుకు భారమయిపోతుంది పంట గ్యారంటీ ఉండదు అయితే 8 మాసాలవరకు నీరు ఉండే చెరువులక్రింద భూమికిమాత్రమే ఈ పన్ను అన్నారు ఆ సవరణ చాలా సంతోషింప తగినది ఒకటి రెండు మాసాలు నిండితే ఉపయోగింపబడే చెరువులు ఉన్నాయి అటువంటివి మినహాయింపబడతాయి అసలు నీటివనరులు సక్రమంగా ఉంచినప్పుడు ఈ శిస్తువలన కొంత బాధ తగ్గుతుంది కొన్ని చెరువులకు మరమ్మతులు లేక బాగా వర్షము పడినప్పుడు అవి తెగటం, ఆనీరు వచ్చి క్రింది పైరుమీద పడి దానిలో మురుగు ఏర్పడి చాలా పంట నష్టమై, పెట్టిన పెట్టుబడి అంతా దండుగ కావటం తటస్థించుచున్నది అలాంటి ప్రమాదం పోవాలంటే తప్పనిసరిగా ఉన్న చెరువుల నన్నిటిని మంచిస్థితిలో ఉంచుటకు తక్షణమే ఇర్రిగేషన్ డిపార్టుమెంటువారు చర్యలు తీసుకొనవలసియున్నది ఈ రోజున సూళ్ళూరుపేట, కాళహస్తి తాలూకాలలో అంత వరద వచ్చినదంటే అక్కడ మహానదు లుండికాదు అక్కడవున్న చెరువులు సరయిన స్థితిలో లేనందున, వర్షమువడినవెంటనే తెగి, అంత వరదరావటం, పంటలు నష్టపడటం జరిగింది కాబట్టి చెరువులకు శాశ్వతంగా మరమ్మతులు చేయించియుంటే అంతప్రమాదం సంభవించేదికాదు పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలలో ఎఱ్ఱకాలువ, బుడమేరు, తమ్మిలేరు— అలాంటి వాగులు విపరీతంగా పొంగి అనేక లక్షల ఎకరాలను

ముంచివేస్తున్నాయి అట్లాగే అనేక వాగులు పడమరనుంచి వచ్చి గుంటూరు జిల్లా డెల్టా ప్రాంతంలోని పైరులను పాడుచేస్తున్నాయి వాటిని ఆపుటకు తగినవిధంగా మంచి చెరువులను నిర్మించటమో, లేక వచ్చిననీరు బయటికి పోయేందుకు మురుగుకాల్వలు త్రవ్వించటమో, జరగకపోతే డెల్టా ఏరియా చాలా నష్టపడటం జరుగుతుంది నష్టపడినచోట రెమిషన్ యివ్వబడుతుందికదా అని అనవచ్చును రెమిషన్ వచ్చుటకు ఎంత తతంగము జరుగవలెనో, ఆ ఫలితం పొందుటకు ఎంత ఖర్చుపెట్టవలసివస్తుందో, అందరికీ తెలిసిన విషయం కాబట్టి అసలు నీటివసతులు సక్రమంగా ఉంచుటకు ప్రభుత్వం ప్రయత్నిస్తే యీపన్నుల వలన రైతుకు భారం లేకుండా ఉంటుంది

ఈరోజున ఇర్రిగేషన్ డిపార్టుమెంటు సక్రమంగా నడుస్తున్నదా అనే విషయంలో అనేక సందేహాలు ఉన్నవి ఆ డిపార్టుమెంటులో ఉద్యోగులను పెంచితేనే పని సక్రమంగా నడుస్తుందనుకొనుట పొరపాటు ఉద్యోగులులేక కాదు. కొన్నికొన్నిచోట్ల అధికంగాకూడ ఉన్నారు కాని పనిమాత్రం తగినంత శ్రద్ధగా నిర్వహింపబడుటలేదనేది స్పష్టం. నీరు కావాలంటే యివ్వరు వద్దు— అంటే కాలవలలో నీరు హెచ్చుగా వదలటం, అది భూములమీదపడి పంటలు పాడవటం జరుగుతున్నది దానికి లోటు ఎక్కడ ఉన్నదో పరిశీలించి ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకొనకుండా అధికారులనుపెంచి అధికంగా దుబారాచేస్తూ, రైతులమీద పన్నులు విధిస్తూపోతే వారికి చాలా భారముగాను కష్టముగాను ఉంటుందని మనవిచేస్తున్నాను మైనర్ నీటివసతులు సక్రమంగా ఉంచుకుంటే డెల్టాప్రాంతం చక్కగా సాగయి, పంటలకు నష్టంలేకుండా ఉంటుంది. కాబట్టి నీటివసతుల విషయం ప్రభుత్వం శ్రద్ధ తీసుకొనకపోతే వరదలవల్ల అనేకవిధాల నష్టానికి గురికావలసి వస్తున్నది ప్రభుత్వంకూడ వ్యయం తగ్గించకుండా పన్నులు పెంచుకొంటూపోవుట తటస్థిస్తున్నది. దానివల్ల రైతులమీద మోయలేని భారము పడుతున్నది అధిక పన్నులభారం రైతులు మోయలేరని, ఇర్రిగేషన్ వసతులు సక్రమంగా ఉన్నప్పుడే రైతుకు ప్రయోజనకరం ఉంటుందని, అందుకు తగుచర్యలు తీసుకొనవలెనని మనవిచేస్తూ విరమిస్తున్నాను

శ్రీ డి నరసయ్య (ఎల్లందు - రిజర్వుడు) . అధ్యక్షా ! మనము ఈ సమావేశములో రైతులకు సంబంధించినటువంటి ప్రధానమైన మూడు బిల్లులు చర్చిస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఒక సంవత్సరం అయిన తరువాతకూడ యీనాడు ఆంధ్ర జిల్లాలు వేరు, తెలంగాణ జిల్లాలు వేరు—"యిది ఆంధ్రకు

వర్తిస్తుంది యిది తెలంగాణాకు వర్తిస్తుంది'' అనే విధంగా ఈ బిల్లులు మంత్రిగారు ఎందుకు తీసుకువస్తున్నారో నాకు అర్థము కావటంలేదు తెలంగాణాలో గాని, ఆంధ్రలోగాని రైతులు యీనాడు ఏమి అనుకుంటున్నారో తెలుసుకొనమని మనవి చేస్తున్నాను ఈ పన్నుల బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తర్వాత నేను నా నియోజవర్గానికి వెళ్ళినాను ఈ పన్నుల గురించే గ్రామగ్రామాన ప్రజలు అడుగుతున్నారు ఇంగ్లీషువారు పెట్టిన పన్నులను యీ ప్రభుత్వం పెడుతున్నది అని మునగాల పరగణా ప్రజలు భావిస్తున్నారు విశాలాంధ్ర ప్రభుత్వంవచ్చి పన్నులు పెంచుతోంది అని ఆంధ్ర ప్రాంతంలో అందరూ భావిస్తున్నారు తమపైన పన్ను పడలేదని తెలంగాణా ప్రజలు సంతోషిస్తున్నారా అంటే లేదు ఇప్పటికే తెలంగాణాలో పన్నులు ఎక్కువగా ఉన్నాయి విశాలాంధ్రవస్తే తెలంగాణాలో పన్నులు తగ్గుతాయని తెలంగాణా ప్రజలు భావించారు విశాలాంధ్రకోసం త్యాగాలు చేశారు విశాలాంధ్రకోసం ఉద్యమాలు నడిపారు వారు విశాలాంధ్రను కోరింది, అందరూ కలిసి ఒకే అసెంబ్లీలో కూర్చుందామని కాదు కృష్ణా గోదావరి డెల్టాలలో ఉన్న భూమి శిస్తును, తెలంగాణా ప్రాంతంలో ఉన్న భూమి శిస్తును పోల్చి చూసుకొని, విశాలాంధ్రవస్తే, తెలంగాణాప్రాంతంలో కూడ కృష్ణా గోదావరి డెల్టాలలో ఉన్న శిస్తును వర్తింపజేస్తారని భావించారు నైజాం నిరంకుశ పరిపాలనలో విధించిన శిస్తును మార్చి, ఆంధ్ర ప్రాంతంలో ఉన్న శిస్తును తెలంగాణాలో కూడ పెడతారనుకొన్నారు ఆంధ్ర ప్రాంతంలోఉన్న సౌకర్యాలు తెలంగాణా ప్రాంతంలో వస్తాయని భావించి ప్రజలు విశాలాంధ్రకోసం పోరాడారు కాని యీనాడు జరుగుతున్నదేమిటి ? ప్రభుత్వం ప్రజల మీద పన్నులు వేయటమే పనిగా పెట్టుకొన్నది ప్రభుత్వం అవలంబిస్తున్న యీ పన్నుల విధానాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు పన్నులభారం తగ్గుతుందనే విశ్వాసం తెలంగాణా ప్రజలలో కనుపించలేదు. రెండు ప్రాంతాల చట్టాలను త్వరలో సమన్వయం చేస్తామని ప్రభుత్వంవారు ఒకవైపున చెబుతున్నారు. రెండోవైపున కొంపలు మునిగిపోతున్నట్లు, పరిస్థితులు తలక్రిందులైపోతున్నట్లు పన్నులను అధికం చేస్తున్నారు పన్నుల విధానాన్ని పూర్తిగామార్చి మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతటికీ ఒకేరకమైన పన్ను వర్తించేటట్లు క్రొత్త పద్ధతులను ఆలోచించడానికి ఒక కమిటీని వేయబోతున్నామని ప్రభుత్వంవారు చెబుతున్నారు ఈలోపల కొంపలు మునిగిపోతున్నట్లు రైతాంగంమీద అన్ని విధాల పన్ను వేసే పద్ధతిని ప్రజలు అంగీకరించరు. దానిని ప్రజలు స్వీకరించరు. దానివల్ల అనర్థకాలు దాపురిస్తాయని మనవి చేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఒక సంవత్సరం అయింది కాబట్టి, తెలంగాణాలో శిస్తు విధానం ఎట్లాఉందో కళా వెంకటరావుగారికి తెలిసేఉంటుంది తెలంగాణాలో ఎకరానికి 18 రు నుంచి 22 రు వరకు మాగాణిశిస్తు ఉన్నది కాని, పంటలు బాగాపండే కృష్ణా గోదావరి డెల్టాలలో 10 రు కు మించి శిస్తు లేదని మంత్రిగారికి కూడ తెలుసు తెలంగాణాలో రైతాంగం ఏ భూములకు రు 20 శిస్తు కడుతున్నారో మంత్రిగారు గ్రహించవలసిందిగా కోరుతున్నాను ఆంధ్రలో 200 ఎకరాలు ఆయకట్టు ఉండి, నీరు గ్యారంటీగా ఉండు చెరువు లను చెరువులుగా ప్రభుత్వం గుర్తించింది కాని తెలంగాణాలో పది ఎకరాలు ఆయకట్టు ఉంటే, అది పి డబ్ల్యు డి చెరువుగా గుర్తించబడుతోంది దానిక్రింద ఒక పంట, రెండు పంటలు అని వ్రాసిఉన్నప్పుడు, దాంట్లో నీరు ఉన్నా, లేకపోయినా, దానిక్రింద పంట పండినా పండకపోయినా తప్పనిసరిగా శిస్తు వసూలుచేసే పద్ధతి తెలంగాణాలో ఉన్నది నీటివనరులు లేని చెరువులు, కుంటల క్రింద సాగయ్యే భూములకు కూడ తప్పనిసరిగా శిస్తు వసూలుచేయటం జరుగుతున్నది. ఎప్పుడో తాతముత్తాతలు వేసుకున్న ఒక కుంటక్రింద పదిఎకరాలు సాగుచేసుకొంటూంటే, దానిని చెరువుక్రింద ఆయకట్టుగా లెక్కవేసి ఈనాటి వరకు శిస్తు వసూలుచేయటం జరుగుతున్నది. ఈ విధంగా నిరంకుశంగా వసూలు చేస్తున్న శిస్తు విధానాన్ని మార్చాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు అందుకే విశాలాంధ్ర కావాలని కోరారు అంతేగాని, శిస్తులమీద శిస్తులువేసి, రైతుల నుంచి పన్ను వసూలుచేయాలని కాదు తెలంగాణా ప్రాంతంలో ఉన్న పన్నుల విధానాన్ని మార్చకుండా ఉండేపద్ధతిని ప్రజలు అంగీకరించరు దానిని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తారనే విషయాన్ని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు పన్ను వేస్తున్నామని మంత్రిగారు అంటున్నారు. ప్రతిపక్షంవారు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకొనేందుకు కొన్ని మార్గాలు సూచించారు. శ్రీ జి యల్లమందారెడ్డిగారు కొన్ని సూచనలు చేశారు ఆదాయం పెంచుకొనుటకు ప్రతిపక్షంవారు చేసిన సూచనలను ప్రభుత్వం ఎందుకు గమనించటంలేదో నాకు అర్థంకాదు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోటానికి రైతాంగంమీద ఇష్టంవచ్చినట్లు పన్నులు విధించటాన్ని ప్రజలు స్వీకరించరు ప్రభుత్వముయొక్క యీ పన్నుల విధానాన్ని ప్రజలు అంగీకరించరు "ప్రజల వోట్లతో మేము గెలిచివచ్చాము, మాకు మెజారిటీ ఉంది" అని అనుకొని, ప్రభుత్వంవారు ప్రతిదానిమీద పన్ను వేస్తే ప్రజలు సహించరు, ఈ విధంగా పన్నులు వేసి రేపు ప్రజలదగ్గరకు వెళ్ళి వోట్లను ఏవిధంగా అడుగుతారు ? ఆ రోజున ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది

బహుశా "మేము తెలంగాణాకు పెద్దమేలు చేశామని" ప్రభుత్వంవారు చెప్పుకోవచ్చును తెలంగాణాలో ఇదివరకు వ్యవసాయఆదాయం పన్ను ఉండేది, అది తీసివేశామని చెప్పుకోవచ్చును ఇట్లా చెప్పినా, ప్రజలు అసలువిషయం గమనించకపోరు వ్యవసాయ ఆదాయం పన్ను తీసివేయటంవల్ల పెద్దరైతులకు లాభం కలుగుతుంది

ప్రభుత్వ ఆదాయం పెంచుకొనేందుకు అనేక మార్గాలున్నాయి అందులో ముఖ్యమైంది వ్యవసాయ ఆదాయంమీద పన్ను వేయటము ఈ వ్యవసాయ ఆదాయంపై పన్నును మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతటికి వర్తింపజేసి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవచ్చును అని మేము అనేక సందర్భాల్లో ప్రభుత్వానికి చెప్పిఉన్నాము వ్యవసాయ ఆదాయంపై పన్ను విధించమని దేశములో ఉన్న ప్రజలుకూడ కోరుతున్నారు చిన్నవాళ్ళమీద భారం పడకుండా, కేవలం పెద్దపెద్ద రైతులపై భారం పడే యీ వ్యవసాయ ఆదాయంపన్నును రద్దుచేయటము, పేదరైతులపైన అనేక రకాలైన పన్నులు విధించడము కష్టపడి భూమి సాగుచేసుకొనే రైతాంగానికి మేలుచేసే పద్ధతి కాదు ఇదివరకు, యుద్ధంరోజుల్లో, యుద్ధానంతరం రోజుల్లోకూడ, నైజాంనవాబు పరిపాలనలో తెలంగాణా ప్రాంతంలో లేవీసిస్టమ్, ఖుష్కరీ సిస్టమ్ అన్న పద్ధతులున్నాయి ఇలాగే, చూసిన ప్రతిదానిమీద పన్ను వేసి, సర్వాధికారాలు, సర్వఆయుధాలు పటేల్ పట్వారీలకు ఇచ్చిన ఆ దురదృష్టకరమైన కాలం మళ్ళీ యీనాడు జ్ఞాపకం వస్తోందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను సర్వార్జి లెక్కలు తయారుచేయమని, వెట్ అసెస్ మెంట్ లెక్కలు తయారుచేయమని, వ్యాపారపంటలమీద పన్ను వేసేదానికి లెక్కలు తయారుచేయమని పటేల్ పట్వారీలకు చెబుతున్నారు ఈ విధంగా సర్వాధికారాలు ఇచ్చి పటేల్ పట్వారీలు రైతాంగాన్ని నలిపి నాశనం చేయటానికి ఎట్లా అవకాశాలు కలుగజేస్తున్నారో మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను ఈ బిల్లు పాస్ అయితే, రైతాంగానికి జరిగేనష్టము చాలాఅపారమైనది దీనివల్ల చాలా తీవ్రమైన పరిణామాలు ఏర్పడతాయి అప్పుడే, గ్రామాధికారులు లెక్కలు తయారుచేస్తున్నారు. ఈమధ్య మా నియోజకవర్గానికి వెళ్ళివచ్చాను "రేపు యీ వ్యాపార పంటల మీద పన్ను వేయబోతున్నారు, ఆ పన్నులు మీరు ఏవిధంగా వసూలుచేస్తారు ?" అని నేను పటేల్ పట్వారీలనడిగితే వారు చెప్పారు : "వెనుక విధించిన రోజుల్లో మేము పంటచూడకుండానే సర్వే నెంబరులో ఏ పైరు వేస్తున్నారు అన్న లెక్కలు తయారుచేశాము" అని. ఏ ఎల్లయ్యకో ఏభయి ఎకరాలు ఉంటే,

ఆ భూమిలో ఏపైరు వేశాడో చూడకుండానే, అక్కడ శెనగవేయటం సాంప్రదాయమని చెప్పి, శనక్కాయ వేయకపోయినా, సగం భూమిలో శనగకాయ వేసినట్లు కాగితంమీద వ్రాస్తారు వీటన్నింటిపైనా రేపు పన్ను వేయబోతున్నారు

ఈ చట్టము ప్యాసు అయిన తరువాత రకరకాల పేర్లతో సాగుచేసినా చేయకపోయినా, అందరికీకలిపి పన్ను విధించబోతున్నారు ఈ పన్ను వసూలు చేయడములో పెద్దపెద్దవాళ్ళు గ్రామాధికార్లకు లంచము యిచ్చి తప్పించుకోటానికి వీలుఉంది వాళ్లు ఎక్కువగ డబ్బు సంపాదించుకోటానికి అవకాశము కలుగుతుంది ఇక పోతే డబ్బులేని పేదరైతులమీదపడి డబ్బు వసూలు చేయటానికి యిది ఒక ఆయుధముగ కన్పిస్తున్నది. ఈ బిల్లుద్వారా గ్రామాధికార్లు భూస్వాముల రక్షకులుగా మారిపోతారని నేను ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాను దీనివల్ల డబ్బు ఉన్నవారిని తప్పించడము, లేనివారిని బాధించడము జరుగుతుందని నా అభిప్రాయము

తరువాత యీ శిస్తు విధానమును గురించి ఒక్క విషయము మనవి చేయదలచుకున్నాను తెలంగాణ ప్రజలు మాత్రము యీ పన్ను కష్టస్థితిలో లేరు. ఇప్పుడు మనకు తెలంగాణపోయి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాతకూడ నేను యిక్కడ తెలంగాణ వాడినిగా మాట్లాడే పరిస్థితులు కల్పించినందుకు నా అసమ్మతిని ప్రకటిస్తూ యీ పన్ను విధానము మాత్రము సరియైనది కాదు గనుక దీనిని కొంచెము జాగ్రత్తగ పరిశీలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ విరమిస్తున్నాను

*శ్రీ బి ఆదినారాయణ (భోగాపురము) · అధ్యక్షా, ఈనాడు మన రెవిన్యూ మంత్రిగారు ప్రతిపాదించిన యీ పన్నుల బిల్లు ప్రభుత్వము చెప్పేది ఒకటి చేసేది మరొకటిమాదిరిగ కన్పిస్తున్నది. ఎవరికైతే పన్ను కట్టుకోగలిగిన అవకాశము, సమర్థత ఉంటుందో, వారిని, వారి పార్టీవారిని విడిచిపెట్టడము, పన్ను కట్టుకోలేనటువంటివారు, నీటి సదుపాయములు లేనటువంటివారు పన్నులు ఎక్కువగ కట్టుకోవడము కన్పిస్తున్నది వారికి, వీరికి పన్నులలో ఎంతో తేడాలు కన్పిస్తున్నవి ప్రభుత్వము Socialistic Pattern of Society ని ఏర్పాటు చేయబోతున్నాము, దానిద్వారా ప్రజలకు ఆర్థిక సమానత్వమును కలుగజేయబోతున్నామని చెబుతున్నారే గాని, యీ బిల్లు ప్రభుత్వము

తరపున ఉన్నపార్టీ ప్రజలకే ఎక్కువ ఉపయోగిస్తుందని నా అభిప్రాయము అంతేగాని యిది పేదరైతాంగానికి మాత్రము ఏ విధముగాను ఉపయోగించదని చెప్పక తప్పదు ఈ పన్ను వేయబోయేముందు రాష్ట్రములో పేద రైతులు ఉంటున్నారుగదా, వారికి ఎంతవరకు నీటి సౌకర్యాలు ఏర్పడి ఉన్నవి, వారికి ఉపయోగముగ ఉండే చెరువులు ఎంతవరకు ఉపయోగిస్తున్నవి వారికి నీరు సరిగా సప్లయి అవుతున్నదా, పంటలు సరిగా పండుతున్నవా లేదా అనే విషయములు ముందుగా ప్రభుత్వము దర్యాప్తు చేసినట్లు కన్పించదు ఆ విషయములు ప్రభుత్వము విచారించి యున్నట్లయితే, యిలాంటి బిల్లు తయారుచేసి ఉండరు రాష్ట్రములో చాలాచోట్లలో Minor Irrigation Schemes అన్నీ యిప్పటివరకు ఏలాంటి మరమ్మతులు లేకుండా ఉన్నవి ఇదివరకు ఉంటున్న పాత కాలవలకు రిపేరుకాక అదేరీతిలో ఉంచబడినవి పోనీ ప్రభుత్వోద్యోగస్థులు అయినా ఆయాచోట్లకు వెళ్ళి, యీ చెరువులు బాగాలేవు, కాలువలు బాగాలేవు, వీటినన్నింటినీ వెంటనే మరమ్మతు చేయవలసి యున్నదని ఎప్పుడైనా పై అధికార్లకు రిపోర్టు పంపించి యున్నారా? పంపియుంటే ఇవి ఎందుకు బాగుచేయరు? పోనీ రైతులైనా వెళ్ళి అడిగితే, "వాటితో మాకు సంబంధములేదు, చెరువులు ఎస్టేటు గ్రామాలలోనివి కనుక, అవి ఎస్టేటువారే బాగుచేయించాలి" అని చెప్పడము జరిగింది ఇక estate వారి వద్దకు వెళ్ళి అడిగితే, "అవి ప్రభుత్వము స్వాధీనము లోనికి వెళ్ళినవి, వాటి రిపేరు ప్రభుత్వమే చేయించాలి, వాటితో మాకు యికమీదట సంబంధములేదు" అని అన్నారు మాకు సంబంధము లేదని వారు, మాకు సంబంధము లేదని వీరు చెబుతూంటే, యిక యివి బాగుచేసేది, ఎవరు? ఎప్పుడు చేస్తారు? అనేది తెలియజేయాలని అంటున్నాను ఈ నాటివరకుకూడ చెరువులుగాని, కాలవలుగాని మరమ్మతు చేయకుండా ప్రభుత్వము ఏ చర్య తీసుకోకుండా రైతులకు నీటి సౌకర్యము లేకుండా చేస్తే, వారు ఏ విధముగ పంటలు పండించుకోగలరని ప్రభుత్వము ఆశిస్తున్నది? పంటలు పండకపోతే, వారికి ఏలాంటి యిబ్బందులు ఉంటాయో ప్రభుత్వము ఒక్కసారి అయినా యోచించినారా అని అడుగుతున్నాను ఏనాడో ఎప్పుడో కొద్దిగా మరమ్మతులు చేసి ఉంటే, ఆ మరమ్మతు ఎంతకాలము ఉండగలదు? అప్పుడప్పుడు మరమ్మతులు చేయిస్తూ, ప్రభుత్వోద్యోగస్థుల అజమాయిషీ వుంటే, యీ నీటివసర్లు సరిగాఉంటే పంటలు పండటానికి వీలుగా ఉంటుంది. అది చేయకపోతే, పంటలు పండవు ఏకొద్ది రిపేరుఅయినా చేయించడమునకు ప్రభుత్వము ఆదేశిస్తే, ఆ కొద్దిలోనైనా, కంట్రాక్టర్ల జేబులు, ఉద్యోగస్థుల జేబులు నింపుకోవడము తప్ప. రిపేరు సరిగా

చేయించ లేదనిమాత్రం నేను గట్టిగా చెబుతున్నాను ప్రభుత్వము యిచ్చే కొద్ది డబ్బు అయినా ఈ రిపేర్లకు సద్వినియోగపరిస్తే, కొంతవరకైనా రైతులకు నీటి వసతులు కలిగి పంటలకు ఆధారభూతముగ ఉంటాయి అది జరగక పోవడము చాలా విచారకరం గత సంవత్సరము రెండువందల ఎకరాలు ఆయకట్టుక్రింద భూములకు శిస్తు లేదని, మినహాయింపు చేస్తామని అన్నారు కాని యీ సంవత్సరము చూస్తే, ఒక్క ఎకరము దున్నుకుని సాగుచేసుకునే వాటికికూడ పన్ను మినహాయింపు లేదని చెప్పడము విచారకరముగా ఉన్నది Opposition పార్టీవారు యీ పన్ను వేయనక్కరలేదని చెబుతున్నారు కాని, నేను అందుకు సమ్మతించను పన్నులు వేయవలసిందే, వద్దని అనను గాని, యీ పన్ను ఎవరిమీద వేయాలి, ఎవరిమీద వేయకూడదు, అనేదే ప్రశ్న పోనీ వేసినపన్ను అయినా ప్రభుత్వము రైతులయొక్క ఉపయోగము కొరకు, నీటి సౌకర్యాలకొరకు అయినా సద్వినియోగ పరుస్తున్నదా అనేది ప్రభుత్వం కొద్దిగా ఆలోచించాలని అంటున్నాను ఇటీవల గౌ॥ గౌతు లచ్చన్నగారు మా శ్రీకాకుళం జిల్లా వైపుకు పర్యటనకువచ్చి ఎవరెవరికి అయితే నీటి వనర్లు కల్పించనిచోట్లు ఉంటాయో, ఎవరెవరికి అయితే నీటిసప్లయి లేకుండ చెరువులుగాని, కాలువలుగాని ఉపయోగము లేకుండా ఉన్నాయో, వారందరుకూడ ప్రభుత్వానికి యీ నీటి తీరువ పన్ను కట్టనక్కర లేదు, అలాంటిది వేస్తే, గట్టిగా ధిక్కరించండి అని ఆయన చెప్పడము జరిగింది ఈ విషయములో మేము ఆయనయొక్క అభిప్రాయముతో ఏకీభవించక తప్పదు. ఈనాడు ప్రభుత్వము చేయించవలసినవి చిన్న చిన్న చెరువు మరమ్మతులు, Minor Irrigation Schemes, కాలవల మరమ్మతులు వగైరాలు చాలా ఉన్నవి. కనీసము యీ చిన్నచిన్న పనులకైనా ప్రభుత్వము శ్రద్ధ తీసుకుని చేయించిన తరువాతనైనా యీ పన్ను విధింపు ఆరంభించినట్లయితే బాగా ఉండేది ఇంతేకాకుండా కీ॥ శే॥ ప్రకాశంపంతులుగారి ప్రభుత్వ హయాములో పదిరూపాయలులోపు శిస్తు కట్టేవారికి శిస్తు మినహాయిస్తామని అన్నారు. ఈ రోజున ఆ ప్రకటన ఏమైపోయిందో కన్పించదు ఆ వాగ్దానము యీనాటి ప్రభుత్వము పాటించుచున్నట్లు కన్పించదు దీనినిబట్టి ప్రభుత్వవిధానము ఎట్లా ఉన్నదో తెలుస్తున్నది. పర్యటన సందర్భంలో platforms మీద ప్రజలకు ఒకటి చెప్పి యిక్కడికివచ్చి దానిని కార్యరూపములో పెట్టకుండా వేరొకటి అమలుపరచడము జరుగుతూండడము చాలా విచారకరం. ప్రభుత్వము ఒకప్పుడు చేసిన వాగ్దానము చెల్లించలేకపోతే, అది ప్రభుత్వ మనిపించుకోదని, అది ప్రజలు గుర్తిస్తారని హెచ్చరిస్తున్నాను. కాని నేను ఒక్క విషయము

మాత్రము ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. ఈ పన్నుతోమాత్రము నీటి సౌకర్యాలు లేనటువంటి రైతులకు ఎలాటి సంబంధము లేదు ఒకవేళ ప్రభుత్వము వేసినను, వారు కట్టుకోలేని పరిస్థితులలో ఉన్నారు దీనిని గట్టిగా ప్రతిఘటిస్తారని హెచ్చరిస్తున్నాను రైతులకు నీటివసర్లు ఏర్పాటుచేసిన తరువాతనే యీ పన్ను వేయండి అని నేను గట్టిగా ప్రభుత్వానికి చెప్పుతున్నాను ఏ నీటి వసతులుకూడ కల్పించకుండా పన్నులు వేయడము అన్యాయము, ప్రభుత్వోద్యోగస్థులు రైతులకు నీటి వసతులు కలుగజేసే విషయములుగాని, ఎరువులు వగైరాలు సప్లయి చేయడములోగాని, ఏ విధముగాను తోడ్పడడములేదు దీనికి కారణము ఏమో నేను ప్రభుత్వదృష్టికి తేదలచుకున్నాను. నీటివసతులు కలుగజేయటానికి ఏ రైతులు అయినా పిటిషనులు తీసుకుని అధికార్లవద్దకుపోతే, వాటిని చూచి విచారించేవారు లేకపోగా, పోనీ ఎవరితోనైనా చెప్పుకుంటే వారు, మాకు ప్రభుత్వమువారు జీపులు గాని, కార్లు గాని సప్లయి చేయలేదు అందువల్ల మేము ఆ చోట్లు అన్నీ పరిశీలించి రిపోర్టు పంపలేక పోతున్నాము అని చెబుతారు ఇదిగాక ఇంకా ఎక్కువగా బాధపడుతూఉన్న రైతులు వెళ్ళి "ఇదుగో, యిక్కడ గండిపడింది, నీరు అంతా పోతున్నది, యిది వచ్చి బాగుచేయండి" అని కోరితే "అవి అన్నీవచ్చి చూడటానికి, మా వద్ద ప్రయాణపు ఖర్చులకు డబ్బులేదు, మాకు యిచ్చే జీతాలే మాకు చాలడములేదు. పైగా ప్రమోషనులు లేవు, అందువల్ల మేము ఇప్పుడు వాటిని వచ్చిచూసే అవకాశములేదు తరువాత ఎప్పుడో మాకు తీరికఅయినప్పుడు వచ్చిచూస్తాము, పొండి" అని జవాబు చెబుతున్నారు పోనీ, యిక్కడ ప్రభుత్వము వద్దకువచ్చి చెప్పుకుంటే, "మాకు ప్రస్తుతము డబ్బులేదు, డబ్బు వచ్చినప్పుడు, ఆ మరమ్మతులు take up చేస్తామని" అంటారు అక్కడ స్థానిక ఉద్యోగస్థులు ఆ విధముగా చెప్పితే, యిక్కడ ప్రభుత్వమువారు యీ విధముగ చెప్పితే, వీరి యిద్దరిమధ్య యిలాంటి వైరుధ్యం ఎందువల్ల కలిగినదో మాకు అర్థము కావడములేదు ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం స్థానికోద్యోగస్థులకు సరియైన orders పంపి, యీ చిన్న చిన్న **Minor Irrigation Schemes**, చెరువుల మరమ్మతు, కాలవల మరమ్మతులు చేయించి, "ఇదుగో, మీకు యీ పనులు చేయించి, నీటివసతులు ఏర్పాటు చేశాము, పన్నులు యివ్వండి" అని అడిగితే, అప్పుడు పేదరైతు అయినా పంటలు పండించుకోగలడు పన్ను యివ్వటానికి అశ్రద్ధ చేయడు ఇంకను హెచ్చుగా వేసినను కట్టుకునేశక్తి వస్తుందని ప్రభుత్వము గుర్తించాలి. కాని యింతవరకు అలాంటి పరిస్థితి అక్కడ మా జిల్లాలోలేదు గనుక, యీ బిల్లును మేము బలపరచలేక పోతున్నాము. ఈ విధముగ మాట్లాడవలసి వచ్చినందులకు నేను విచారపడుతున్నాను.

శ్రీ కె రామచంద్రారెడ్డి (రామన్నపేట). అధ్యక్షా, ఈ బిల్లు సెలెక్టు కమిటీలో చర్చించబడి, తిరిగి యిక్కడ సభముందు ప్రవేశపెట్టబడింది అయితే సెలెక్టు కమిటీవారు ఏదో ఒకటి, రెండు మార్పులే చేశారు కాని, యీ బిల్లు యథాతథంగానే తిరిగివచ్చినట్లు భావించాల్సి ఉన్నది దీనినిబట్టి సెలెక్టుకమిటీ వారు దీనిలో ఏమార్పుకూడా చేయనట్లే ఈ పన్ను ప్రధానంగా కేవలము వ్యవసాయవృత్తే జీవనాధారముగ చేసుకుని పొట్టపోసుకునేవారిమీద విపరీతముగ పడడము అవుతున్నది. దీనివల్ల జరగబోయేది ఏమిటంటే పన్నులు యివ్వగలిగిన వారివద్దనుంచి వసూలులేకుండా వదిలివేయడము, ఇవ్వలేని పేద రైతాంగము నెత్తిన వేసి రుద్ది బాధించి వసూలుచేయడము జరగబోతున్నది ఉదాహరణకు, మన భారతదేశములో కేంద్రప్రభుత్వము తరఫున వసూలుచేయ వలసిన Income-tax ప్రతి సంవత్సరం సుమారు మూడువందల కోట్ల రూపాయలు వసూలు కాకపోవడము కన్పిస్తున్నది అంటే పలుకుబడిగల పెద్దలు ఎగవేస్తున్నారు, ఎగవేస్తూంటే, ప్రభుత్వము వారిని ఏమి చేయలేక బకాయిగా వుంచియున్నారు అందులో మనరాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన వాటాగూడ వసూలుకాకుండ పోతున్నదని చెప్పక తప్పదు ఈ బిల్లుయొక్క వ్యవహారము కూడ అంతెగానే ఉండబోతున్నదని నా అభిప్రాయము పలుకుబడిగల రైతాంగము ఏదోవిధముగ తప్పించుకోటానికి అస్కారము ఉన్నది ఇకపోతే పేద రైతాంగముమీద వేస్తే, వారు యివ్వకతప్పించుకోలేరు గనుక, వారివద్ద నుంచి మాత్రము మన ప్రభుత్వము వసూలు జరుపుతుంది ఇవ్వగలిగినవారు తప్పించుకొని పోతూంటే, వారిని వదిలివేసి, యివ్వలేని వారినుండి వసూలు చేయడము న్యాయమా అని అడుగుతున్నాను. అవిధముగ జరగకుండ ప్రభుత్వం తగు జాగ్రత్తతో గట్టిచర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను ఇప్పుడు యీ బిల్లును ప్రవేశపెట్టేముందు ప్రధానంగా తెలంగాణ ప్రజలు, ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది, యిక్కడ మనకు పన్నులు ఎక్కువగా ఉన్నవి. ఆంధ్రప్రదేశ్ ఏర్పడితే, ఆంధ్రలో పన్నులు తక్కువగా ఉన్నవి గాన, మనకు గూడ పన్నులు వారితోబాటు తక్కువ చేస్తారు, పన్నులు తగ్గిపోతాయని" ఆశించారు కాని ఇది యీ విధముగ జరగడములేదు. "తెలంగాణలో పన్నులు ప్రస్తుతము ముట్టుకోము. కాని ఆంధ్రలో ప్రస్తుతము హెచ్చిస్తాము" అని చెప్పి తదమ గుణ్యాముగ యీ బిల్లును తీసుకునివచ్చారు. దీనికి కారణము ఏమిటని అడిగితే, "మేము ఆంధ్రకు, తెలంగాణకు మధ్యఉన్న పన్నుల తేడాలను సమన్వయపరచటానికి ఒక కమిటీని వేయబోతాము, ఆ కమిటీ ఏర్పాటు అయి, విచారణ చేసిన తరువాత, దానిమీద బిల్లును ప్రవేశపెట్టేటప్పుడు ఆలోచిస్తామని" ప్రభుత్వం

తరఫున మంత్రిగారు సెలవిచ్చారు కాని దీనివల్ల "పన్ను తగ్గించేమాట కల్ల" అని స్పష్టమవుతున్నది ఎందుకంటే తక్కువ వున్నచోట ఎక్కువ చేస్తున్నారు యిక్కడా అక్కడా ఒకటే ఖానూన్ చేయవచ్చు, తెలంగాణాలో నీటి guarantee చాలా తక్కువ ఇక్కడ సేద్యంచేసే భూములు 14 6% మాత్రమే ఆంధ్రలో 30 6% సేద్యమవుతూంది తెలంగాణాలో రైతు స్వయముగా కష్టపడి ఏర్పరచుకున్న ఏతము, బొంద, గుడిక, కోలు, ప్రైవేటు కాలువల పైనకూడా నైజాము ప్రభుత్వము విపరీతమయిన పన్నులభారం వేసినది ఎకరానికి ఏక్ ఫసలా, ఒక కాలువ చేయడానికి రు 18–4–0 చొప్పున వుంది వాటిని తగ్గించాలనే ప్రజాఉద్యమం నైజాము కాలంనుంచీ వున్నది ప్రభుత్వం డబ్బు ఖర్చుపెట్టి నీటిసరఫరా చేసిన భూములపైననే పన్నులు వేయాలిగాని, రైతు తన కష్టంద్వారా ఏర్పరచుకున్న ఏతం, గుడిక, కోలు, బొంద, ప్రైవేటుకాలువలద్వారా సాగవుతున్న భూములపై వేయకూడదనీ ఎన్ని సార్లు ఆందోళన జరిగినప్పటికీ తెలంగాణాలో ఆ విధముగానే continue చేస్తు న్నారు కాబట్టి కనీసం వాటిని ఒక Ordinance ద్వారా అపుచేయడానికయినా పూనుకోవడంలేదు ఎక్కువ assessment వేయడానికి 8 మాసాలు నీరు వినియోగించినదానికే అదనపుపన్ను వేస్తామని యీబిల్లులో చెప్పారు మంచిదే ఆవిధంగా చూచినా యిక్కడున్న చెరువులు, గుంటలు, ప్రకృతిమీద ఆధారపడి వర్షాలుపడితే నిండవలసినవేగానీ నీటి ఆధారానికి పెద్దపెద్ద నదులు లేవు. చెరువులోకి ఒకరోజు నీరువస్తే రైతు ఒకరోజు నీరు తీసుకుంటే సగంపన్ను వేస్తారు. ఒక రోజుకంటె ఎక్కువ వున్నప్పటికీ పూర్తిపన్ను అంటకడతారు. అలాంటిపద్ధతి యిక్కడ వుంది ఇవన్నీ గమనంలోకి తీసుకుని కనీసం రైతులు కష్టపడి చేసుకున్నవాటికి ఎకరానికి 18, 20; 22, 16; 15 రూపాయలు వేయకుండా ఆపుచేసి ప్రభుత్వం మరమ్మతులు చేసి guarantee గా నీటిసప్లయి చేస్తేనే వాటికి పన్నులు వేయాలి, వేయవద్దని కోరడంలేదు. ఇది న్యాయమైన కోరిక. ఇది గత 30 ఏళ్ళనుంచీ చెప్పిన విషయమేగాని క్రొత్తదికాదు ఈలాంటిపన్ను వేయకూడదని చెప్పినా కాంగ్రెసుప్రభుత్వం పదిసంవత్సరాల నుండి పరిపాలిస్తున్నా కనీసం యీ పన్నులను మానలేకుండా పోయింది. ఆందోళన చేయగా చేయగా గత రెండు సంవత్సరాలనుంచి ఎకరానికి 5 రూపాయల కంటే ఎక్కువ వసూలు చేయవద్దని హైదరాబాదు ప్రభుత్వం వుండగా ఉత్తరువులు జారీ చేయబడ్డాయి. ఆ విధంగా వసూలు చేయబడు తున్నవి. ఖుష్కీదారుకు మెట్టకు ఎకరానికి రు. 0–8–0 చొప్పున వేస్తే న్యాయం గాని. 5 రూపాయలు తీసుకోకూడదని, రైతాంగం కోరింది. ఈ పంద

ర్భంలో యీ పన్నులను గురించి ప్రజలు యేమనుకుంటున్నారో చెప్పడం అవసరం "ఇది పన్నుల ప్రభుత్వంగాని, ప్రజా ప్రభుత్వం కాదు దినదినం మోయరాని పన్నుల భారాన్ని ప్రజానీకంమీద మోపుతున్నారు ఇది పన్నుల ప్రభుత్వముగా మారిపోతున్నది" అని ప్రజలనుకొంటున్నారు "కదిత్తే పన్ను, మెదిత్తే పన్ను, కూర్చుంటే పన్ను, నిద్రపోతే పన్ను, అన్నిటికీ పన్ను ఇక జుట్టుపన్ను ఒకటే మిగిలిపోయింది" అని కూడా ప్రజలనుకుంటున్నారు తెలంగాణాలోని హెచ్చుగావున్న పన్నులను తగ్గించకపోవడం, ఇతర ప్రాంతాలలో హెచ్చు చేయడం చూస్తే వారు చెప్పుకొంటున్న పన్నుల విధానం సమన్వయం చేయడానికి మూడు నాలుగేండ్లు పడుతుందనే ధోరణి యీ బిల్లులో ప్రతిబింబిస్తుంది తెలంగాణా ప్రజానీకంమీద పన్నులభారం అధికంగా వుంది రైతులు స్వయముగా కష్టపడి నీటి వనరులు కల్పించుకున్న భూములపై పన్ను మినహాయిస్తూ ఉత్తరువులు జారీచేయడం అవసరం ఈ పన్నులను సమన్వయం చేసేటప్పుడు యీ ఎక్కువ పన్నుల భారాన్ని తగ్గించడానికి పూనుకుంటారని ఆశిస్తున్నాను. తప్పకుండా విచారిస్తారనే విశ్వాసం నాకుంది ఇక ఎక్కువ సమయము తీసుకోకుండా ముగిస్తున్నాను

*శ్రీ యం నాగిరెడ్డి (మాచర్ల) · అధ్యక్షా, విమర్శలు ఎక్కువయినా యని మంత్రిగారన్నారు పన్నుల విషయంలో అటువైపు వారికీ యిటువైపు వారికీగల తేడా యేమంటే, అటువైపు వారు, "హృదయపూర్వకంగా బల పరుస్తున్నాను" అని మొదలుపెట్టి "ఇదిమట్టుకు వద్దు" అని చెబుతారు, లోపల ఒకటి బయట యింకొకటి ఎందుకని

శ్రీ కె వెంకటరావు అందరూ కలిపి పైకి చెబితే సరిపోతుంది, లోపట యేమీ ఉండక్కరలేదని వారి ఉద్దేశ్యము

శ్రీ యం నాగిరెడ్డి : హృదయ పూర్వకంగా బలపరుస్తున్నానని వ్యతిరేకంగా మాట్లాడడం యెందుకు ? ఉన్నవిషయమే మాట్లాడతాను. ప్రజలకు అనుకూలంగా వుంది కాబట్టి యీ బిల్లును వ్యతిరేకిస్తున్నాను రోజు రోజుకూ పన్నులు విపరీతంగా పెరిగిపోతున్నాయనేది మనం చూస్తున్నాం, ఒకవైపున పంటలు పోతున్నాయి అనీ కరువు పరిస్థితులు యేర్పడ్డాయనీ ఆలోచిస్తున్నాము ప్రభుత్వం కూడా అంగీకరించింది. రెండోవైపు పన్నులను పెంచివేస్తున్నారు 1955వ సంవత్సరంలో ఆంధ్రశాసన సభకు యెన్నికలయిన తరువాత

ఈ రెండుమూడు సంవత్సరాలలో మనిషికి "32 పండ్లు" ఉంటే అంతకుమించిన పన్నులు అన్నిరకాలవీ వేయబడ్డాయని స్పష్టంగా కనబడుతున్నది అభివృద్ధి పన్ను అన్నారు, నీటి తీరువ పన్ను అన్నారు ఇనాములన్నీ రైత్వారీ చేశామని నీటిపన్ను పెంచారు, surcharge పన్నులన్నారు, standardization of assessment క్రింద కొన్నిచోట్ల తరం తక్కువ వుందని తరం ఎక్కువ వేశారు ఇది కాక శెస్సులు పెంచేశారు. ఇదికాక కేంద్రప్రభుత్వం రైలుచార్జీలను పెంచింది, పంచదారధర ఎక్కువచేసింది పోస్టు కవర్ల ఖరీదులు పెంచింది ఈవిధంగా సామాన్యమైన ప్రజలందరిమీద ఈ రెండు మూడేండ్లలో ఎన్నోరకాల పన్నులు పడ్డాయి ఆంధ్రలో తెలంగాణా సంలీనం కాకముందు, "ఈపన్నుల విధానంలో అనేకరకాలయిన తేడాలున్నాయి, వీటన్నిటినీ సమన్వయం చేసుకోవలసిన అవసరం వుంది అదివరకు fuedal విధానంవున్న తెలంగాణా ప్రాంతంలో జమీందార్లు తమ యిష్టంవచ్చినట్లు పన్నులను వసూలు చేస్తున్నారు. వాటిని సమన్వయం చేసుకోవాలి" అన్నారు కాని తెలంగాణాలో పన్నులభారం తగ్గించలేదు. సరికదా అక్కడికంటె తక్కువగా వున్నచోట పన్నులను పెంచారు సమానత్వం పేరుతో హెచ్చుగా వున్నచోట్ల పన్ను తగ్గించుటకుబదులు తక్కువగా వున్న చోట పన్నులనుమాత్రం పెంచి హెచ్చుగా వున్నచోట తగ్గించడం మానివేశారు. ఈ విధమైన సమానత్వాన్ని తీసుకువస్తున్నారు ఈ నీటితీరువను 1955 వ సంవత్సరంలో ఆంధ్ర శాసనసభలో రూపాయికి 0-3-0 చొప్పున పెంచినప్పుడు నేను దానిని తగ్గించాలని అన్నప్పటికీ "deficit budget కాబట్టి యింతవరకు ఆమోదించాలి" అని తాత్కాలిక మొక్కుబడిగా pass చేయించుకోడంకూడా జరిగింది ఇక్కడకు వచ్చిన తరువాత సమన్వయం చేస్తారనుకున్నాను కాని మళ్ళా రు 0-3-0 నుంచి రు 0-6-0 కు పెంచారు గోదావరి, కృష్ణా డెల్టా క్రింద వున్న మాగాణిని మినహాయిస్తే ప్రభుత్వపు లెక్కల ప్రకారము ఆంధ్ర ప్రదేశ్‌లో ½ వంతు చెరువులక్రింద, ఊట కాలువల క్రింద, బోదెలక్రింద సాగవుతున్నదని తెలుస్తున్నది విపరీతమైన ఖర్చులుపెట్టి బలాలు పెడితేతప్ప అవి పండవు రెండు మూడు సంవత్సరాలకు ఒకసారికూడా నిండనట్టి చెరువులక్రింద మాగాణీలున్నాయని ప్రభుత్వానికి కూడా తెలుసును. Select Committee లో దీనిని చర్చించారని తెలుస్తున్నది జీవనదులనుండికాక వర్షాకాలంలో మాత్రమే నీరువచ్చే చెరువు లున్నాయి అచ్చటిభూములు రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే పండుతాయని శ్రీ రాజగోపాలనాయుడుగారు చెప్పారు. శ్రీ శేషాద్రిగారుకూడా ఆ విషయమే చెప్పారు. ప్రభుత్వపక్షంవారు చాలమంది ఆ విషయమే చెప్పుచున్నారు.

అటువంటివాటి క్రింద ఎల్లప్పుడు పంట పండదు ఏ రెండు మూడు సంవత్సరాలకో ఒక్కసారి పండుతుంది వాటికి ఎక్కువ ఖర్చు పెట్టాలి. 2, 3 సంవత్సరాలకు ఒక పర్యాయము పండుతుంది కనుక వాటిపైనా మినహాయించటానికి ప్రభుత్వము పూనుకోవాలి వాగుచాలో, నదిచాలో వుంటేతప్ప నీరురాని చెఱువులక్రింద కేవలం వర్షంవలన కూడా నీరురాని చెఱువులక్రింద, పంటలు పండవని ప్రభుత్వదృష్టికి తెచ్చినప్పటికినీ వాటిని మినహాయించకుండా rain-fed tanks అని తీసివేయటం సరైనదికాదు

జీవనదులు కానివి కొన్ని వున్నవి మా తాలూకాలో, మావూరి ప్రక్కనే నల్లవాగు అనే నది వున్నది అట్లాగే గోలివాగు, యింకా చిన్న చిన్న నదులు వున్నవి ఒక్కొక్కదాని క్రింద 10, 15 ఎకరాల మాగాణి భూమి వుంది అక్కడ పంటపండకపోయినా 'మాగాణి' చేసుకోవటానికి ఒక కారణం వుంది ప్రతిసంవత్సరం నీటితీరువ దరఖాస్తు, నెంబరు 6 దరఖాస్తులను కరణం, మునసబుల వద్దకువెళ్ళి ఇవ్వాలి అక్కడ వారు 2, 3 రూ॥ లు మామూలు అడగడం, ఇవ్వకపోతే in time లో రాలేదని నీటి తీరువమీద పెనాల్టివేయటం జరుగుతున్నది ఈ బాధలన్నీ పడలేక చిన్నవాగుల క్రిందవున్నా 'మాగాణి' కావాలని వారు ఆందోళనచేసిన ఫలితంగా ఒక్కొక్క వాగుక్రింద, 10, 15 ఎకరాల మాగాణి ఏర్పడింది కనుక ఈ సందర్భములో వాటినికూడా మినహాయించవలసిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను ఈ సంవత్సరం పలనాడు, వినుకొండ మెట్టతాలూకాలను చూస్తే మాగాణీలుగా, wet ఆయకట్టుగా నదిక్రింద చేరి వున్నప్పటికి వర్షాలు లేక అవి పండలేదు వేసిన నాట్లు ఎండిపోయాయి. కృష్ణ, గోదావరి డెల్టాలలో వుండి ఆ నదులనుండి వచ్చే కాలువలక్రింద పర్మనెంట్ ఆయకట్టుగల వాటిలో పండుతాయని ఆలోచించినా అర్థంవుంది కాని వర్షంవస్తే పారేనదులనుండి నీరువచ్చే చెరువులక్రింద, non-perennial rivers క్రిందగల మాగాణిలను కూడా మినహాయించకుండా, ఏ తారతమ్యము ఆలోచించక అన్నిటిమీద ఈ పన్ను వేయటం అనేది న్యాయముగా లేదు వీటిని మినహాయించవలసిన అవసరం వుంది కనుకనే మేము ఈ సవరణ ఇచ్చాము కేవలము ఈ non-perennial rivers, rain-fed tanks కాకుండా జీవనదులనుండి నీరురాని కాలువలక్రింద ఉన్నవాటిని కూడా మినహాయించవలసిన అవసరమున్నదని ప్రభుత్వదృష్టికి తీసుకు వస్తున్నాను మిర్చి, వేరుశనగ, పసుపు మొదలైన వ్యాపార పంటలపై పన్ను, సర్చార్జి పన్ను, ఈ రకముగా అనేక విధములైన పన్నులు వేస్తున్నారు 1955 లో

గోపాలరెడ్డిగారు ఆంధ్రరాష్ట్రములో ఈ సర్చార్జి బిల్లును ప్రవేశపెడుతూ "మనకు నూతనముగా ఆంధ్రరాష్ట్రము వచ్చింది మనము కష్టాలలోవున్నాము కనుక ఈ ఒక్క సంవత్సరానికి ఈ బిల్లు తెస్తున్నాము ఈ ఒక్కసంవత్సరానికి మీరంతా ఆమోదించండి" అని చెప్పారు

శ్రీ కె వెంకటరావు అధ్యక్షా! గౌరవసభ్యులు ఆనాడు ఆమోదించారా?

శ్రీ యమ్ నాగిరెడ్డి మరల ఈరోజు తెచ్చారు ఎవరికి ఎక్కువ, ఎవరిక తక్కువ వేయాలో ఆలోచించకుండా సామాన్య ప్రజానీకముపై ఈ సంవత్సరములో అభివృద్ధిపన్ను పేరుతో, wet assessment పేరుతో, సర్చార్జి పేరుతో, ఈనాములను రైతువారిగా మార్చామనేపేరుతో, సెస్‌లు పెంచామనే పేరుతో, standardization of assessment అనేపేరుతో, వ్యాపారపంటలనే పేరుతో, అనేకరకమైన పన్నులు మన ప్రభుత్వం వేసింది తుంగభద్ర హైలెవెల్ ఛానల్ క్రింద కడప-కర్నూలు కాలువక్రింద, నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద కొత్తగా మాగాణిఅయ్యే భూములపై ఎకరానికి అభివృద్ధిపన్ను 30, 40 రు పడేటట్లు బిల్లు పాస్‌చేశాము వాటికి రేట్లు నిర్ణయించాము. మాగాణి ఎకరానికి రు 15-0-0 లు డ్రై ఇర్రిగేషన్ ఎకరానికి రు 10-0-0, డబుల్ క్రాప్స్‌కు రు 22-8-0 అని అభివృద్ధిపన్నుతోపాటే రేట్లు నిర్ణయించాము ఎక్కడ ఎక్కువవుందో అక్కడ అది అట్లాగేవుంది, ఎక్కడ తక్కువవున్నదో అక్కడ ఈ wet assessment పెరగాలి అనటం న్యాయముకాదు. కళా వెంకటరావుగారు నందికొండ ప్రాంతమును చూచేవుంటారు. నాల్గుఎకరాల భూమిలో ఉత్తరమువైపుగల భూమి దక్షిణభాగానికి 5, 6 అడుగుల మెట్ట పల్లములుగా ఉంటుంది దానిని చదును చేయాలంటే, మాగాణి చేయాలంటే 300 రు. ఖర్చుపెట్టాలి. అభివృద్ధిపన్ను 20 ఏండ్లలో రు 0-8-0 వడ్డీ చొప్పున ప్రభుత్వానికి చెల్లిస్తూ ఇదిగాక ఎకరానికి రు 10 శిస్తు కట్టాలి. ఇంకా నీటి తీరువ, standardization అనేదానితో కొంత ఈ విధంగా అనేకరకాలైన పన్నులు వేస్తున్నారు. ఇక జుట్టుమీద కూడా వేస్తే రు. 0-2-0 ఇచ్చి బోడి గుండు చేయించుకోవలసి వస్తుందేమో!

శ్రీ కె. వెంకటరావు : ఆ యత్నం లేకుండానే అయినదిలెండి.

శ్రీ యమ్ నాగిరెడ్డి మంత్రిగారికి లేకపోయి వుండవచ్చు కాని ఈ రకముగా అనేకపన్నులు విధిస్తే ప్రజలు ఈనాడు వాటిని భరించేస్థితిలో లేరు దానికి కళా వెంకటరావుగారు '1955 లో మేము పెద్ద మెజారిటీతో వచ్చాము, పన్ను వేయమని ప్రజలే ఆమోదించారు' అని argue చేస్తారు ఆరోజే "ప త్తిమీద వేస్తాము వేరుశనగమీద వేస్తాము పసుపుమీద చెఱకుమీద వేస్తాము నీటితీరువ పెంచుతాము, సెస్‌లు పెంచుతాము, మీరుమాకు ఓటు ఇవ్వండి" అని చెబితే ప్రజలు ఓట్లు ఇచ్చేవారో లేదో స్పష్టంగా తెలిసివుండేది. వారు చెప్పినదే గీటురాయి అయితే, ఎన్నికలతరువాత జరిగిన మూడునాల్గు 'బై ఎలక్షన్స్‌లో' ఈ పన్నులను అంగీకరిస్తున్నదీ లేనిదీ ప్రజలు ప్రభుత్వదృష్టికి తెచ్చారు అందు వలన ప్రభుత్వం దీనిని బాగా ఆలోచించాలని కోరుతున్నాను

*శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) అధ్యక్షా, ఈ పన్నుల బిల్లును, దీనితోపాటు ఇంకా రెండు బిల్లులనుకూడా మేము వ్యతిరేకించకతప్పదు సెలక్టు కమిటీలో ప్రభుత్వానికి ఆదాయం రావటానికి ఏవైనా సూచనలు చేసినా వివరాలు సావకాశంగా చెప్పినా అంగీకరించనట్లు సెలక్టు కమిటీ రిపోర్టువల్ల తెలుస్తున్నది ల్యాండ్ రెవిన్యూ అంతా ఒక 'జంగిల్ లా' క్రింద వుంది వివిధ ప్రాంతాలలో వివిధ పేర్లతో వివిధ రేట్లు వుంటున్నవి ఈ 'అడవి' నుండి బైట పడటం ఒక్క కరణములకే సాధ్యమవుతుంది ఈ అడవిలో ప్రవేశించిన రైతాంగమును తగినరీతిగా బాధించటం గ్రామ కరణములకు అలవాటు అయినది. స్వాతంత్ర్యంవచ్చి 10 సంవత్సరాలు అయినప్పటికి Estates Abolition Act తెచ్చిన తరువాత కూడా land revenue ప్రజలకు అనేక విధాలుగా నష్టం కల్గిస్తున్నప్పుడు ఎవరు ఎంత పన్ను కట్టుకోవాలనేది ప్రజలకు అర్థమయ్యే రీతిగా, simplify చేసేదానికి చట్టం తీసుకురావటం లేదు. అదనపు పన్నులను వేసి, ఈ అడవిని గాఢాంధకారము చేసేదిగా ఈ పన్నులవిధానం వుంటున్నది.

నీటి తీరువను ఎక్కువచేసే యీ బిల్లును మనం చర్చిస్తున్నాము బాగా ఆదాయం వచ్చేవారి మీదే యిటువంటి పన్నులన్నీ వేయాలని మేము మొదటి నుంచీ చెబుతున్నాము, ఈనాడు కూడా చెబుతున్నాము, ఇక ముందుకూడా యిదేరకంగా చెప్పవలసి వుంటుంది. ఎక్కువ ఆదాయం వచ్చేవారిమీద, ఎక్కువ భూవసతిగలవారిమీద, వారికి వస్తున్న ఆదాయాన్ని బట్టి graded tax వేసి, భరించగలవారిమీద అదనంగా పన్నులు వేస్తే మాకేమీ అభ్యంతరంలేదు. [illegible] పద్ధతి. ప్రభుత్వంవారు ప్రజలకు ఉపయోగకరమైన కార్య

క్రమాలు సాగించడానికిగాను, కావలసిన డబ్బుకొరకు ఇచ్చుకోగలిగినవారిమీద అదనంగా పన్నులు వేయడం అవసరం అందుకు యీ ఒక్క పద్ధతినే అవలంబించాలి కాని యింకొకపద్ధతి అవలంబించకూడదని మా ఉద్దేశ్యం ఆంధ్రప్రదేశ్ ఏర్పడి సంవత్సరమైనది. 1885 సం॥ నుంచీ అంటే కాంగ్రెసు సంస్థ పుట్టినప్పటినుంచీ ఆనాటి భారత అర్థశాస్త్రజ్ఞులు రాజకీయవేత్తలు అందరూ ఈ భూమిశిస్తు నీటి పారుదల విధానంవల్ల పేదప్రజలమీద, సామాన్య రైతాంగంమీద తీవ్రంగా భారం పడుతూనేఉన్నది ఇది మాత్రం సరైనపద్ధతి కాదు, ఈ విధానంవల్ల రైతాంగం అంతా నష్టపడుతున్నారు" అని అనేక సంవత్సరాలనుంచి గోల చేస్తూనేఉన్నారు, ఈ భూమిశిస్తు విధానం పూర్తిగా మార్పు చేయవలసివుంటుంది, యిది regressive character గా ఉన్నది అని కాంగ్రెసువారు కూడా అనేక పర్యాయాలు చెప్పడం జరిగింది. ఇదేమీ కొత్త విషయంకాదు ప్రభుత్వంవారు పరిశీలన చేయడానికీ, చర్యలు తీసుకోడానికీ యిది క్రొత్తవిషయం కానేకాదు, బ్రిటిష్ గవర్నమెంట్ హయాంలో బాగా పంటలు పండుతున్న ప్రాంతాలలో అదనంగా పన్నులువేసినప్పుడు కాంగ్రెస్ యాజమాన్యంక్రింద, సర్దార్ వల్లభాయ్‌పటేల్ యాజమాన్యాన బ్రహ్మాండమైన సత్యాగ్రహం చేయడం, అది భారతదేశ స్వాతంత్ర్యపోరాటాన్ని ఒక నూతనదశకు తీసుకుపోవడంకూడా ఎవరికీ క్రొత్తవిషయంకాదు ముఖ్యంగా, ఆ ఉద్యమంలో పాల్గొని, బాధ్యత వహించిన శ్రీ కళా వెంకరావుగారివంటివారికి యిది కొత్త విషయం కానేకాదు భారతదేశ స్వాతంత్ర్యోద్యమ పోరాటకాలంనుంచీ కూడ "ఈ భూమిశిస్తు, నీటితీరువలు రైతాంగంమీద విపరీతంగా పడుతున్నాయి. ఈ విధానాన్ని మార్పుచేయాలి, మార్పుచేయాలి" అని పదేపదే చెప్పబడుతూ, నర నరాన జీర్ణించుకుపోయిన ఈ సూత్రాన్ని కాంగ్రెసు ప్రభుత్వం వచ్చి 10పండ్లు గడచిపోయినా, ఆంధ్రప్రదేశ్ వచ్చి ఒక సంవత్సరం దాటిపోయినా కూడ, దానినిగురించి చట్టం తీసుకురావడానికి ఆలోచించకుండా, దాంట్లో యీరోజున ఉన్న అనేక అవకతవక విధానాలను పూర్తిగా సవరించలేకపోయినా, ఒక బండగుర్తు ప్రకారం అయినాసరే simplify చేయడానికి చట్టం తీసుకురాకుండా ఎట్లా ఉన్నది అట్లాగే వుంచి, అదనపుపన్నులు వేసే విధానం మాత్రం చాలా దారుణమైనది. ఈనాడు మన పంచవర్ష ప్రణాళికలను జయప్రదం చేసుకోడానికీ, యింకా యితరపనులకూ డబ్బుకావాలని ప్రభుత్వంవా రంటున్నారు. డబ్బు అవసరంలేదని మేమూ అనడంలేదు. ఇంకా ఎక్కువ ప్రణాళికలు, ఎక్కువ ప్రాజెక్టులు, ఎక్కువ విద్యాసంస్థలు కావాలంటే—అవి ఏర్పాటుచేయడానికి డబ్బు కావలసి ఉంటుంది. డబ్బుకుసంబంధించి, ప్రభుత్వంలో జరిగేదురాచారాల

గురించి అనేక విషయములు చెప్పగలము అవి వేరే మాట్లాడుకోవచ్చుననుకోండి మనకు డబ్బు అదనంగా కావలసినప్పుడు - అందుకు తగిన మార్గాలను సూచించ డానికి తయారుగా ఉన్నాము కాని ప్రభుత్వమే మా సూచనలను అంగీక రించడం లేదు Gradation system మంచిదేనని Select Committee లోనూ, శాసనసభా వేదికలోనూకూడ మంత్రిగారు అంగీకరించారు ఈనాడు భూమి శిస్తు విధానం regressive character కలిగిఉన్నది తక్కువభూమి వున్నవారిమీద దామాషాకంటే అదనంగా పన్నుపడుతోంది ఎక్కువభూమివుండి, ఎక్కువ ఆదాయంవచ్చేవారిమీద మాత్రం అంత ఎక్కువగా పడడంలేదు వారు భరించ వలసినంత పన్ను పడడంలేదు ఈ అన్యాయం పోవాలి "ఇందుకై ఒక Land Revenue Commission ఏర్పాటు చేస్తాము, త్వరగానే, 1, 2 సంవత్స రాలలో విచారిస్తుంది, చట్టాలు చేస్తాము" అంటున్నారు ఈలోగా కొన్ని కొంత గుర్తులు వేసుకొని ఆ ప్రకారం ఎందుకు చేయకూడదు అంటే—"ఆపని యిప్పుడు చేయడానికి వీలులేదు, మాకుమాత్రం అదనపుపన్నులు కావాలి మేము వేస్తాము, మాకు మెజారిటీవుంది" అని మొండివాదనతప్ప మంత్రిగారు యిం కేమీ చెప్పలేకపోతున్నారు ఈ శాసన సభావేదికలో general discussion జరిగినప్పుడు సరైనసమాధానం చెప్పలేకపోయారు సెలక్టు కమిటీలో కూడ "ఈ సూత్రం మంచిదే, ఎప్పటికైనా అవలంబించాలి, కాని యిప్పుడు మాత్రం సాధ్యంకాదు, కొంతకాలం ఓపికపట్టండి" అంటున్నారు. మేము ఓపిక పడు తూనే ఉన్నాము 10 పండ్లు పట్టినాము ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత సంవత్సరం పట్టినాము కాని యింకా అదనపు పన్నులువేసి "ఓపిక పట్టండి" అనడం ఏ మాత్రం న్యాయంకాదు అని మంత్రిగారికి చెప్పవలసి వుంటుంది మేము సూచించిన rates ఏమిటి ? భూమి శిస్తును ఎలా, ఎంత మార్చాలి ? యివి పరిశీలించి వెంటనే ఒక చట్టం తీసుకొనిరావచ్చు గ్రామమున్సబులు కరణాలు ఉన్నారు వారి దగ్గర "గ్రామాలలో ఏ రకంగా ఎంతెంత భూము లున్నాయో లెక్కలున్నాయి Surcharge వల్ల గుణించడంకంటె, అడవి, ల్యాండ్ రెవిన్యూ తరాలు, water assessment ఎంత ఎక్కువ అనే గుణింపుల కంటేకూడ ఇప్పుడున్న లెక్కలనుబట్టి simplified system ప్రకారం ఉన్నటు వంటి rates ను గుణించడం అసంభవమైన విషయంకానేకాదు. సారవంతం కాని భూములు, ఇసుక భూములు, రాతి భూములు, చాలా కొద్ది సారవంత మైన భూములు, వర్షాలు సక్రమంగా లేకుండాఉండే ప్రాంతాలలోని మెట్ట భూములు - ఇటువంటివాటికి ఎకరానికి 4 అణాలకంటె ఎక్కువ శిస్తు వేయ కూడదు, లేదా, ఒక రకంగా వంటలువండే ఎర్ర భూములు, మామూలు

mixed lands - వీటికి ఎకరానికి సరాసరిని ఒక రూపాయి శిస్తు వేయండి నల్లరేగడి, వర్షాలుపడే నల్లరేగడి. ఎర్రభూమి రెండూ కలిసి పంటలు బాగా పండేవాటికి ఎకరానికి 2 రూపాయలు శిస్తుకూడా వేయండి ఇవన్నీ average rates క్రింద వేయండి ఎనిమిది తరాలని, ఏడు తరాలని కొలిచి తూచినట్లు అణాలు, పావలాలు లెక్కవేసికొనే పద్ధతిపెడితే, అది రైతాంగాన్ని గందరగోళ పరచడం తప్ప యింకొకటికాదు నేను చెప్పినరీతిగా basic rate నిర్ణయించండి ఆంధ్ర తెలంగాణాలలో 3,50,00,000 ఎకరాలు (సెలక్టు కమిటీనుంచి వచ్చిన రిపోర్టులో ఒకచోట పెట్టవలసిన బిందువు ఇంకొకచోట పెట్టారనుకోండి) 3,40,00,000 ఎకరాల భూమి ఉన్నది. Broad గా basic rates వేసినట్లయితే దాదాపు 5 కోట్ల రూ॥ లు భూమిశిస్తు వస్తుంది ఈ నాడు అనేక రకాలుగా నీటి తీరువ వసూలు చేస్తున్నారు ఒక్కొక్క పంటకు ఒక్కొక్క రీతిగా, ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రీతిగా వీటి వనరులనుబట్టి వసూలు చేస్తున్నారు ఇవన్నీ కాకుండా, 2, 3 నెలల పంటలైన మెట్ట ప్రాంతాలలో ఒకటి, రెండు తడులకు నీరు ఉపయోగించినట్లయితే 3 రూ॥ ల నుంచి 5 రూ॥ ల దాకా, 5 రూ॥ లను మించకుండా పన్ను వేయవచ్చును ఒక్కొకసారి 5 మాసాల పంటలుకూడా వేస్తారు. ఒక వేళ వరిపైరు వేసినట్లయితే, దానికి ఏ పరిస్థితులలో కూడా 10 రూ॥ లకు మించిన నీటితీరువ ఉండకూడదు రెండవపంట వేసినప్పుడు అదనంగా యింకొక 5 రూ॥ ల సగం రేటు చొప్పున వేయండి ఈ విధంగా మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో చేయవచ్చు క్రొత్త ప్రాజెక్టులు, పాత ప్రాజెక్టులు అనే తేడా లేకుండా అన్నింటికీకూడ వేయండి. ఈ రీతిగా 10 కోట్ల రూ॥ లు భూమిశిస్తు, నీటి తీరువ ప్రభుత్వానికి వస్తుంది దీనిమీద రూపాయికి '5' అణాల చొప్పున cess, దానిద్వారా 2½ కోట్ల రూపాయలు వస్తాయి. ఈ విధంగా మొత్తం భూమిశిస్తు నీటితీరువ, సెస్సులు కలిపి మొత్తం 12 కోట్ల రూ॥ లు రావడానికి అవకాశాలున్నాయి ఇవి ఉజ్జాయింపు లెక్కలు మాత్రమేనని నేను అంగీకరిస్తాను ఒక కోటి రూపాయలు అటో, యిటో తప్ప ఏ పరిస్థితులలో కూడ పెద్ద తేడా వుండటానికి వీలులేదు భూమిశిస్తువల్ల వచ్చే ఆదాయం ఎంత ? 1956-57 బడ్జట్ లెక్కలు చూచుకుంటే, ఆంధ్ర తెలంగాణాలలో Local Fund Cess లతో కూడా కలిపి gross income 12 కోట్ల రూపాయలు వచ్చింది ఈ నాడు భూమిశిస్తు పెంచకుండానే ఉన్న రేటును uniform చేసి కొంత శాస్త్రీయంగా తయారు చేసినట్లయితే యింకా అదనంగా రావడానికి అవకాశం ఉంటుంది. ఏ రీతిగా చూచినప్పటికీ కూడ నష్టం ఉండదు అని మేము

సూచించాము "లాభం ఎక్కడ వస్తుంది దీనివల్ల" అంటే లాభం రావలసినది యీ రేటులవల్ల కాదు ఇప్పటికే యీ భూమి పన్ను పేదలమీద అధికంగా పడుతోంది ఇచ్చుకొనగలిగిన వారిమీద, కలిగిన వారిమీద తక్కువ భారం ఎప్పుడూ పడదని అంగీకరిస్తే అప్పుడు వేరే surcharge వేయవలసి ఉంటుంది ఎక్కువ ఆదాయం వచ్చేవారిమీద, ఎక్కువ భూమిశిస్తు యివ్వవలసిన వారిమీద, వారికి ఉన్న భూవసతిని బట్టి ఎక్కువ సర్ఛార్జి వేసినప్పుడు అదనంగా ఆదాయం రావడానికి వీలుంటుందని చెప్పడం జరిగింది

ఈ రకంగా basic rates నన్నిటిని uniform చేయడంవల్ల పరిపాలనా సౌలభ్యం, రైతుకు సౌలభ్యం కలుగుతుంది. ఇందులో మోసం చేయడానికి అవకాశం ఉండదు ప్రభుత్వానికి నష్టంఏమీ ఉండదు చిన్నవాళ్ళమీద ఎక్కువ పన్నులభారం పడకుండా ఉంటుంది అందరూ కూడ కాస్తో, కూస్తో ఏదో విధంగా ప్రభుత్వానికీ, దేశాభివృద్ధికొరకు పంచవర్ష ప్రణాళిక అభివృద్ధి కొరకు contribute చేయడం జరుగుతూనే ఉంటుంది ఎక్కువ యిచ్చుకోగలిగిన వాళ్ళు ఎక్కువగా యిచ్చుకొనే దాని కోసం ఇతర పద్ధతులను ఆలోచించవలసి ఉంటుంది Basic rates ను వేయమని మేము కోరాము దానికి ప్రభుత్వం అంగీకరించలేదు ఈ రకంగా basic rates పెంచకుండా వాటిని uniform చేయమన్నాము Basic rates ను uniform చేసినట్లయితే ప్రభుత్వానికి ఏమీనష్టం ఉండదు Surcharge ని పై వర్గాలమీద భూవసతిని బట్టి వేయాలి. 10 ఎకరాలు మెట్టభూమి ఉన్నటువంటివాళ్ళు, 10 రూపాయలు మాత్రమే శిస్తు కట్టేటటువంటివాళ్ళమీద, 5 ఎకరాలుఒకేపంట పండేటటువంటి మాగాణీభూమి ఉన్నటువంటి వాళ్ళ మీద ఈ అదనపు పన్ను వేయవద్దు. తరువాత graded system ప్రకారం surcharge ని వేయాలి Surcharge Bill వచ్చినపుడు ఇంకా ఈ వివరాలలోనికి పోతాము. ఈ రీతిగా surcharge ని విధిస్తే ప్రభుత్వానికి రెండు కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం వస్తుంది మొత్తం ఈ మూడు బిల్లులు తెచ్చినప్పుడు వాటిపై ప్రభుత్వము వారు ఎంత రాబడి వస్తుందని అంచనా వేశారు? బహుశః 150 లక్షల రూపాయలలో, 2 కోట్ల రూపాయలలో వస్తాయని అంచనా వేసుకొని ఉండవచ్చును. 2 కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం వచ్చేదానికొరకు ఈ రోజున పేద రైతాంగంమీద, ముఖ్యంగా తెలంగాణా రైతాంగంమీద భారం ఎక్కువగా పడేటట్లు వేస్తున్నారు. క్రొత్త ప్రాజెక్టులక్రింద నీరు పెట్టుకుంటే టటువంటివాళ్ళు విపరీతమైన పన్నును కట్టవలసి వస్తుంది పన్నులభారంతో నలిగి

పోతున్నటువంటి వాళ్ళకు relief యిచ్చేదానికి ప్రభుత్వానికి ఆదాయం తగ్గకుండా ఉండేటట్లుగా మేము ఒక పథకాన్ని సూచిస్తే దానిని వారు అంగీకరించలేదు పాతకాలపు regressive character తో కూడినటువంటి భూమిశిస్తు విధానం ఈ రకంగా కొనసాగిస్తూ, మూలిగే నక్కమీద తాటిపండు పడిందన్న సామెతలాగా ఇప్పటికే ఈ పన్నులభారంతో కృంగి కృశించిపోతున్నటువంటి చిన్నచిన్న రైతాంగంమీద మరింత అదనంగా పడేటట్లు ఈ నీటితీరువను వేయడం జరుగుతోంది అందుచేత దీనిని మేము వ్యతిరేకించక తప్పదు Select Committee Report లో మేము minute of dissent లో సూచించిన రీతిగా ఈ రోజున ఒక ఎకరం మెట్టభూమి ఉంటే అందులో వేసిన వేరుశనగకు కాని, సజ్జకు కాని, జొన్నకు కాని ఒక తడినీరు పెట్టుకునేవారు ఇచ్చుకొనవలసిన డబ్బు 4 రూపాయలు మెట్టశిస్తు అయితే, ఒకపంట పెట్టుకున్న వాటికి నీటితీరువ 3 రూపాయలు మొత్తం 7 రూపాయలైనవి రూపాయకు 5 అణాలచొప్పున cess లు కట్టుకుంటే రు 9-4-0 లు, ఇకముందు కట్టవలసివస్తున్నది ఈరోజు ఈ నీటితీరువను అదనం చేయడంవల్ల 11 రూపాయల 10 నయాపైసలు కట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడింది అంతటితో ఆగుతుందా అంటే, లేదు అంతే కాకుండా ఈ 11 రూపాయల 10 నయాపైసలుమీద surcharge పడుతుంది 4 రూపాయల భూమిశిస్తుమీద 40 నయాపైసలు surcharge పడుతుంది. వేరుశెనగ వేసుకుంటాడు అనుకుందాం మెట్టపంట ఒకే ఒక పంట పండినది కాబట్టి దానిపై మరల commercial crops పన్ను ఎకరానికి రూపాయి చొప్పున అదనంగా ఇచ్చుకోవలసిన పరిస్థితి వచ్చింది ఈ విధంగా ఈ మూడు బిల్లులకు వారికి ఎట్లాగా majority ఉంది కాబట్టి మేము చెప్పినదేమీ వినిపించుకోకుండా pass చేస్తే రైతులు ఎకరానికి రు 12-8-0 ల దాకా పన్ను కట్టవలసి వస్తుంది పంటలు గ్యారంటీగా పండి ఆదాయం ఎక్కువగా వస్తున్నటువంటి వాళ్ళమీద ఈ అదనపు పన్ను వేసినట్లయితే బాగుంటుంది వాళ్ళకు ఇంత ఎక్కువఆదాయం వస్తుంటే ఈమాత్రం యిచ్చుకోనేదానికి కష్టమా ? అలాకాకుండా ఒక ఎకరం, రెండు ఎకరాలు, చివరకు అరఎకరం ఉన్న వానిమీదకూడా—దానిమీద వచ్చే ఆదాయం చాలక రోజూ కూలిపనికి పోవలసినగతి పట్టిన వ్యక్తిమీద, తనకున్న కొద్దిపాటి భూమిపై వచ్చే ఆదాయం చాలక ఇంకేదో వృత్తికోసం కటకటలాడుతూ ఉండే వ్యక్తులమీదకూడా ప్రస్తుతం ఈ అదనపుపన్నులు విధించేపరిస్థితి ఏర్పడుతూంది. బాగా ఉన్న వాళ్ళమీదే ఈ అదనపుపన్ను పడేటట్లు చేసినట్లయితే అటువంటి పరిస్థితి ఏర్పడదు. ఇది ఒక మెట్టభూమికి సంబంధించినదేకాదు. క్రొత్త

ప్రాజెక్టులు ఉన్నచోట్ల ఆంధ్రప్రాంతంలో కానివ్వండి, తెలంగాణా ప్రాంతంలో కానివ్వండి మెట్టపైరుకు ఒక పర్యాయం తడిపెట్టుకుంటే ఎకరానికి 10 రూపాయలు చొప్పున నీటితీరువ వేయడం జరుగుతోంది వరిపంట వేసి, 6 నెలలు నీరుపెట్టుకుంటే ఎకరానికి 15 రూపాయల చొప్పున నీటితీరువను ఈరోజున వేయడం జరుగుతూంది తెలంగాణాలో ఈ నీటితీరువను, పెంచడం లేదని నేను ఒప్పుకుంటాను కాని యిపుడు వాటిని తగ్గిస్తారా లేదా అనేదే ఒక సమస్య కృష్ణా గోదావరి డెల్టాలలోని భూమి గత 50, 70 ఏళ్లుగా బాగా పండుతూంది అది చాలా సారవంతమైనభూమి, అక్కడ 13-8-0 రూపాయల వరకు రేటు పెంచుతున్నారు, రెండుపంటలు పండేభూమైతే దానికి 20 రూపాయలుదాకా పెంచుతున్నారు ఈ క్రొత్తప్రాజెక్టుల క్రింద నీటితీరువను ఒకసారి నీరు పెట్టుకున్నా, నీరు వెంటనే పెట్టుకోడానికి ఎన్నో చిక్కులున్నా కూడా, ఎకరానికి 10 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు భూమిశిస్తు 2 రూపాయలనుంచి 4 రూపాయలదాకా ఉంది కాబట్టి భూమిశిస్తు, నీటితీరువ రెండూకలిపి 14 రూపాయలదాకా ఉండాలి కృష్ణా గోదావరి డెల్టాలలో ఎక్కువ బాగా పండే ప్రాంతాలలోని భూమిమీదకూడా 10 రూపాయలకు మించి నీటితీరువ ఉండకూడదని మేము చెప్పాము చిన్నవాళ్ళమీద అంత ఎక్కువ పన్నులభారం ఉంఁకూడదు పెద్దవాళ్ళమీద ఇంకొక 5 రూపాయలు ఎక్కువవేసినా మాకభ్యంతరం లేదు Surcharge క్రింద, commercial crops క్రింద ఎక్కువపన్ను వేసుకోవచ్చు కాని నీటితీరువ, భూమిశిస్తు ఈ రెండూ కలిపి 10 రూపాయలకు మించకూడదని మేము చెప్తూంటే ప్రభుత్వం 13-8-0 రూపాయల దాకా పెంచుతూంది పంట guarantee లేకుండా, ఒక తడినీరు పెట్టుకొన్నప్పటికి కూడా (క్రొత్త ప్రాజెక్టులక్రింద కాని, Nagarjunasagar Project క్రింద కానివ్వండి లేకుంటే కడంప్రాజెక్టుక్రింద కానివ్వండి, ఏ ప్రాజెక్టు క్రిందనైనా సరే మెట్టపైరువేసి, దానికి ఒకతడి పెట్టుకుంటే) 10 రూపాయలు చెల్లించాలని, అంటూ భూమిశిస్తుతోకూడా కలిపి 13, 14 రూపాయలు వసూలు చేయబోవడం ఏవిధంగా న్యాయం? మాగాణీ పైరును వేసుకొన్నట్లయితే దానికి 17 రూపాయలనుంచి 10 రూపాయలదాకా ఇవ్వవలసి వస్తున్నది ఇదేకాకుండా వీటిమీద మళ్ళీ cess లు యిచ్చుకోకతప్పదు అందుచేత ఈవిధంగా విపరీతంగా ఉన్న రేటులను తగ్గించాలని మేము కోరుతున్నాము అయినా ప్రభుత్వం ఏమీ వినిపించుకోలేదు వారు చేసేవాదన ఒకటే, కేంద్రప్రభుత్వం, "మీకు నీటితీరువ వేస్తేనే తప్ప మీ ప్రాజెక్టులు sanction చేయము అక్కడి రైతులు ఆ నీరును ఉపయోగించుకొని బాగుపడతారా లేదా? అనే విషయంమట్టుకు

మాకు అవసరంలేదు మీకు ప్రాజెక్టు కావాలంటే ఎకరానికి 15 రూపాయల చొప్పున నీటితీరువ ఇస్తేనే మేము ఆ పని చేస్తా"మని అంటున్నారు. "మమ్మల్ని ఏమి చేయమంటారు? మనకు ప్రాజెక్టులు కావాలా, వద్దా" అని అడుగుతున్నారు దానికి మేము ఒక ఉపాయం చెప్పాము మాకు ప్రాజెక్టులు కావలసినదే కేంద్ర ప్రభుత్వం అంత గుడ్డితనంగా ఏమి చెప్పినా వినిపించుకోకుండా 15 రూపాయల కంటే నీటితీరువ తక్కువ ఉంటే దానికి వీలు లేదంటే, నీటితీరువ 15రూపాయలు వేసి దానిమీద cess లు వేయవచ్చు Local Board Cess వేయవద్దు అసలు భూమిశిస్తునే రద్దుచేస్తే దాంట్లో కాస్త న్యాయం ఉంటుంది. భూమిశిస్తు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదికాదు, Land cess లు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినవి కాదు నీటితీరువ ఎక్కువ చేసి ఒక పరతు పెట్టాలి "నీటితీరువ యింత ఉంటేనే మేము ప్రాజెక్టు కడతాము" అంటే, నీటి తీరువకు సంబంధించినంతవరకు అట్లానే చేయవచ్చు కాని ఏ పరిస్థితులలో కూడా నీటి తీరువ 15 రూపాయలకు మించకుండా - క్రొత్త ప్రాజెక్టుల ప్రాంతాలలో కూడా - ఎందుకు చేయకూడదు? "మిగిలిన వాటిని తగ్గించి దీనిని ఇదేరకంగా వేస్తే మేము ఒప్పుకోము, మా ఆదాయం తగ్గిపోతుందంటే" ఆదాయం తగ్గకుండా ఉండటానికి "మేము ఇతర రకాల పన్నులు వేసుకుంటామని" కేంద్ర ప్రభుత్వానికి చెప్పవలసి ఉంటుంది నీటి పన్నులు ఎక్కువనేది ఒకటేకాదు దీనితోపాటు Betterment Levies అని క్రొత్త ప్రాజెక్టులున్న ప్రాంతాలలో వేస్తున్నారు

శ్రీ కె వెంకటరావు ఇది ఏ బిల్లు? దేనిమీద ఈ చర్చ?

శ్రీ పి. సుందరయ్య : ఇది నీటితీరువాను అదనంగా వేసే బిల్లు ఈ నీటితీరువాను అదనం చేయడం ఎంత అన్యాయమో చెబుతున్నాను. అందుచేత వారు ఓపిక పట్టక తప్పదు.

శ్రీ కె వెంకటరావు : నేను ఓపికగా ఉన్నానని మొట్టమొదటే చెప్పాను

శ్రీ పి. సుందరయ్య క్రొత్త ప్రాజెక్టుల ప్రాంతాలలో 2, 3 ఏళ్ళయిన తరువాత ఎకరానికి 10, 15 రూపాయలు Betterment Levy అనేదానిని వేయబోతున్నారు ఇంతేకాకుండా రైతు మెట్టభూమిని మాగాణీగా చేసుకోనే దానికి ఎకరానికి 3, 4 వందల రూపాయలు అప్పుతెచ్చి ఖర్చుపెడితే ఆఅప్పును

దానిమీద వడ్డీని 10 ఏళ్ళ తరువాతనో, 20 ఏళ్ళ తరువాతనో ప్రభుత్వం యిచ్చిన అప్పులద్వారా అయినా తీర్చుకోన దలచినప్పటికీకూడా దానికి మరల 15, 20 రూపాయల చొప్పున ఒక్కొక్క సంవత్సరానికి పడుతుంది ఈవిధంగా అన్నిటినీ కలుపుకున్నట్లయితే ఎకరానికి 50 రూపాయలు తక్కువకాకుండా కొన్నికొన్ని సందర్భాలలో 75 రూపాయలదాకాకూడా యిచ్చుకోవలసిన పరిస్థితులు ఉన్నాయి

ఈనాడు తెలంగాణా ప్రాంతములో పంటకు నీరు పెట్టుకొనవలెనంటే రు 18, 22 వరకు ఇచ్చుకోవలసి ఉంది ముందుముందు తగ్గిస్తాము, ఇప్పుడు ఎక్కువ ఇవ్వవలసినది అని తక్కువ ఇచ్చేవాళ్ళమీద మాత్రమే ఇప్పుడు ఎక్కువ చేస్తాము, అని చెబుతున్నారు ఇది చాలా అన్యాయం పంచవర్ష ప్రణాళికను జయప్రదం చేయడానికి ఇది ప్రజలను ప్రోత్సహించదు ఇచ్చుకోలేనివాళ్ళమీద పన్నులు బలవంతంగా వేస్తే యీ పంచవర్ష ప్రణాళికకు ఒక నమస్కారం అని చెప్పేవరకు ప్రజలు వస్తారు ఇవ్వగలిగిన వాళ్ళమీద వేయకుండా ఇవ్వలేని వాళ్ళమీద పన్నులు అదనంగా వేసే యీ పద్ధతి సబబుగా లేదని గట్టిగా చెబుతున్నాను, తెలంగాణాప్రాంతానికి యీ బిల్లు వర్తించదు ఆంధ్రప్రాంతంలోనే శిస్తులు వేస్తున్నాము ఈ విధంగా తెలంగాణాలో ఎక్కువ చేయడం లేదు అంటున్నారు అయితే ఆంధ్రప్రాంతంలోకూడ భూమిశిస్తు, నీటితీరువ కలసి రు 13-8-0 లకు మించి ఉన్నచోకూడ ఎక్కువచేయడం లేదు తెలంగాణాలో ఇప్పుడే రు 18, 22 లు ఉంటే ఇంకా ఎక్కువచేయడమనే సమస్యరాదు ఎక్కువ ఉన్నప్రాంతంలో న్యాయమైన స్థాయిని తగ్గించి అదేరకమయిన పంట ఉన్నచోట్ల ఎక్కువచేసే విధానం కాదిది తక్కువశిస్తు ఉన్నచోట్లకూడఎక్కువ చేసినప్పుడు కొద్దిపాటి భూమిఉన్నవాళ్ళను మినహాయించాలని కోరుతున్నాను 5 ఎకరాల మాగాణీ ఉన్నవారిమీద ఇది వర్తించకూడదు మిగిలిన వాళ్ళమీద కూడ గ్రేడెడ్ సర్చార్జి రూపంలో ఎక్కువచేసే పన్నువిధానం ఉండాలని, దాని కోసం ప్రభుత్వం కృషిచేయవలెనని మా ఉద్దేశం, తెలంగాణాలోకూడ ఇచ్చుకో గలిగిన వాళ్ళమీద పన్ను వేయడంలేదు, తెలంగాణాలో పెద్దపెద్ద భూవసతులు ఉన్నవారిదగ్గరనే యీ మాగాణీ భూము లున్నాయి. మధ్యతరగతి ప్రజానీకా నికి మాగాణిభూములు చాలా తక్కువగా ఉన్నాయి అటువంటి పరిస్థితులలో పెద్దవాళ్ళమీద సర్చార్జి వేయలేదు, చిన్నవాళ్ళకు, పెద్దవాళ్ళకు ఒకేరకమైన రేటు పెట్టడం అవుతుందికనుక ఆ విధంగా చేయవద్దని చెబుతున్నాను. తెలంగాణాలో అదనపు శిస్తు వేయడంలేదని చెప్పడం సరికాదు. తగ్గించవలసినచోట

తగ్గించి, ఎక్కువ చేయవలసినచోట ఎక్కువ చేయడం మంచిది ఆంధ్ర ప్రాంత ములో ఇదివరకు నీటితీరువను అదనంచేసినప్పుడు చెరువులను మినహాయించడం జరిగింది మొట్టమొదట ప్రభుత్వం తెచ్చినబిల్లులో అన్ని చెరువులకు, అనగా 200 ఎకరాల ఆయకట్టు అదనపు శిస్తు వేయాలని అన్నారు ఇటువంటి చెరువు లకు నీటిసరఫరా గ్యారంటీలేదు, నీటితీరువను అదనం చేయడంలో అర్థంలేదు అని చెబితే ప్రభుత్వంవారు కొన్నిటిని సెలక్టు కమిటీలో మినహాయించడం జరి గింది 8 నెలలు నీటి గ్యారంటీ ఉన్నదని రికార్డులలో చెప్పే సెకండుక్లాసు చెరువులక్రిందమాత్రమే ఇది వర్తిస్తుందని మాత్రమే చెప్పారు కాగితంమీద ఉన్నదానితో మనకు సంబంధం లేదు కాగితంమీద 8 నెలలు నిరు ఉన్నదని, 9 నెలలు నీరు ఉన్నదని వ్రాసుకొని వుండవచ్చు ఆ లెక్కలనుబట్టి శిస్తు వసూలు చేసుకొనడంవలన ఉపయోగంలేదు నీరు గ్యారంటీగా ఇచ్చిన ఎరిపైరు పండ టానికి అవకాశాలున్న చెరువులక్రింద భూములకు యీ అదనపు శిస్తు వర్తింప చేయాలని మా ఉద్దేశం పంట పండినట్లయితే అదనపు శిస్తులు వేయాలి, లేక పోతే లేదు అని చెబితే అంగీకరించడం జరుగుతుంది

ఈ బిల్లులో రెయిన్ ఫెడ్ అనేపదం ఉపయోగించారు రెయిన్ ఫెడ్ అనే దానికి అర్థమేమో యోచించవలసి ఉన్నది ఇటువంటి పదాలకు అర్థంచెప్పడం అంత తేలికయిన పనికాదు ఈనాడు రెవిన్యూచట్టాలు, బి యస్ ఓ లు దొరకడంలేదు సెక్రటేరియట్ లోనే ఒకటో, అరో కాపీలు దొరకడం దుర్లభం ఈ చట్టాలను క్రోడీకరించడం ముందుగా చేయవలసిన పని అంతవరకు ఉద్యో గస్థులు ఎట్టి నిర్వచనం చెప్పినా అంగీకరించవలసి వస్తుంది ఇవన్నీ ఒకఅడవిలా ఉన్నాయి ఈ అడవినుంచి బయటికి రావడం ఎవరితరమూ కాదు. కొన్ని వాగులనుంచి ఏటికాలువలద్వారా చెరువులకు నీరు వస్తుంది అటువంటివి రెయిన్ ఫెడ్ అవునా కాదా అనే విషయమై కొన్ని సందేహాలు వస్తాయి శ్రీ యలమంచారెడ్డిగారు మోపాడుచెరువు గురించి చెప్పారు. అదేవిధంగా ఖాజీ పురం చెరువు ఉన్నది. ఇంకా అటువంటి చెరువులు అనేకం ఉండవచ్చును ఐతే మనరాష్ట్రంలో పెరినియల్ అనేవాటిక్రింద ఏవి వస్తాయో చెప్పలేదు గోదా వరి, కృష్ణా నదులు పెరినియల్ నదులు కావచ్చు మిగతా వాటి విషయంలో ఏమిటి, ఏవి పెరినియల్ అని చెప్పవలసినదని అడిగితే చెప్పగల పరిస్థితులలో ప్రభుత్వం లేదు. పెన్నానది పెరినియల్ అని అన్నట్లయితే అది ఎక్కడ పెరిని యల్ అనేది చెప్పవలసి ఉంది పెన్నానది అనంతపురం, కడపజిల్లాలద్వారా ప్రవహిస్తుంది. అయితే యీ జిల్లాలలోనికి పెన్ననుంచి వచ్చే ఏటి కాలువలు

ద్వారా నీరు వచ్చే చెరువులనన్నింటినీ యీ బిల్లు క్రిందకు తీసుకొని రావలసి వస్తే అది చాలా కష్టమవుతుంది అయితే యీనదులమీద ప్రాజెక్టులు కడతాం ఆ భూములకు గ్యారంటీగా నీరు ఇస్తాము, అని చెబితే నాకు అభ్యంతరం లేదు మోపాడు చెరువు కట్టేరు దానిని సెకండుక్లాసు చెరువుక్రింద గుర్తించారు కృష్ణా, గోదావరి డెల్టాలలో ఉన్న నీటిపన్నుకూడ ఎక్కువగా ఉన్నది ఆచెరువు క్రింద నాలుగేళ్ళకు ఒకమారే వరిపైరు పండుతుంది మిగిలిన సంవత్సరాలలో మెట్టపైరు వేయవలసి వస్తున్నది కాని నీటితీరువ వరిపైరుకు ఇచ్చినట్లే ఇవ్వవలసి ఉన్నది ఆ విధంగా కాకుండా వరుపైరు పండితేనే భూములకు అదనపు నీటితీరువ వేయాలని చెబితే దానికి అంగీకరించవచ్చు ఈ బిల్లు విషయములో మేము చేసిన మూడు ముఖ్యమైన సూచనలను ప్రభుత్వం అంగీకరించ లేదు రెయిన్ ఫెడ్ అనేదానికి సరియైన నిర్వచనం ఇవ్వవలసి ఉంటుంది మెట్టపైరులపై రు 3 నుంచి 5 లకు మించకూడదు. ఒక వరిపైరు పెట్టినట్లయితే రు 10 లకు మించకూడదు ఈ రేట్లు ఆంధ్ర-తెలంగాణాలలో ఒకేతీరుగా ఉండాలి అని మా అభిప్రాయం ఇప్పుడు ఎక్కువపన్ను ఉన్నచోట్ల తగ్గించాలని, తక్కువ ఉన్నచోట్ల ఎక్కువ చేయాలని మా అభిప్రాయం అంతేకాకుండా పెద్దభూవసతులు గలవారిమీద యీ సర్చార్జి విధించాలి ఆ విధంగా చేసినట్లయితే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది కాని ప్రభుత్వం దీనికి అంగీకరించకుండా ఇప్పుడు ఎక్కువ పన్ను ఇచ్చుకొనేవారిమీద ఇంకా అదనంగా పన్ను వేయడం జరుగుతున్నది ఆ విధంగా జరగకుండా మేము ఎన్నోసవరణలు ప్రతిపాదించ దలచుకున్నాము వాటిని ప్రభుత్వం అంగీకరించక పోయినట్లయితే యీ బిల్లును వ్యతిరేకించడం తప్పదు

*శ్రీ కె వెంకటరావు: అధ్యక్షా, యీ బిల్లును వ్యతిరేకించడం సహజమయిన విషయమే లీడర్ ఆఫ్ ది అపోజిషన్ అన్నా, అపోజిషన్ అన్నా ఏ సత్కార్యం చేసినా సాధారణంగా దానికి ప్రశంస ఇవ్వరు. ఒకవేళ ప్రశంస యిస్తే ఎలక్షన్ మేనిఫెస్టోలోనో, ఉపన్యాసాలలోనో వారిని కోట్ చేసుకుంటామేమోననే భయం ఉంటుంది ఇది యీ దేశంలోనూ, ప్రపంచములోని ఇతర ప్రజాస్వామిక దేశాలలోను జరిగే విషయం. కాబట్టి వ్యతిరేకిస్తామని అనేటటువంటి దానిలో అనుమానించవలసిన పనిలేదు వ్యతిరేకతకు సిద్ధమయ్యే అసలు యీ రాజకీయమయిన పరిపాలన ప్రతిదేశంలోను జరుగుతుంది అది వారు ఒక బెదిరింపుక్రింద ఇవ్వలేదు. మనం తీసుకోనక్కరలేదు. ఇక అసలు సిద్ధాంతంమీద యీవేళ సభ్యులు చేసిన ఉపన్యాసాలు చాలా హెచ్చుభాగం 3రి5 లోను

లయినా ముందుచేశారని అనుకుంటున్నాను అసలు యీ దేశంలో ఉన్నభూమి శిస్తు విధానం ఎలామార్చాలి, అన్న విషయంమీద తెలంగాణా కానివ్వండి— ఆంధ్ర కానివ్వండి— నీటితీరువ ఏ విధంగా ఉండాలని అన్న విషయాలను గురించి ప్రభుత్వము ఒక సంఘాన్ని నియమించబోతున్నదని నేను ఇదివరకె మనవి చేశాను మొట్టమొదటి వాక్యంలోనే ఇది ఒక అడవిలాగ ఉన్నదని అన్నారు అడవులలో రోడ్లు వేయాలని అన్నారు అడవిలాగా ఉన్నదానిలో రోడ్లువేయడానికి చెట్లు కొట్టడం, రోడ్డు వేయడం, వాటిమీద రోడ్ రోలర్ నడిపించడం వంటివి కొంతపని ఉండేటటువంటి విషయమే

శ్రీ పి సుందరయ్య అడవి నాటడానికి కొత్తచెట్లు పాతంకదా ?

శ్రీ కె వెంకటరావు అడవులను కొట్టివేయడానికికూడా ఒక బుల్ డోజరును తీసుకొనివెళ్ళి ఒకరోజులోనే అడవిని కొట్టివేస్తే మళ్ళీ ఎప్పుడూ నీటి తీరువ ఇవ్వవలసిన అవసరం ఉండదు అడవులంటూ లేకపోతె పూర్తిగా నదులలో నీటిప్రవాహం తగ్గిపోతుందన్న విషయం అందరికి తెలిసినదే అందువలన బుల్ డోజరును తీసుకొనివెళ్ళి అడవులన్నింటినీ ఒకేమారు సఫా చేసే విషయం ప్రభుత్వ దృష్టిలో లేదు అది జరిగే విషయం కాదు అడవి ఉన్నది దానిని వినియోగించుకోవాలి దానికి సంబంధించిన ప్రకారం మేము ఈ భూమిశిస్తు శాసనాన్ని, నీటితీరువ శాసనాన్ని సమగ్రపరచి ఒకపద్ధతిమీద తీసుకురాగలము గాని, ప్రతి క్లాజుకూ తెచ్చిన అమెండ్ మెంట్లను ఆమోదించుట సాధ్యం కాదు ఎవరిఊరిలో ఏమిఉన్నదో అది ఒక్కటే జ్ఞాపకం పెట్టుకొని, ఆ రైతాంగాన్ని exempt చేసేటట్లుగా ఈ శాసనాన్ని తయారుచేయటం అసంభవమని, ఆ విధముగా ఈ రాజ్యాన్ని పరిపాలించుట అంతకంటే అసంభవమని మా పార్టీ యొక్క అభిప్రాయం అందువలన వారుగాని, వారివెనుక ఉన్న సభ్యులుగాని చేసిన సూచనలకు నేను జవాబు చెప్పదలచుకొనలేదు మొట్టమొదట దీనిమీద చర్చ జరిగినప్పుడు. సమాధానం చెప్పటం అయిపోయింది ప్రతిమాటు నా voice ను గౌ. సభ్యులందరి చెవులలో దూర్చి చెప్పిన విషయాలే మళ్ళీ చెప్పే పరిస్థితిలోకి వెళ్ళదలచుకొనలేదు ఇప్పుడు ఈ బిల్లులో ఉన్న పన్నును తీసివేయుటగాని, పెంపుచేయుటగాని వీలుపడదు. ఇది కొత్తగా వేయదలచుకొన్న భాగాన్ని సూచించే బిల్లు అందువలన కొంతమంది సభ్యుల ఉపన్యాసాలలో basic rates తగ్గించాలని, ఇంకా ఏవో మార్పులు చేయాలని చెప్పిన విషయాలు అంగీకరించుటకు వీలులేదు

కొందరు exemptions గురించి చెప్పారు ఎవరికి వారు తప్పుకువెళ్ళితే బాగుంటుందనే ఉద్దేశంతో కొన్ని విమర్శలు జరిగినవి ఈ సందర్భములో ప్రభుత్వము ఎంతదూరము వెళ్లుటకు వీలున్నదో అంతదూరం వెళ్లారు ఈ బిల్లు పన్ను వేయుటకుగాని, తీసివేయుటకు కాదు అయినా దీనివలన 12, 16 లక్షల కంటె ఆదాయం రాదని చెబుతున్నాను ఈమాత్రం స్వల్ప మొత్తంనుంచి తప్పించుకోవాలని కోరితే, ఈ బిల్లును withdraw చేసుకొనుటయే మంచిది ఎన్నోరకాలుగా చెప్పారు ? స్ప్రింగుఛానెలా ? రివర్ ఛానెలా ? ఇసుక ప్రవహిస్తోందా ? ఇసుకక్రింద నీరు ప్రవహిస్తోందా ? ఆరుగురు మనుషులు యిసుక తీసినారా ? ఇద్దరు మనుషులు తీసినారా ? ఇద్దరు తీస్తే రేటు ఎంత ? ఆరుగురు తీస్తే రేటు ఎంత ? ఇసుక ఉన్నచోట ఒక రేటు, ఇసుకలో మట్టి కలిసినచోట యింకొక రేటు,— యిన్నిరకాలుగా మార్చి ఈ బిల్లును నేను సవరణ చేయ దలచుకొనలేదు అంగీకరించదలచుకొన్న సవరణలు సెలెక్టు కమిటీలో అంగీకరించాను దాని ప్రకారం విపులత్వం కావాలనుకొన్నవారికి దొరుకుతుంది 12 మాసాలలో చెరువులకు నీటిసప్లయి 8 మాసాలు ఉంటే ఈ additional tax వేస్తాముగాని, లేకపోతే వేయము అని చెప్పాను రెండుపంటలువేస్తే పదినెలలు అవుతాయని, అందువలన యిదికూడ వేయవద్దని కొందరు మిత్రులు చెప్పారు. అది న్యాయం కాదు సభ్యులు comparison చేస్తున్నారు కృష్ణానది నీటితో సెకండ్ క్రాప్ లేదు తుంగభద్రనుంచి వచ్చే surplus water ఉంటే రెండు మూడువేల ఎకరాలకుయిస్తారు కృష్ణలో నీరులేనందున guaranteed second crop లేదు గోదావరిలో కి పరియాకు నీరు ఉన్నది కి పరియాకు నీరు లేదు Guarantee of water supply ఉంటే మూర్తిరాజుగారికి కోపమువచ్చివుండదు కాలువలు కట్టేసిన తరువాతకూడ కొల్లేరులోకి నీరును తీసుకువెళ్ళకపోతే పంట పోయేమాట నిజం గోదావరిక్రిందనే నీటిసప్లయి guarantee లేదు మా చెరువులకు నీరు యిస్తావా, లేదా అని, యివ్వకపోతే కొత్తగా వేసే 0 4-6 తగ్గించమని చెప్పటం న్యాయం కాదు మొత్తముమీద నీటితీరువ వేసేటప్పుడు ఏ చెరువుయొక్క స్వరూపము ఏమిటో, నీరు ఎంతకాలం ఉంటుందో, 6-4-0 పన్ను న్యాయమా ? అన్యాయమా ? అనేది పునాదిగా ఆలోచించుకోవాలిగాని ఈ comparisons వలన లాభము లేదు గోదావరి చూచినవారు తక్కువే. మోపాడు నేనువెళ్ళలేదు ఈమధ్య వెళ్లాలనుకొంటున్నాను అందువలన ఏది చూచిన వారికి అది కనిపిస్తుంది. ఒకకథచెప్పినట్లు ఏనుగును తడిమిచూస్తే నాకు తాడుక్రింద, ఒకరికి స్తంభంక్రింద, ఒకరికి గోడక్రింద— యీ విధంగా అందరికీ తలొకవిధంగా కనిపించినట్లు, మన స్వంతఅనుభవములో ఉన్న విషయము

దేశానికి apply చేసి రాజ్యాంగం తలక్రిందులై పోతుందని ఊహించుట సరయినది కాదు చెరువులలో ఎనిమిది నెలలు నీరు ఉండాలనేది substantial concession అక్లాజును పూర్తిగా చదివి విమర్శిస్తే సంతోషించేవాడిని దానిలో clear గా ఉన్నది

"Notwithstanding anything contained in sub-section (1), in the case of a rain-fed tank which ordinarily receives supply of water for a period of not less than eight months in a year, if the supply of water in any particular year is not sufficient to sustain a paddy crop on the lands included in the ayacut of that tank, no additional assessment shall be levied for that year".

ఇంత clear గా ఉంటే సభ్యులు యింకా విమర్శించటం న్యాయం కాదు ఇవ్వాళ మనకు ఆదర్శప్రాయమయినటువంటి భూమిశిస్తు విధానం, నీటితీరువ విధానం ఉన్నదని చెప్పుట లేదు దీనిని దిద్దుకోవాలి అది అనేక రకాల కృషి వలన జరుగుతుంది అందుకు తగిన యత్నం చేస్తున్నాము సమయము వచ్చినప్పుడు తీసుకురాబడుతుంది ఏ టాక్సునుగురించి ఎప్పుడు మాట్లాడినా ప్రజానీకానికి భారము అంటే ఎట్లా? "పన్ను ఎక్కువచేస్తామని మీ మానిఫెస్టోలో వ్రాశారా?" అని అడిగారు పన్నులు లేకుండా రాజ్యాంగం నడిపించలేము పన్నులువేసి దేశాన్ని ముందుకు తీసుకుపోవాలి గట్లు దున్నేసి ఎవరికీ పొలము లేకుండా ఉండే విధానం వారికి కావాలి. ఉన్నపొలానికి ఒక పావలా పన్ను ఎక్కువవేసి సౌకర్యాలు కలుగచేసి, పంటలుపండించి, దేశాన్ని అభివృద్ధి చేయాలని మా ప్రయత్నం వారుకూడా అయిదేండ్ల కొకసారి వారి పాలసీ ఏమిటో ప్రజలకు చెపుతారుకనుక అంతవరకు వేచియుండవలసినదని సభ్యులను కోరుతూ, ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవలసినదని ప్రార్థిస్తున్నాను

*Mr. Speaker* The question is

"That the Andhra Land Revenue (Additional Wet Assessment) (Andhra Pradesh Amendment) Bill, 1957, as reported by the Select Committee be taken into consideration at once"

The motion was adopted.

*Clause* 2

*Mr. Speaker* There are no amendments to Clause 2. The question is .

"That Clause 2 stand part of the Bill"

The motion was adopted

Clause 2 was added to the Bill

*Clause* 3

*Sri K Venkata Rao* I beg to move

"That in clause 3 for the expression 'In Section 3 of the principal Act', substitute the expression 'Section 3 of the principal Act shall be renumbered as sub-section (1) of that Section and in the sub-section as so re-numbered"

*Mr Speaker* Amendment moved

*Sri K Venkata Rao* It is a technical thing

*Mr Speaker* The question is

"That in clause 3 for the expression 'In Section 3 of the principal Act', substitute the expression 'Section 3 of the principal Act shall be renumbered as sub-section (1) of that Section and in the sub-section as so renumbered' "

The motion was adopted

*Sri P Sundarayya* I beg to move

"In sub-clause (1) (a) of Clause 3 for the words 'thirty-seven and half per cent', substitute the words 'twenty per cent"

*Mr Speaker* Amendment moved

*శ్రీ పి. సుందరయ్య అధ్యక్షా, నేను యీ సవరణ ప్రతిపాదిస్తున్నాను ఇప్పుడు ప్రభుత్వము నీటితీరువ, మాగాణి శిస్తు 37½ పర్సెంటు చొప్పున పెంచాలని చెప్పటము జరిగింది "నూటికి 37½ చొప్పున కాదు నూటికి ఇరవై రూపాయలు పెంచితే సరిపోతుందని" నేను యీ సవరణను ప్రతిపాదించాను. భూమిశిస్తు కొన్ని స్థలాల్లో తక్కువ ఉన్నది మరికొన్ని స్థలాల్లో ఎక్కువ ఉన్నది. బాగా పంట పండే స్థలాల్లో తక్కువశిస్తు ఉన్నచోట, కొంచెం ఎక్కువచేసినా ఇబ్బంది లేదు. అట్లాగే ఇప్పుడు శిస్తు ఎక్కువ ఉన్నస్థలాల్లో కొంత శిస్తు తగ్గించినా ఇబ్బంది లేదు. ప్రభుత్వం హెచ్చించేరేటు ఎకరానికి 13-8-0, 20-4-0 ఉన్నచోట్ల 10 రు 15 రు ఉండాలని మేము సవరణ ఇచ్చాము 10 రు 15 రు. మించి ఉన్న శిస్తును తగ్గించాలని మా అభిప్రాయము ఇప్పుడు తక్కువ ఉన్న ప్రాంతాల్లో శిస్తు ఎక్కువ చేయకపోతే, శిస్తు ఎక్కువ ఉన్నచోట్ల తగ్గించటము సాధ్యముకాదు, పంటలు తక్కువగావండి, కొత్తగా సాగుచేసేచోట ఎక్కువ పన్నులు కట్టుకొంటూ, పంటలు ఎక్కువగా

పండేచోట తక్కువ పన్నులు కట్టుకోవటం న్యాయం కాదు కొంచెం తక్కువ ఉన్నచోట శిస్తు కాస్త ఎక్కువచేసి, ఎక్కువ శిస్తు ఉన్నచోట కొద్దిగా తగ్గించటము న్యాయము కాబట్టి, తక్కువ శిస్తు ఉన్నస్థలాల్లో నూటికి 20 ఎంతులు చొప్పున శిస్తు పెంచండి తర్వాత ఉన్న క్లాజునుబట్టి, ఏ పరిస్థితిలోకూడ, భూమి శిస్తు, నీటిశిస్తు కలిపి 10 రు మించకుండా ఉండాలని నా సవరణ ఉన్నది ఈ రెండు తెలంగాణాకుకూడ వర్తింపజేయాలని మా ఉద్దేశము అది సెలక్టుకమిటీ రిపోర్టులోకూడ వ్రాశాము సెలక్టుకమిటీలో ప్రభుత్వం ప్రకటించిన వైఖరివల్ల ఇప్పుడు తక్కువశిస్తు ఉన్నచోట్ల శిస్తు పెంచటం అన్న ఉద్దేశం ఉండడంవల్ల, మేము దానికి సంబంధించిన క్లాజును పెట్టలేదు ప్రభుత్వం ఏమాత్రమైనా అంగీకరించేదానికి వీలుంటే, యీబిల్లును మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటికి వర్తింపజేయాలని కోరుతున్నాము ఈ బిల్లు తెలంగాణా ప్రాంతానికికూడ వర్తింపజేయాలని కోరుతున్నాము కనీసం ఆంధ్రప్రాంతానికి సంబంధించినంత వరకు శిస్తులు ఎక్కువ ఉన్నప్రాంతాలలో తగ్గించి, తక్కువ ఉన్న ప్రాంతాలలో ఎక్కువచేసి, ఆవిధంగా సమానం చేయటానికి ఒక ప్రాతిపదికగా ఉంటుందన్న ఉద్దేశంతో యీ సవరణను ప్రతిపాదిస్తున్నాను, ప్రభుత్వంయొక్క వైఖరి చూసి, యీ బిల్లును తెలంగాణాకుకూడ వర్తింపజేయాలనే సవరణను పెట్టలేదు ఒక రూపాయి శిస్తు కట్టేవానినుండి, ఇంకొక 20 నయాపైసలు అదనంగా తీసుకోవటం అతనికి కష్టంగా ఉండదు 20 నయాపైసలు అదనంగా తీసుకోవటం, అది ఎక్కువ కాదు తక్కువ శిస్తు ఉన్నచోట, శిస్తు హెచ్చించినా హెచ్చించకపోయినా, ఎక్కువశిస్తు కట్టే స్థలాల్లో శిస్తు తగ్గించవలసిందిగా కోరుతున్నాను కాబట్టి ప్రభుత్వం 37½ పర్సెంటు చొప్పున పెంచకుండా, నేను ప్రవేశపెట్టిన సవరణ ప్రకారం 20 పర్సెంటు చొప్పున పెంచటానికి ఒప్పుకొంటే, కొంతవరకైనా పన్నులభారం తగ్గించినట్లు అవుతుంది. ఆ ఉద్దేశంతో "37½ పర్సెంటు" బదులు "20 పర్సెంటు" పెట్టాలని నేను ప్రతిపాదించిన సవరణలను ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాను.

*శ్రీ కె. వెంకటరావు: అధ్యక్షా, సభ్యులు ప్రతిపాదించిన సవరణలో ఒక గూఢం ఉన్నదండి. అసలు ఒరిజనల్ బిల్లులో నూటికి 18¾ అనిఉన్నది 18¾ పర్సెంటును ఇప్పుడు 37½ పర్సెంటు అని పెట్టాము. అంటే, రూపాయికి మూడు అణాలు బదులు, ఆరు అణాలు వేయాలని ఉన్నది. సుందరయ్యగారు 18¾ పర్సెంటు తీసివేసి, 20 పర్సెంటు పెట్టమంటే అర్థం ఏమిటి? ఒకటిన్నర పర్సెంటు ఎక్కువ చేయమని అర్థం అన్నమాట. కర్నూలులో పాస్

చేసినటువంటి 18¾ పర్సెంటుమీద ఒకటిన్నర పర్సెంటు ఎక్కువవే యాలని వారి సవరణలోని అర్థం 18¾ బదులు 37½ పెట్టాలని మేము చెప్పాము అంటే ఇదివరకు ఉన్నదానిని రెట్టింపు చేయమని నా ఉద్దేశము కాని సుందరయ్యగారు— సగంకాదు, పావుకాదు 1¼ పర్సెంటు ఎక్కువ చేయమంటున్నారు ఆ విధంగా ఉన్న వారి సవరణను నేను అంగీకరించటానికి వీలులేదు. 37½ పర్సెంటు పెట్టినా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తక్కువ అనుకుంటున్నాము ఇప్పుడు కొత్తగా 37½% వేయటములేదు పూర్వము 18¾ పర్సెంటు ఉన్నది దానిని ఇప్పుడు రెట్టింపుచేశాము అంతే ఇప్పుడు ప్రత్యేకించి క్రొత్తగా వేయటం లేదుకనుక, యీ సవరణను అంగీకరించడానికి వీలులేదు

*Mr Speaker* The question is

"In sub-clause (1) (a) of Clause 3 for the words 'thirty seven and half per cent', substitute the words 'twenty per cent'

The motion was negatived.

*Sri P Sundarayya* —I demand a division, Sir

The House then divided

Ayes 32

1 Sri P Sundarayya
2 Sri P Venkateswarlu
3 Sri Ch Rajeswara Rao
4 Sri K L Narasimha Rao
5 Sri G. Yellamanda Reddy
6. Sri B. Sankariah
7 Sri M Nagi Reddy
8 Smt A. Kamala Devi
9. Sri D. Narasayya.
10. Sri K Ramachandra Reddy.
11 Sri D Dharma Bhiksham.
12 Sri L Venkata Reddy
13. Sri N. Peddanna
14. Sri G Gopala Reddy
15. Sri Anantha Reddy
16. Sri B Narasimha Reddy
17. Sri Amritlal Shukla.
18. Sri G Lakshma Reddy.
19 Sri G. Nageswara Rao.
20. Sri Md Tahseel.

21 Sri P Satyanarayana
22 Sri Mohan Reddy
23 Sri Vavilala Gopalakrishnayya
24 Sri Muthiam Reddy
25 Sri D Sreerama Murthy
26 Sri Bannappa
27 Sri Madhava Rao
28 Sri P Narsinga Rao
29 Sri G Ganga Reddy
30 Sri M Satyanarayana Raju
31 Sri B Sreerama Murthy
32 Sri K Rajamallu

Noes 60

1 Sri N Sanjeeva Reddy
2. Sri A C Subba Reddy
3 Sri Kalluru Subbba Rao
4 Sri J Chandramouli
5. Sri K. Vijayabhaskara Reddy.
6 Sri M. Pallam Raju
7 Sri P Anthony Reddy
8. Sri A Bapineedu.
9. Sri A. Bhagavantha Rao
10 Sri A V. Bhanoji Rao.
11 Sri Yadam Chennayya.
12. Sri N. Chenchurama Naidu.
13. Sri N P Chengalraya Naidu.
14. Sri Marupilli Chitti alias Appalaswamy.
15. Sri V. Gopala Krishna
16. Sri P. Gopalakrishna Reddy.
17. Sri T. Gopala Krishna Gupta.
18. Sri P. Gopalu Reddy.
19 Sri P. Gunnayya.
20. Sri A. Krishnaiah.
21. Sri T. Lakshmi Narayana Reddy.
22 Sri Kala Venkata Rao.
23 Sri D Sanjivayya.
24. Sri V. Basava Raju
25. Sri P. Mahendra Nath.
26. Sri M. Nageswara Rao.
27. Sri S. Narayanappa.
28. Sri R. Nathamuni Reddy.
29. Sri P. Parthasarathi.

30 Sri G V Pithambara Rao
31 Sri M Potha Raju
32 Sri M Raja Ram
33 Sri V Rama Rao
34 Sri G Ramaswamy Reddy
35 Sri P Ramaswamy Naidu
36 Sri P Thimma Reddy
37 Sri S B P Pattabhi Rama Rao
38 Sri Mehdi Nawaz Jung
39 Sri K Brahmananda Reddy
40 Sri M Narasing Rao
41 Smt Masuma Begum
42 Smt. C Ammanna Raja
43 Smt Jayalakshmi Devamma
44. Smt. K Kanaka Ratnamma.
45. Smt Sumitra Devi
46 Smt B Rukmini Devi
47 Smt. Shantha Bai
48. Smt. T Lakshmikanthamma
49. Smt Y Sita Kumari.
50 Sri K Santhappa.
51 Sri Ch Satyanarayana
52. Sri B Satyanarayana Rao
53 Sri N C Seshadri
54. Sri R Lakshmi Narasimham Dora.
55 Sri T. Veeraraghavulu
56 Sri N. Venkiah
57. Sri M. Venkata Raju.
58 Sri T. N. Venkata Subba Reddy
59 Sri Pala Venkata Subbayya.
60. Sri G. Narasimha Murthy.

The motion was negatived.

*The House then adjourned till Half Past Eight of the Clock on Saturday, the 16th November, 1957*